Andhra Jyoti, Vijayawada. Regd. No. H. 543 ఉదయం ** Telephone: 1343

చందారేట్లు

	పోస్టల్ ఛార్జీ	రోడ్డు ఛార్జీ
	రూ. న.పై.	రూ. న.పై.
ఒక మాసానికి	2.65	2.75
మూడు మాసాలకు	7.75	8.00
ఆరు మాసాలకు	15.50	16.00
సంవత్సరానికి	31.00	32.00

సర్క్యులేషన్ మేనేజర్, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ **బ్లాకులు**
ఆఫ్‌టోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేయివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 6 :: సంచిక 4 | విజయవాడ, జులై 4, 1965 ఆదివారం | 8 పేజీలు :: 13 పైసలు

'అయిదవ ఉక్కు ఫ్యాక్టరీకి విశాఖపట్నం అనువైనది'

ఆంగ్లో-అమెరికన్ బృందం నివేదికలో కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు

దేశం లోపలి ప్రాంతాలలో హాస్పేట తగిన స్థలమని కూడా సూచన

ఢిల్లీ వార్తపట్ల శ్రీ బ్రహ్మానందరెడ్డి హర్షం

న్యూఢిల్లీ, జులై 3— ఐదవ ఉక్కు కర్మాగారం నెలకొల్పడానికి అత్యనుకూలమైన స్థలం విశాఖపట్నం అని ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసినది.

ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం సిఫారసు పట్ల ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హర్షం వెలిబుచ్చారు.

(ఈ మేరకు మాకు అందిన వార్తను విన్నవెంటనే కొన్ని ఎడిషన్స్‌లో మేము ప్రకటించాము. నివేదిక వివరాలు ఇక్కడ ఇస్తున్నాము.)
—ఎడిటర్

కేంద్ర ప్రభుత్వానికి గత నెల 26వ తేదీన ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం నివేదికను సమర్పించినది.

ఆ నివేదికలో రెండు స్థలాలను ఐదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు అనువైనవిగా సిఫారసు చేశారు.

రేవు సదుపాయంగల ప్రాంతాలలో విశాఖపట్నం అన్నింటిలోకి అత్యంత అనుకూలమైనదిగాను, దేశం లోపల ప్రాంతాలన్నింటిలోకి ఉత్తమోత్తమైన ప్రాంతం హాస్పేట అని ఆంగ్లో-అమెరికన్ బృందం సిఫారసు చేసినది.

ఈ రెండిటిలోను రేవు సదుపాయంగల విశాఖపట్నానికి ఆంగ్లో-అమెరికన్ బృందం ప్రాధాన్యం ఇచ్చినది.

అయిదవ ఉక్కు కర్మాగారం తొలిదశలో 15 లక్షల టన్నులను ఉత్పత్తిచేయగల శక్తి వుంటుంది.

దానిని చివరి దశలో 40 లక్షల టన్నులకు విస్తరణకు చేయు అవకాశాలను పథకం రచనలో కల్పించారు.

ఈ ఉక్కు ఫ్యాక్టరీకి అనువైన స్థలాన్ని సిఫారసు చేయడానికి మూడు ప్రాంతాలలో ఆరు స్థలాలను విశాఖపట్నం, బైలదిల్లా, గోవా, హాస్పేట, సేలం, నైవేలి - అను పరిశీలించి రెంటింటిని సిఫారసు చేయవలసిందిగా ఆంగ్లో-అమెరికన్ ఉక్కు నిపుణుల బృందాన్ని కేంద్ర ప్రభుత్వం కోరింది.

ఇండియాలో గల మేజర్ ఇంజనీరింగ్ సౌకర్యాలను గురించి పరిశీలించి, ఈ ఫ్యాక్టరీ నిర్మాణంలో భారత ఇంజనీర్ల సంస్థలు పాల్గొనడానికి గల అవకాశాలను గురించి వీరు నివేదిక సమర్పించవలసి వున్నది.

ఇప్పటినుంచి తొమ్మిది మాసాలలో ఈ నిపుణుల బృందం నిర్ణయించిన స్థలంలో ప్రాజెక్టు నిర్మాణానికి సమగ్రమైన నివేదికను రూపొందించవలసి వుంది.

ఉక్కు ఫ్యాక్టరీ నివేదికపై తుది నిర్ణయం జరిగిన తర్వాత అయిదవ ఉక్కు ఫ్యాక్టరీకి ఆర్థిక పథకాలను రూపొందించవలసి వుంటుంది.

హాస్పేటతో పోల్చితే విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి 11,072 కోట్ల రూపాయల మేరకు ఖర్చు తగ్గుతుంది. హాస్పేట వద్ద ఫ్యాక్టరీ నిర్మాణానికి 25 కోట్ల 9 లక్షల 60 వేల రూపాయలు ఖర్చు కాగలదని, అదే విశాఖపట్నంలో అయితే 14 కోట్ల రెండు లక్షల 40 వేల రూపాయలు మాత్రమే ఖర్చు కాగలదని నిపుణులు పేర్కొన్నారు.

విశాఖపట్నం, హాస్పేట గాక ఇతర స్థలాలను గురించి ప్రస్తావిస్తూ ముడిసరకు వ్యయం వాటి రవాణా, ఉద్యోగస్తులు ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవలసి వున్నప్పటికి సమగ్రమైన ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి, నిర్వహణకు అవసరమైన ఇతర అంశాలనుకూడా దృష్టిలో వుంచుకోవాలని వారు పేర్కొన్నారు. పారిశ్రామిక విస్తరణకుగల అవకాశాలను, ఆ ప్రాంతం విస్తరణకుగల అవకాశాలను దృష్టిలో వుంచుకోవాలని వారు పేర్కొన్నారు.

బైలదిల్లాలో అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించడానికి అక్కడ ఒకేఒక రైలుమార్గం వుండడం ఒక అవరోధమని, అది చాలదని ఆ నిపుణులు పేర్కొన్నారు.

నైవేలి, సేలంలను గురించి ప్రస్తావిస్తూ ఈ రెండింటిలోను ఉక్కు ఫ్యాక్టరీ నిర్వహణ హాస్పేట, బైలదిల్లా, విశాఖపట్నంలలో నిర్వహణకంటె ఎక్కువ వ్యయం కాగలదని పేర్కొన్నారు, ముఖ్యంగా ..., రవాణా...

(మిగతా 7 వ పేజీలో)

లోకంతీరు



"లైట్ వెలిగిద్దామనే అనుకున్నానుగాని, కిరసనాయిల్ దొరకడం లేదండీ"

రష్యా, ఇండియా సంబంధ బాంధవ్యాలు

అనుదినం వృద్ధి అవుతున్నవని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వివరణ

మాస్కో, జులై 3 — ఇండియా, రష్యా సంబంధాలు అను దినం అభివృద్ధి చెందుతున్నవని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పేర్కొన్నారు.

శాంతియుత సహజీవన సూత్రాలకు సోవియట్ విదేశాంగ విధానం కట్టుబడివున్నదని ప్రధాని శాస్త్రి, "సంస్కృతి - జీవితం" అనే రష్యా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

"ఇది ఎంతో ప్రాధాన్యంగల విధానం. దీని అర్థం ప్రస్తుతంవున్న పరిస్థితిని గుర్తించడం అన్న మాట. ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకొనకపోవడం సంపూర్ణంగా దూరిచేస్తుంది" అని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

నాల్గవ ప్రణాళికకు రష్యా సహాయం చేస్తున్నదనే విషయం కోట్లాది భారతీయ హృదయాలకు హర్షదాయకమని ప్రధాని అన్నారు. ఈ సహాయం ప్రయోజనాత్మకంగా వుండగలదని తాను విశ్వసిస్తున్నానని ప్రధాని అన్నారు.

గనుల సర్వే

న్యూఢిల్లీ, జులై 3 — ఇండియాలో నాన్ ఫెర్రస్ లోహ గనుల సర్వేకు విదేశ మారక ద్రవ్యం రూపంలో 1.05 ... రూపాయలను ఋణం ఇవ్వడానికి అమెరికా సహాయ సంస్థ అంగీకరించినది.

ఈ మేరకు త్వరలో ఒప్పందం కుదుర్చుకొనడం జరుగుతుంది.

భారీ ఎత్తున భూగర్భ పరిశోధన, విమానాలద్వారా సర్వే చేయడానికి ఈ సొమ్మును వ్యయపరచడం జరుగుతుంది.

వినోబాభావేతో ప్రధాని శాస్త్రి సమావేశం

జులై ఏడవ తేదీన

నాగపూర్, జులై 3—ప్రధాని శాస్త్రి జులై ఏడవ తేదీన ఆచార్య వినోబా భావేను కలుసుకుంటారు.

పౌనారుకు ఇక్కడికి సుమారు 45 మైళ్ళ దూరంలో పౌనార్ వద్ద ఆశ్రమంలో సమావేశమౌతారని వేరొకచోట విశ్వసనీయంగా తెలియవచ్చింది.

శ్రీ శాస్త్రి ఆరోజు ఉదయం విమానంలో ఇక్కడికి వస్తారు. అనంతరం నాగపూర్ నుంచి కారులో బయలుదేరి పౌనార్ వెళతారు. శ్రీ శాస్త్రి ప్రధాని అయిన తర్వాత ఆచార్య భావేను కలుసుకోవడం ఇది రెండవ పర్యాయం.

ప్రధాని శాస్త్రి ఆదేశాలను ... ఢిల్లీ వెళ్ళేముందు మధ్యాహ్నం ... జిల్లాపరిషత్, ... సమావేశంలో ... ప్రసంగిస్తారు.

... టి.వి. డిపో ... బస్సులలో 25 పైసల టిక్కెట్లు ... ప్రయాణీకులు 25 పైసల టిక్కెట్లకు బదులు 30 పైసల టిక్కెట్లను కొనవలసి వస్తున్నది.

రాణ్ ఆఫ్ కచ్‌లో యుద్ధ విరమణ ఒప్పందంపై ఇండియా తరఫున విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ అజీమ్ హుస్సేన్ (కుడి నుంచి రెండవ వ్యక్తి), పాకిస్తాన్ తరఫున ఢిల్లీలోని హైకమిషనర్ శ్రీ అర్షద్ హుస్సేన్ సంతకాలు చేస్తున్నప్పటి చిత్రం

కచ్ ఒప్పందంపై వినోబాభావే హర్షం

లోహియా, కృపలానీ ప్రభృతుల విమర్శ

వార్ధా, జులై 3— రాణ్ ఆఫ్ కచ్‌పై ఇండో-పాకిస్తాన్ యుద్ధవిరమణ ఒప్పందం జరిగినందుకు తాను ఎంతో హర్షిస్తున్నానని సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే అన్నారు.

దేశ గౌరవానికి భంగం రాకుండా వివాదం పరిష్కారానికి ఈ ఒప్పందం మార్గం సుగమం చేసినదని ఆయన అన్నారు. ఆశిస్తున్నట్టుగా ఈ వివాదం పరిష్కారం అయినపక్షంలో, ఇది ఉభయ దేశాల మధ్యవున్న అనేక వివాదాల పరిష్కారానికి దోహదం చేయగలదని ఆయన అన్నారు.

ఇండియా పాకిస్తాన్‌లమధ్య మైత్రీపూర్వకమైన సంభాషణలు వున్న పక్షంలో అవి ఆసియాలోను, ఇతరత్రా శాంతి పరిరక్షణకు దోహదం కాగలదని ఆయన అన్నారు.

శ్రీ డాంగే వ్యాఖ్య

జామ్‌నగర్, జులై 3—"యుద్ధ విరమణ ఎల్లప్పుడు ఉత్తమమైనదే. అయితే దానిని ఏ షరతులపై అమోదించారనే విషయం పరిశీలనార్హమైనది" అని కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్.ఎ. డాంగే కచ్ ఒప్పందంపై నిన్న వ్యాఖ్యానించారు.

"ఈ ప్రాంతం"లో ఒప్పందం ప్రకారం పాకిస్తాన్ వ్యవహరిస్తుందనే విశ్వాసం ఆయన వ్యక్తపరిచారు.

కచ్ జిల్లాలో నాలుగు రోజుల పర్యటన అనంతరం శ్రీ డాంగే బొంబాయి వెళుతూ ఇక్కడ కొద్దిసేపు ఆగారు.

శ్రీ రామమనోహర్ లోహియా విమర్శ

రాణ్ ఆఫ్ కచ్‌పై జరిగిన యుద్ధవిరమణ ఒప్పందంపై ఎస్. ఎస్. పి నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా ... ఇండియా పాకిస్తానుకు ... లొంగుబాటు"గా పేర్కొన్నారు.

ఇండియా తన భూభాగంనుంచి ఉపసంహరించుకోవడం, మన భూభాగంలో కొంతమేరకు పాకిస్తాన్ గస్తీ చర్యలు జరిపే హక్కును పొందడం, సరిహద్దు గురించి సమస్య మాత్రమేగాని సరిహద్దు వివాదం కాదనే ప్రభుత్వం వైఖరి ... ట్రిబ్యునల్ తీర్పుకు వెళ్ళవలసిన పరిస్థితి కావచ్చునని అంచనా వేయడంతో ఇండియా లొంగిపోయినదని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీ శాస్త్రిని ఢిల్లీలో కలుసుకొన్న తరువాత డాక్టర్ లోహియా పత్రికలవారితో మాట్లాడుతూ ఇండియా పాకిస్తాన్ సంబంధాల విషయంలో కచ్ ఒక సంఘటన మాత్రమేనని, ఉభయదేశాల సంబంధాలను నూతన ప్రాతిపదికపై మొలకెత్తు కాలం ఇండియా ... లొంగుబాటును ప్రదర్శించవలసి వస్తుందని అన్నారు.

శ్రీ కృపలాని వ్యాఖ్య

పార్లమెంటు సభ్యుడు ఆచార్య జె బి కృపలానీ వ్యాఖ్యానిస్తూ, ఇండియా భూభాగంలో కొంత ప్రాంతంపై ఆధిపత్యం వహించడానికి పాకిస్తాన్‌ను అనుమతించడం గత కాంప్రమైజ్ నిర్ణయానికి తగిన మూల్యం చెల్లించడం అని అన్నారు.

ఇండియాకు ప్రపంచం ధర్మోద్ధారణ తెలపాలని దానికి కారణం అన్యాయ వినాశనం నుంచి మానవాళిని రక్షించవలెనని అన్నారు.

కేంద్ర ఆర్థికమంత్రి నివాసంముందు నిరాహార దీక్ష

ముగ్గురి అరెస్టు

న్యూఢిల్లీ, జులై 3 — కేంద్ర ఆర్థిక మంత్రి ... నివాసంముందు నిరాహారదీక్ష ... "... భారత ఆత్మగౌరవ ..." సభ్యులు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు.

... మొన్న 28వ తేదీనుంచి నిరాహారదీక్ష వహించారు.

గుజరాత్‌లో స్వతంత్రపార్టీ కార్యకర్త ఆత్మాహుతి

అహమ్మదాబాద్, జులై 3 — ఈ వారంలోనే చేవ్వాడ్ పట్టణంలో ఆహుతి అర్పించిన వ్యక్తి తమ పార్టీ కార్యకర్త అని గుజరాత్ స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ నరేంద్రసింహ జలా నిన్న ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఆత్మకృత్యపేరు సుందర్‌జీ రామ్‌జీ అని, ప్రభుత్వ అధికారులతోపాటు అయిదు వేల మంది జనసందోహం సమక్షంలో నిప్పు అంటించుకొని ఆత్మాహుతి చేశాడని శ్రీ జలా పేర్కొన్నారు. తన సంకల్పాన్ని గురించి రామ్‌జీ రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపాడని ఆయన వివరించారు.

రామ్‌జీ ఆత్మాహుతికి దారితీసిన పరిస్థితిపై బహిరంగ విచారణ జరపాలని శ్రీ జలా విజ్ఞప్తి చేశారు.

రాంచీ-హౌరా ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

ఇంజిన్, ఆరుపెట్టెలు పట్టాలు తప్పిన సంఘటన

కలకత్తా, జులై 3 — రాంచీ-హౌరా ఎక్స్‌ప్రెస్ ఇంజిన్ కొన్ని చక్రాలు, ఆరు పెట్టెలు పట్టాలు తప్పినవి.

నిన్న రాంచి నుంచి బయలుదేరిన ఎక్స్‌ప్రెస్ నిన్న సాయంత్రం గౌతందర్, ... స్టేషన్ల మధ్య రాంచీకి 45 కిలోమీటర్ల దూరంలో పట్టాలు తప్పినది. ఎవరూ గాయపడలేదు. అక్కడ నుంచి మరొక రైలును పంపారు. ప్రమాద కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.

ఆరుగురు పాకిస్తానీ గూఢచారుల అరెస్టు

జమ్మూ, జులై 3 — కాశ్మీర్ యుద్ధ విరమణరేఖ, దాటి రంగంలో గూఢచారి చర్యలకు ఒడిగట్టిన ఆరుగురు పాకిస్తానీయులను పోలీసులు అరెస్టు చేశారు.

కాశ్మీర్‌లో భద్రతా చర్యలు

ముఖ్యమంత్రి, అధికారులతో శ్రీ నందా చర్చలు

శ్రీనగర్, జులై 3— కేంద్ర హోం మంత్రి శ్రీ నందా నిన్న పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్య మంత్రులతో వేరు వేరు సమావేశాలు జరిపారు.

ఆ రెండు రాష్ట్రాలలో శాంతి భద్రతల పరిస్థితిని గురించి శ్రీ నందా చర్చించారు. కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్, ఆయన మంత్రివర్గం సభ్యులతోను, సైనిక, పోలీసు ఉన్నతాధికారులను కూడా శ్రీ నందా కలుసుకొని రాష్ట్రంలో భద్రత ఏర్పాట్లు పటిష్ఠం చేయడం గురించి చర్చించారు.

మాజీ కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మదును శ్రీ నందా రెండు పర్యాయాలు కలుసుకొన్నారు.

మైసూరు రాష్ట్రంలోని చిత్రదుర్గమునుంచి శ్రీశైలంకు ప్రవేటు బస్సు యజమానులకు బస్ రూటుకు ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేసినందువలన శ్రీశైలం దేవస్థానానికి ఆర్థికంగా నష్టమేర్పడినదని జిల్లా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. వి. శేషాద్రి తెల్పారు.

రాష్ట్రాలలో విద్యా ప్రమాణాల తగ్గుదల

విద్యాపథకాలను శీఘ్రగతిని అమలు పరచడమే కారణమని కొఠారి సంఘం భావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 3— విద్యను అతివేగంగా విస్తరింపచేయడంవల్ల విద్యాప్రమాణాల తగ్గుదలకు దారితీసిందని విద్యాసంఘంవారు భావిస్తున్నారు.

ఈ విషయం అన్ని రాష్ట్రాలలోను సర్వ సామాన్యంగా ఉంది.

పంచాయతీరాజ్ సంస్థలచే విద్యా పరిపాలన సంబంధించిన మొత్తం సమస్యను విద్యాసంఘం వారు పరిశీలిస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ పర్యటనానంతరం తిరిగి వెళ్ళుతూ సంఘ సభ్యులు పత్రికా విలేకరులతో నేటి సాయంత్రం ఇక్కడ మాట్లాడుతూ తెలియచేశారు.

ఉపాధ్యాయులను తరచు బదిలీ చేస్తున్న విషయం వారి దృష్టికి తీసుకురాగా పైవిషయాన్ని వారు చెప్పారు. ఉపాధ్యాయ ప్రతినిధులుకూడా తమ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చారని ... సంవత్సరానికి సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నదని అధికారులద్వారా తెలియచేశారు.

విద్యాశాఖలో ఇన్‌స్పెక్షన్‌నుంచి పరిపాలనా యంత్రాంగాన్ని వేరుచేసే ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సంఘం సభ్యులు ప్రశంసించారు.

విద్యను కేంద్ర విషయంగా చేసే విషయమై ప్రశ్నించగా ఈ విషయంపై భిన్నాభిప్రాయాలు కలవన్నారు. కొందరు దాన్ని రాష్ట్ర విషయంగానే ఉండాలన్నారు. మిగిలినవారు ఉన్నత విద్య రాష్ట్రానికి, కేంద్రానికి సంబంధించినదిగా ఉండాలి అంటున్నారని వీరు తెలియచేశారు.

నాగాలాండ్ నేషనల్ పార్టీ నాయకుడు ... ఉపఎన్నికలో గెలుపొందినట్లు జులై రెండవతేదీన ప్రకటించారు.

గుంటూరు జిల్లా రాజకీయ మహా సభలు

ఆంధ్ర రత్న నగర్ - చీరాలలో
జులై 6, 7 తేదీలలో

జులై నెల 6, 7 తేదీలలో గుంటూరు జిల్లా రాజకీయ మహాసభలు చీరాలలో జరుగనున్నవి. జిల్లాకు సంబంధించిన వివిధ సమస్యలపై చర్చలు జరిపి ఈ సభలలో తగు నిర్ణయములు తీసుకొనబడును. కాన జిల్లాలోని కాంగ్రెస్ పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సభలను జయప్రదం చేయ ప్రార్థన.

ప్రారంభకులు : డాక్టర్ నీలం సంజీవరెడ్డి
అధ్యక్షులు : శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి
తదితర నాయకులు పాల్గొందురు.

చీరాల, 1-7-65. }
రొండా నారపరెడ్డి, ఆహ్వాన సంఘాధ్యక్షులు.

1965 జులై 4 ఆదివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఆషాఢ శుద్ధ షష్ఠి
షష్ఠి : ఉ. 3.11
పుష్య : ఉ. 8.05
వర్జ్యం: సా. 2.59 నుంచి 4.31 వరకు

1965 జులై 5 సోమవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఆషాఢ శుద్ధ సప్తమి
సప్తమి : ఉ. 1.37
ఉత్తర : ఉ. 7.15
వర్జ్యం: ప. 3.23 నుంచి 4.58 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రాష్ట్రపతి ఉద్బోధ

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మొన్న మెట్టూరులో చేసిన సూచన కొత్తదేమీ కాదు. మన ఇరుగు పొరుగు రాజ్యాలతో వివాదాలను పరిష్కరించుకొనాలనే ఆలోచన మన భావధోరణికి అనుగుణమైనదే అయినా, ఇటీవల కచ్ వివాదంపై పాకిస్తాన్‌తో ఒడంబడిక కుదరడం దృష్ట్యా, రాష్ట్రపతి సూచనకు కొత్త ప్రాధాన్యం వస్తున్నది.

మనకు ప్రస్తుతం చైనా, పాకిస్తాన్‌లు రెంటితోనూ వివాదాలున్నాయి. అవి రెండూ భూభాగాలకు సంబంధించిన వివాదాలే; దాదాపు ఒకే స్వభావం కలిగిన వివాదాలే. అవి మనకై మనం కోరి తెచ్చుకున్న తగాదాలు కావు. ఆ రెండు దేశాలు బుద్ధిపూర్వకంగా లేవదీసి కొనసాగిస్తున్నవే.

ఏ తగాదా పరిష్కారం కావడానికైనా ఒక పక్షం సుముఖంగా వున్నంత మాత్రాన చాలదు. రెండవ పక్షంకూడా కలిసి రావాలి. మొన్నటి ఒడంబడిక ఈ విషయాన్నే స్పష్టం చేస్తున్నది. కచ్‌లో యుద్ధ విరమణ ఒడంబడిక కుదరడానికి ఇండియా విజ్ఞత ఎంత కారణమో, పాకిస్తాన్ విజ్ఞతకూడా అంతే కారణం. ఇదే విధమైన, వివేకవంతమైన వైఖరి ప్రదర్శిస్తే ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఇతర వివాదాలు కూడా పరిష్కారం కాకపోవు. కాని, ఇందుకు పాకిస్తాన్ కలిసి వస్తుందా అనేదే ప్రశ్న.

పాకిస్తాన్‌తో మనకు దేశ విభజన నాటినుంచి తగాదాలేర్పడ్డాయి. విభజన ఫలితంగా ఏర్పడిన స్పర్ధలు కాశ్మీర్ వివాద రూపంలో పరాకాష్ఠ నందుకున్నాయి. పద్దెనిమిదేళ్ళు కావస్తున్నా ఈ వివాదం తొలగలేదు. ఎన్నిసార్లు, ఎన్ని విధాలుగా యత్నించినా అది పరిష్కారం కాలేదు. ఆఖరి రాజీ సూచనగా ప్రస్తుతపు యుద్ధ విరమణ రేఖను కొద్ది మార్పులతో సరిహద్దుగా తీసుకుని పరిష్కరించుకోవడం సముచితమని స్వర్గీయ నెహ్రూ ప్రతిపాదించారు. దీనికి నయితం పాకిస్తాన్ అంగీకరించలేదు. జమ్మూను మినహాయించి మొత్తం కాశ్మీర్‌ను తనకు కట్టబెట్టాలని అది కోరుతున్నది.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ప్రస్తుత విభేదాలన్నిటికి కాశ్మీర్ సమస్య మూల కారణమనడం సత్యదూరం కాదు. అది పరిష్కారమైతే ఉభయ దేశాలమధ్య సఖ్యత ఏర్పడడానికి అవకాశం వుండవచ్చు. కాని, పాకిస్తాన్ మొత్తం కాశ్మీర్‌ను కోరుతున్నది. సఖ్యత పేరిట ఇంత త్యాగానికి మనం సిద్ధపడగలమా? అది మనకు గౌరవప్రదమైన పరిష్కారం కాగలదా?

చైనాతో తగాదాకూడా మనం కోరితెచ్చుకున్నది కాదు. చైనా స్నేహంకోసం మనం మొదటినుంచి చేసిన కృషి చరిత్ర ప్రసిద్ధమైంది. దాని నిక్కడ వేరుగా వివరించనక్కరలేదు. కొన్ని ప్రజాస్వామిక మిత్ర దేశాలకు క్రోధం కలిగినా లెక్కచేయక చైనాతో మైత్రిని మనం కొనసాగించాము. అయినా చివరకది మిత్ర ఘాతుకత్వానికి పాల్పడింది. చైనాతో మన కేర్పడిన ప్రాదేశిక వివాదాన్ని పరిష్కరించుకొనడానికి, మనకు అంతగా అనుకూలం కాని కొలంబో ప్రతిపాదనలను ఆమోదించాము. వివాదాన్ని హేగ్ అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించడానికి నయితం మనం సిద్ధపడ్డాము. అయినా, చైనా మొండి వైఖరినే ప్రదర్శించింది. మన శాంతి ప్రయత్నాలన్నిటిని వమ్ము చేసింది. బహుశా చైనా పాలకులలో భావ పరివర్తనం వచ్చే వరకు ఈ వివాదం పరిష్కారం కావడం కష్టమే కావచ్చు. స్వర్గీయ నెహ్రూ చెప్పినట్టు సుదీర్ఘ కాలంవరకు చైనా శత్రుత్వంతో సహజీవనం మనకు తప్పక పోవచ్చు.

ఏక కాలంలో రెండు పొరుగు దేశాలతో మనకు వివాదాలేర్పడడం మన జాతీయాభివృద్ధికి ప్రతిబంధకంగా తయారైన మాట నిజమే. ఈ వివాదాలు పరిష్కారమైతే, మన మిప్పుడు దేశ రక్షణకు వినియోగిస్తున్న సుమారు 900 కోట్ల ధనం దేశాభివృద్ధి పథకాలకు లభ్యం కాగలదన్న మాటకూడా నిజమే. ఇందుకోసం మన ప్రయత్నాలు నిరంతరాయంగా కొనసాగవలసిందే.

కనీసం పాకిస్తాన్‌తోనైనా మనకు సఖ్యత ఏర్పడితే అది మనకు కొంత వెసులుబాటు కలిగిస్తుంది. కచ్‌లో యుద్ధ విరమణను ఓర్పుతో, నేర్పుతో, కొంతవరకు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సాధించినట్టే ఇతర వివాదాలను కూడా ఉభయ దేశాలు పరిష్కరించుకోవడం అసాధ్యం కాదు. ఈ లక్ష్యంతో, చిత్తశుద్ధితో పాకిస్తాన్ కలిసి వస్తే అంతకన్న మనకు కావలసింది లేదు.

"రొడీషియాపై రాజ్యాంగ సభను సమ్మతించ బోము"

ప్రధాని ఇయాన్ స్మిత్ స్పష్టీకరణ

శాలిస్‌బరి, జులై 3— రొడీషియాకు సైనిక దళాలు పంపగలవని బ్రిటన్ ప్రకటించదని, అంటే ఈ చర్యవల్ల బ్రిటిషువారిని, బ్రిటిషువారే చంపుకునే పరిస్థితి రాకడమేనని రొడీషియా ప్రధాని ఇయాన్‌స్మిత్ మొన్న ఇక్కడ చెప్పారు.

రొడీషియా రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే నిమిత్తం, రాజ్యాంగ మహాసభను ఏర్పాటు చేయరాదని స్మిత్ బ్రిటన్‌ను హెచ్చరించారు.

రొడీషియా కామన్వెల్తులోవున్నా, లేకున్నా స్వాతంత్ర్యాన్ని పొందగలదని ఆయన ప్రకటించారు.

బ్రిటన్ గనుక రాజ్యాంగ మహాసభను ఏర్పాటుచేస్తే తన ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకున్నట్టుగా రొడీషియా పరిగణించగలదని స్మిత్ హెచ్చరించారు.

రైల్వేల సహాయ మంత్రి డాక్టర్ రామ సుభగసింగ్ జూన్ 30 వ తేదీన హసన్-మెంగుళూరు రైల్వే-ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేస్తూ ఈ కార్యక్రమం అనుకొన్న కాలంలోపల పూర్తికాగలదన్న ఆశాభావాన్ని వ్యక్త పరచారు.

హనోయ్ సమీపంలో అమెరికన్ బాంబులు

సైగాన్, జులై 3— ఉత్తర వియత్నాం రాజధాని నగరానికి ఆగ్నేయదిశగా 45 మైళ్ళ దూరంలో వున్న నామ్‌డిన్ పట్టణంపై 15 అమెరికన్ విమానాలు నిన్న దాడి చేసినప్పుడు హనోయ్‌కు మునుపెన్నడు లేనంత సమీపంలో అమెరికన్ బాంబులు పడ్డాయి.

అమెరికా సప్తమ నౌకాదళం విమాన వాహక నౌక "ఒరిస్కానీ" నుంచి బయలుదేరి వెళ్ళిన దాడికి విమానాలు నామ్‌డిన్‌లోని ఎనిమిది పెట్రోల్ గిడ్డంగులను ధ్వంసం చేశాయని అమెరికన్ సైనిక ప్రతినిధి తెలిపారు.

25 నిమిషాల తర్వాత ఇతర పెట్రోల్ టాంకులకూడా ప్రేలిపోయని, అగ్ని జ్వాలలు 200 అడుగుల ఎత్తువరకు లేచినవని, పొగ మబ్బులు 12,000 అడుగులవరకు వ్యాపించాయని, దాదాపు 200 మైళ్ళ దూరానికి కూడా అక్కడ క్రమ్మిన పొగమబ్బులు కనపించాయని ఆయన తెలిపారు.

వాషింగ్టన్ ప్రకటన

వాషింగ్టన్, జులై 3— వియత్నాంగ్ దాడుల కారణంగా ఇతర ప్రదేశాలతో సంబంధాలు తెగిపోయిన పట్టణాలకు విమానాల ద్వారా పెద్ద ఎత్తున సప్లయిలు అందజేయాలని అమెరికా ప్రభుత్వాన్ని దక్షిణ వియత్నాం కోరిందన్న వార్త నిజంకాదని విదేశాంగ శాఖ మొన్న ఇక్కడ ఖండించింది.

కడచిన ఎనిమిది, తొమ్మిది మాసాలలోపల వియత్నాంగ్ కార్యకలాపాల వల్ల 17 వ అక్షాంశ రేఖకు దక్షిణంగా గల కొన్ని ప్రాంతాలకు హెలికాప్టర్ల ద్వారా, ఇతర రవాణా విమానాల ద్వారా సప్లయిలు అందజేయడంలో కొన్నిసార్లు ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చిందని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు.

కాని, ప్రత్యేక కృషి ద్వారా సప్లయిల పునరుద్ధరణ జరిగిందని అయన చెప్పారు.

దక్షిణ వియత్నాంకు నాన్ - కమ్యూనిస్టు దేశాల సహాయం

దక్షిణ వియత్నాంకు నాన్ కమ్యూనిస్టు ప్రపంచంనుంచి సార్థకమైన సహాయం ఏదైనా లభిస్తే అమెరికా ప్రభుత్వం హర్షించగలదని నిన్న ఇక్కడ విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

దక్షిణ వియత్నాంకు అదనపు సేనలను పంపడానికి దక్షిణ కొరియా ప్రభుత్వం నిర్ణయాన్ని తీసికొనగలదన్న వార్తపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈ విషయాన్ని తెలిపారు.

మూడు అమెరికన్ విమానాల కూల్చివేత

పెకింగ్, జులై 3— ఉత్తర వియత్నాంలోని నామ్‌డిన్‌పై నిన్న రెండు అమెరికన్ విమానాలను, థియన్ బియన్‌ఫూపై మరొక అమెరికన్ విమానాన్ని కూల్చివేసినట్టు హనోయ్ నుంచి తమకు సమాచారం అందిందని న్యూచైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

పారిశ్రామిక కేంద్రమైన నామ్‌డిన్‌పై అమెరికన్ జెట్ ఫైటర్లు జరిపిన దాడులలో 11 మంది మరణించారని, 65 మంది గాయపడినారని ఈ సంస్థ తెలియజేసింది.

విషవాయువులకు గురైన 30 వేలమంది దక్షిణ వియత్నామీయులు

పెకింగ్, జులై 3 — క్రిందటి నెలలో అమెరికన్, దక్షిణవియత్నామీస్ సేనలు జరిపిన దాడులలో విషపూరితమైన రసాయనిక పదార్థాలవల్ల దక్షిణ వియత్నాం గ్రామాలలోని 39 వేల మంది ప్రజలు వ్యాధిపీడితులైనారని వియత్నాంగ్ వార్తాసంస్థ వెల్లడించింది.

పైరులు దెబ్బతిన్నవని, పశువులు చనిపోయాయని కూడా దక్షిణవియత్నాం విమోచన వార్తా సంస్థ ప్రకటించింది.

సైగాన్‌లో గెరిల్లాలదాడులు ఉధృతం కాగలవా?

సైగాన్, జులై 3 — సైగాన్‌లో కమ్యూనిస్టు వియత్నాంగ్ దాడులు మరింత ఉధృతం కాగలవని హనోయ్ రేడియో సూచనప్రాయంగా తెలియజేసింది.

క్రిందటి వారంలో సైగాన్ హోటల్‌లో జరిగిన ప్రేలుడులో 42 మంది మరణించారని, 80 మంది గాయపడినారని నిన్నరాత్రి ఉత్తర వియత్నాం రేడియో వెల్లడించింది.

అమెరికన్ సామ్రాజ్యవాదులను, వారి తొత్తులను తుద ముట్టించడానికి సైగాన్‌లో మరి కొన్ని ప్రేలుడులు జరగగలవని ఈ రేడియో తెలియజేసింది.

సింహళంలో భూదానోద్యమం

కొలంబో, జులై 3— ఆచార్య వినోబాభావే కొనసాగిస్తున్న భూదానోద్యమం ప్రాశస్త్యాన్ని సింహళం ప్రజలు ఇప్పుడు గుర్తిస్తున్నారు.

తమ దేశంలో కూడా ఈ భూదానోద్యమాన్ని ప్రారంభించగలమని ప్రభుత్వపార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. అబేసుందర ప్రకటించారు.

ఈ ఉద్యమానికి ఇప్పటికే చాలమంది భూస్వాములు మూడు ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చినట్టు ఆయన చెప్పారు.

భూదానోద్యమ నిర్వహణకు ప్రభుత్వం అనుమతికోసం తాము ప్రయత్నించగలమని ఆయన చెప్పారు.

50 ఎకరాలకంటే హెచ్చుభూమి కలవారినుంచి భూదానం పొందడం తమ ఉద్యమం లక్ష్యమన్నారు.

కృష్ణా జిల్లా మెట్ట తాలూకాలు

కరవు ప్రాంతంగా ప్రకటించవలెనని శ్రీ పేట బాపయ్య విజ్ఞప్తి

తిరువూరు, జులై 3— వర్షాభావంవలన కృష్ణా జిల్లా మెట్ట ప్రాంతాల రైతాంగంలో ఏర్పడిన ఇబ్బందులను తెలియజేస్తూ శాసన సభ్యులు శ్రీ పేట బాపయ్య ఈ ప్రాంతాలలో ఈ సంవత్సరం కరవు వచ్చే ప్రమాదం కలదని, ముఖ్యంగా తిరువూరు తాలూకాలో ఇప్పటికే కరవు వాతావరణం కనుపిస్తున్నదని, రానున్న విషమ కాలాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని వెంటనే కరవు ప్రాంతంగా గుర్తించి, ఈ మెట్ట తాలూకాలలో కరవు పనులు కల్పించి, చౌక డిపోలు నెలకొల్పి, పన్నుకాదు రైతులను, కూలీలను ఆదుకొనవలెనని అర్థించారు.

శ్రీ సత్యనారాయణ సిన్హా

జెనీవా, జులై 3— భారత కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నిన్న ఇక్కడ అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ ఉన్నతోద్యోగులతో చర్చలు జరిపారు.

శ్రీ సిన్హాతోపాటు భారత టెలిఫోన్ పరిశ్రమల డైరెక్టర్ శ్రీ ఉమాశంకర్, ఆయన అంతరంగిక కార్యదర్శి శ్రీ బి. ఎన్. దూబే కూడా వెళ్లారు.

(7 వ పేజీ తరువాయి)

యాలో కూడా సైన్యాన్ని ఎందుకు వుంచకూడదని ఒక విలేకరి సూచించగా, దక్షిణ ఆరేబియాలో బ్రిటన్ సర్వస్వతంత్రమైనదని, అదే విధానాన్ని ఇక్కడ అనుసరించినపక్షంలో యుద్ధం తప్పదని, ఆ పరిస్థితి ఎట్టి మూల్యాన్ని చెల్లించినప్పటికి ఏర్పడకుండా చూడగలమని అన్నారు.

రొడీషియా సంప్రతింపులలో పురోభివృద్ధి సాధ్యపడకపోతే బ్రిటన్ చొరవ తీసుకొని రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేయవలసి వుంటుందని, అయితే రొడీషియా ప్రజలందరికీ సమ్మతమైన ప్రాతిపదికపై దానిని సాధించాలని ఆయన అన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం తన బాధ్యతను నిర్వహించగలదని ఈ సమస్యతో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సంబంధంగల వారంతా ఓపికను, నిగ్రహాన్ని అవగాహనను ప్రదర్శించాలని, ఆయన అన్నారు. తొందరపాటు చర్య రొడీషియాలోను దానికి వెలుపలవున్న వేలాది ప్రజలకు చెప్పనలవిగాని బాధలను తీసుకు వస్తుందని అన్నారు. అందుచేత బ్రిటన్ తన బాధ్యతనుంచి తప్పుకొనజాలదని అన్నారు.

నదులకు పగ్గాలు

(3 వ పేజీ తరువాయి)

ఒక్క పెద్ద నదులవలనే మనకు నష్టం సంభవిస్తుందని చెప్పడానికి వీలులేదు. భారీ వర్షాలు పడినపుడు, చిన్నచిన్న నదులవలన కూడా అనేక ఇబ్బందులు ఏర్పడుతాయి. క్రిందటేడు ఢిల్లీలో వరదలొచ్చాయంటే దానికి కారణం, చిన్నచిన్న ప్రవాహాల మూలంగా నజాఫ్‌ఘర్ కాలువలో ఎక్కువగా నీరు చేరడమే. ఇదేవిధంగా పంజాబ్‌లో కూడా పెద్ద పెట్టున వర్షాలు కురవడంతో నీరు ఎదురు తన్ని సారవంత భూములు నీటిలో మునిగిపోయాయి. అక్కడ మురుగు నీటి పారుదల సౌకర్యాలు సక్రమంగా లేకపోవడం కూడా ఇందుకు కారణమైంది.

మరొక సమస్య ఏమంటే, ఈ దేశంలో తూర్పు కోస్తాలో తుపానులవలన నదులలో వరదలు రావడం. క్రిందటి సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో తీరప్రాంతంలో పెద్ద తుపాను రావడంతో కృష్ణానదిలో వరదలొచ్చాయి.

తపతీ నదిని గురించికూడా ఈ సందర్భంలో చెప్పవలసివుంది. ఉత్తర [illegible] తూర్పు ప్రాం[illegible] ప్రవహిస్తున్నది. దీని పరీవాహక ప్రాంతం ప్రధానంగా నేపాల్‌లో వుంది, అందువలన ఈ నదిలో వరదలను అరికట్టడానికి ఆదేశంలోనే చర్యలు తీసుకోవలసి వుంటుందిగాని ఈ దేశంలో వీలుపడదు. ఇంతవరకు మనం ఈ నదికి యిరువైపులా కొన్ని భాగాలలో గట్లు కట్టాము, అయితే ఈ నదిలో వరదలు అరికట్టడంలో విజయం సాధించామని మనం చెప్పలేము.

వరదల నివారణ సమస్యా పరిష్కారానికి జాతీయ స్థాయిలో కృషి ప్రారంభమైనప్పటి నుంచి, అంటే గత 10 సంవత్సరాలలోను మనం చేసిన కృషిని గురించి యిప్పుడు వివరిస్తాము. ఇంతకు ముందు నేను చెప్పినట్టుగా, మనం పెను విజయాలనే సాధించాము. మొత్తం 7,000 కిలోమీటర్ల దూరం వరకు గట్లు వేశాము. నాలుగువేల మూడు వందల గ్రామాలను వరదలకు లోనుకాకుండా భూమట్టాన్ని పెంచడం జరిగింది. అదే విధంగా ఎనిమిది పట్టణాలకు కూడా వరదల బాధనుంచి రక్షణ కల్పించాము. పదికోట్ల మంది ప్రజలకు రక్షణ సమకూర్చాము.

వరద నివారణ చర్యల ఫలితంగా పంట భూములకు, దేశంలో ఆహారోత్పత్తికి నష్టం తగ్గింది. వరదనివారణ చర్యలకింద ఖర్చు ప్రతి ప్రణాళికలోను ప్రణాళికతో రెట్టింపు పెరుగుతున్నది.

చతుర్థ ప్రణాళికలో రెట్టింపు ఖర్చు

చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో వరద నివారణ కృషి కింద తృతీయ ప్రణాళికా కాలంలో వెచ్చించినదానికి రెట్టింపు ఖర్చు చేయాలని తలపెట్టారు, దేశంలో వరదల సమస్యను కూలంకషంగా చర్చించి మంత్రుల సంఘం వరద నివారణ చర్యలకింద ఖర్చును బడు రెట్లు పెంచాలని సిఫారసు చేసింది. ప్రజా ప్రతినిధులు ఈ సమస్యకు ఎంత ప్రాధాన్యమిస్తున్నది దీనివలన విదితమౌతుంది.

ఈ దేశంలో నదులకు వరదలు రావడం అనాదినుంచి జరుగుతున్న విషయమే. దాను పాద నది వరదల గురించి బుద్ధ భగవానుడు కూడా ఒకసారి చెప్పడం జరిగింది. ఈ దేశంలో నదులను మళ్ళించి నదీ జలాలను సక్రమంగా వినియోగించుకున్నామని చెప్పగలగాలంటే అంతకుముందు మనం అనేక సమస్యలను పరిష్కరించవలసివున్నది. అయితే, సరియైన మార్గంలో మనం సక్రమంగా కృషిచేస్తున్నందుకు సంతోషించవలసి వున్నది.

ఇంతవరకు మనం నదులలో వరదలను పూర్తిగా అరికట్టలేకపోయామంటే, ఆర్థిక వనరులు తక్కువగా వుండడమే యిందుకు ముఖ్యకారణం. నదీజలాలను మానవులకు వుపయోగపడేట్లుగా ఈ దేశంలో నదులను మళ్ళించి ఆ నీటిని వినియోగించుకునే కృషి వచ్చే సంవత్సరాలలో తీవ్రంగా కొనసాగగలదని చెప్పవచ్చు.

ఏలూరులో రాజకీయ మహాసభలు

నేడే ప్రారంభంకానున్న సమావేశానికి భారీ సన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, జులై 3— రేపు ఇక్కడ ప్రారంభంకానున్న రాజకీయ మహాసభకు భారీ ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయి. దాదాపు రెండువేలమంది ప్రతినిధులు హాజరు కాగలరని, ఈ మహాసభకు ప్రత్యేక ప్రాధాన్యం వున్నదని భావిస్తున్నారు.

రెండురోజులపాటు జరిగే మహాసభకు వివిధ జిల్లాల నుంచి 200 మంది సౌహార్ద్ర ప్రతినిధులు కూడా హాజరవుతారు.

ఏలూరుపట్టణం అంతటా త్రివర్ణ పతాకాలతో ఆర్చిలతో అలంకరిస్తున్నారు.

ఇటీవల కాలంలో ఇంత పెద్ద యెత్తున సన్నాహాలు జరగలేదంటున్నారు.

మహాసభ జరిగే వై. ఎం. హెచ్. ఎ. హాలులో స్వర్గీయ మల్లూరి రంగయ్య నగర్‌ను నిర్మిస్తున్నారు. పట్టణం నలువైపులా అల్లూరి సత్యనారాయణ రాజు చెరుకువాడ మున్నగు స్వర్గీయ నాయకుల పేరిట 40 ద్వారాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతినిధులకు వివిధ సత్రాలలో వసతి ఏర్పాటు చేశారు.

కడపాయపల్లిలో దారుణ హత్య

రోకళ్ళతో చంపిన వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 3— కడప జిల్లా కడపాయపల్లి గ్రామంలో గత బుధవారం నాడు ఒక వ్యక్తిని అరుగురు రోకళ్ళతో బాదివధించారని ఇవ్వాళ ఇక్కడకుచేరిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

చనిపోయిన వ్యక్తి భార్య, తల్లి అడ్డం వెళ్ళగా వారికి కూడా గాయాలు తగిలాయి. గతంలో గల తగాదా కారణంగా ఈ దుర్ఘటన జరిగినట్టు తెలుస్తున్నది.

వీరభమాడకట్టె గ్రామంలో మొన్న రాత్రి ఒక వ్యక్తిని అరుగురు తుపాకులతో కాల్చి చంపారని ఇక్కడకు చేరిన వార్తవల్ల తెలుస్తున్నది.

ఔట్ ప్రేలి బాలుని చెయ్యి తెగిన సంఘటన

హైదరాబాద్, జులై 3— విశాఖపట్నం జిల్లా మొలియవట్టి గ్రామంలో రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డికి స్వాగతమివ్వడానికి బాణసంచాలు కాల్చే సందర్భంలో ప్రమాదవశాత్తు ఒక బాలుని చెయ్యి తెగిపోయింది.

ఆ గ్రామంలో శ్రీ రామచంద్రా రెడ్డి ఒక బహిరంగసభలో పురప్రవేశం చేయవలసి వుంది.

గొప్ప ఊరేగింపుగా, బొట్లు మోసుకొని బాణసంచాలను కాలుస్తూ ప్రజలు శ్రీ రామచంద్రా రెడ్డిని తోడ్కొని వెడుతుండగా, ఆ ఉత్సాహంలో కాల్చిపారేసిన ప్రేలని ఔటును ఈ బాలుడు పట్టుకోగా, చేతిలోనే ప్రేలి ఆ ఔటు ఆచెయ్యి గాలిలో ఎగిరిపోయింది.

ఈ దారుణ ప్రమాదం జరిగిన వెంటనే శ్రీ మాకల రామచంద్రా రెడ్డి బహిరంగ సభలో పురప్రవేశించకుండానే వెళ్ళిపోయారు.

అభివృద్ధి సాధనలో విద్య నిర్వహించే పాత్ర

హైదరాబాద్‌లో డాక్టర్ కొఠారి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 3— విద్యకు, జాతి మనుగడకు సంబంధమున్నది కాబట్టి, విద్యను మొత్తం జనాభాకు విస్తరింప చేయాలని యూనివర్సిటీగ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. కొఠారి నేడిక్కడ అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుల సంఘం సమావేశంలో ఆయన ఉపన్యసించారు. విద్య కేవలం ధనికులకు, పాలకులకు మాత్రమే పరిమితం కారాదన్నారు.

ఇండియాలాంటి వెనకబడిన దేశంలో పేదరికాన్ని నిర్మూలించడమే విద్యకు ప్రధాన లక్ష్యం కావాలన్నారు. కనుక మనదేశంలో విద్యలో అత్యావశ్యక వివిధ జీవితరంగాలలో కార్యనిర్వహణా నైపుణ్యం ముఖ్యమన్నారు.

శారీరకమైన పని మానసికమైన సామర్థ్యం కృత్రిమంగా తేడా చూపడం తప్పన్నారు. జీవన ప్రమాణాలలో పెంపుదలకై భారతీయుని మానసికంగాను శారీరకంగాను కూడా కృషి చేయాలన్నారు.

నేడు దేశంలో విద్యగరపడం ఒక ముఖ్యమైన వృత్తి అన్నారు. ఒకేరకమైన అర్హతలుగల అధ్యాపకులకు ఒకే రకమైన జీతాలుండాలి. విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలోని అధ్యాపకులకు సమానమైన జీతాలుండడం మంచిదన్నారు.

సంతృప్తికరమైన పరిస్థితులలో అధ్యాపకుడు తన శక్తిని పూర్తిగా అధ్యయనానికి పరిశోధనకు వినియోగించలేడు. సైన్సు టెక్నాలజీలలో ఉన్నత శిక్షణాన్ని సంపాదించిన దేశాలలో గొప్ప భౌతికాభివృద్ధి సాధించడం జరిగింది.

అధ్యాపక శిక్షణకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని డాక్టర్ కొఠారి అన్నారు.

రష్యానుంచి 115 వేల టన్నుల కిరోసిన్

ఈ నెలలో దిగుమతి కాగలదట

న్యూఢిల్లీ, జులై 3— ఈ నెలలో సోవియట్ యూనియన్ నుంచి భారత పెట్రోల్ సంస్థ లక్ష 15 వేల టన్నుల కిరోసిన్, లక్ష టన్నులకు పైగా డీసెల్ ఆయిల్ దిగుమతి చేసుకొంటుంది.

దాన్ని దేశంలో వివిధ ప్రాంతాలకు తరలిస్తారు. బొంబాయిలోని కాల్టెక్స్, విశాఖపట్నంలోని కాల్టెక్స్‌నుంచి బొంబాయిలోని బర్మా-షెల్, ఎస్సో రిఫైనరీలనుంచి ప్రతిరేవు పట్టణానికి కిరోసిన్, డీసెల్ ఆయిల్, అందుతుంది.

ఈ నెలలో కొచ్చిన్ దాదాపు 15 వేల టన్నుల కిరోసిన్, డీసెల్ ఆయిల్‌ను, మద్రాసు 15 వేల టన్నుల కిరోసిన్, 30 వేల టన్నుల డీసెల్ ఆయిల్‌ను, కలకత్తా 41 వేల టన్నుల కిరోసిన్‌ను, 48 వేల టన్నుల డీసెల్ ఆయిల్‌ను దిగుమతి చేసుకొంటాయి.

కామన్ మార్కెట్‌లో సంక్షోభం

వ్యవసాయోత్పత్తుల ఆర్థిక నిబంధనలపై అంగీకారం కుదరలేదట

బ్రస్సెల్స్, జులై 3— వ్యవసాయోత్పత్తుల సమష్టి మార్కెట్ ఆర్థిక విధానాలపై యూరోపియన్ సమష్టి మార్కెట్ విదేశాంగ మంత్రుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు.

ఈ విషయమై గత సోమవారం నుంచి జరిగిన సుదీర్ఘమైన చర్చలు విఫలమైనవని దీనివల్ల యూరోపియన్ సమష్టి మార్కెట్టు మున్నెన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది.

ఇది అత్యంత తీవ్రమైన సంక్షోభంగా తాము భావిస్తున్నట్లు ఫ్రెంచి విదేశాంగమంత్రి పత్రికలవారితో చెప్పారు.

డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ జోసెఫ్ లన్స్ నిరుత్సాహంతో చర్చలు విఫలమైపోయినవని ప్రకటించారు.

తిరిగి మంత్రుల సమావేశం ఎప్పుడు జరిగేదీ నిర్ణయించడం జరగలేదని ఆయన చెప్పారు. రాయబారులతో సంప్రదించి సమావేశం తేదీ నిర్ణయించుకోవడం జరుగుతుంది.

బడుగు దేశాలకు జపాన్ సహాయం

రానున్న రెండు సంవత్సరాలలో మరింత హెచ్చగలదట

టోక్యో, జులై 3— రానున్న రెండు మూడు సంవత్సరాలలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు జపాన్ సహాయం దాని జాతీయాదాయంలో ఒక శాతానికి పెరుగుతుంది.

ప్రస్తుతం జపాన్ అభివృద్ధి చెందుతున్న దేశాలకు 0.4 శాతం సహాయంచేస్తున్నది.

నిన్న ఉదయం మంత్రివర్గ సమావేశం జరిగిన తర్వాత ఆర్థిక మంత్రి టాకాహాషి కోనా ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

కచ్ యుద్ధ విరమణ ఒప్పందం

శ్రీమతి ఇందిరా వివరణ

రాయపూర్, జులై 3— కచ్‌లో యుద్ధ విరమణ ఒడంబడిక ఏ విధంగాను భారతదేశం లొంగుబాటు గాని ఉపసంహరణ గాని కాదని కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ తెలియచేశారు.

ఇది ప్రభుత్వం పార్లమెంటుకు చేసిన వాగ్దానానికి అనుగుణంగానే ఉన్నదనికూడా ఆమె చెప్పారు.

భారత పాకిస్తాన్‌లకు గల భేదాభిప్రాయాలు కేవలం సరిహద్దులపైననే కాదని, మౌలికంగా గంభీరమైన కొన్ని విషయాలపైన అని ఆమె పత్రికావిలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ తెలియచేశారు. వివిధ సమస్యలపై వీరి దృక్పథంలో భేదం కలదన్నారు. పాకిస్తాన్‌తో శాంతియుతంగాను, స్నేహపూర్వకంగాను వ్యవహరించడానికి భారతదేశం ఎప్పుడూ ప్రయత్నిస్తున్నదన్నారు.

కచ్ యుద్ధ విరమణ ఒప్పందం ఉభయ దేశాల సంబంధాలలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించ గలదా అని ప్రశ్నించగా ఉభయదేశాల మధ్య శాంతి స్నేహ సంబంధాల అభివృద్ధికి తోడ్పడగలదని భారతదేశం విశ్వసిస్తున్నట్టుగా ఆమె చెప్పారు.

జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత కేంద్ర నాయకత్వం బలహీనమైందన్న విమర్శపై ఒక ప్రశ్నకు సమాధానం చెపుతూ ఇది సరియైనది కాదని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

అభినందించవలసిన అవసరం లేదని శ్రీ ఛటర్జీ వ్యాఖ్యానం

కలకత్తా, జులై 3— 1935 జనవరి మొదటి తేదీనాటి పరిస్థితి పునరుద్ధరించాలని పార్లమెంటు ఆమోదించిన ముఖ్య సూత్రం నుంచి కూడా ప్రభుత్వం వైదొలగలేదని దేశం సంతృప్తి చెందాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ నిన్న ఇక్కడ చెప్పారు.

కచ్, కంజర్‌కోట తదితర ప్రాంతాలలో పాక్ సేనల పూర్తి ఉపసంహరణ జరిగితే మౌనం జరిగి ఉన్న ఏర్పాటు న్యాయమైనది కాదని కూడా ఆయన అన్నారు.

కచ్ ఒప్పందంపై పత్రికా ప్రకటన చేస్తూ అభినందించవలసిన అవసరమేమీ లేదన్నారు.

ఉభయ దేశాల మధ్య సమంజసతను కోరుతున్నాము, అయితే అది గౌరవప్రదమయినదిగా ఉండాలని కోరుతున్నాము.

భారత పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం వస్తే 80 లక్షల మంది అల్పసంఖ్యాక వర్గాలవారు తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొనేవారని మనం జ్ఞాపకముంచుకోవాలని ఈ ఒప్పందం వారికి కొంత సంతృప్తి కలుగ చేస్తుందని కూడా శ్రీ ఛటర్జీ తెలియ చేశారు.

పి.ఎస్.పి. విమర్శ

న్యూఢిల్లీ, జులై 3— రణ్ ఆఫ్ కచ్‌పై మధ్యవర్తి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం ద్వారా అధికారాలను అతిక్రమించినదని ప్రజా సోషలిస్టు పార్టీ కచ్ ఒప్పందాన్ని విమర్శించినది.

రణ్ ఆఫ్ కచ్ వివాదాస్పద ప్రాంతం అని నిర్ణయించే హక్కును ట్రిబ్యునల్‌కు ఇండియా అప్పగించినదని విమర్శించినది. కచ్‌లో 84 వేల చదరపు మైళ్ళ ప్రాంతం మధ్యవర్తి పరిష్కారానికి సమ్మతించడం సున్నితమయిన వ్యవహారాలలో ఇండియా అనుసరిస్తున్న శోచనీయమయిన విధానానికి నిదర్శనమని అన్నారు.

భారతభూభాగంలో పాకిస్తాన్‌దళాల గస్తీ చర్యకు అనుమతించడం గురించి పి.ఎస్.పి ఒక ప్రకటనలో ప్రస్తావించి, 1965 జనవరికి పూర్వం గస్తీచర్యలు జరిపే పాకిస్తాన్ దళాల సంఖ్య నిర్ణయం చేయకపోవడం, అవి వాడే ఆయుధాలు తెలుసుకొనలేకపోవడం గురించి విమర్శించారు.

అయితే యుద్ధానికి దిగకుండా శాంతియుతంగా సరిహద్దు సమస్యలను పరిష్కరించుకొనాలనే దృక్పథంతో పి. ఎస్. పి ఈ ఒప్పందాన్ని పరిశీలిస్తున్నదని తెలిపారు.

భీమవరంలో అనావృష్టి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, జులై 3— ఇక్కడ కొన్ని రోజులనుంచి వడగాడ్పులు వీస్తున్నాయి. ఎండ వేడిమి తగ్గలేదు. కాలువలలో నీరు లేకపోవడం, వాన కురవకపోవడంవల్ల ఈపాటికి సహజంగా పూర్తికావలసిన వ్యవసాయ కార్యక్రమాలు వెనకబడ్డాయి. మొలకలు ఎండిపోతున్నాయి.

కాకినాడలో కళాశాలల ప్రవేశానికి బాలికల ఇబ్బందులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జులై 3— స్థానిక పి. ఆర్. కాలేజీలో తమ బాలికలను చేర్చ దలచి యత్నించే తలిదండ్రులు కాలేజి పాలకవర్గం ధోరణిపట్ల ఆందోళన పడుతున్నారు. స్థానికంగా మహిళా కళాశాల వున్నందున ఆ యా మాను సారం మహిళా కళాశాలలో తమ పిల్లలను చేర్పించాలన్న కారణంతో సీట్లు ఇవ్వడానికి పి. ఆర్. కాలేజి పాలకవర్గం నిరాకరించినదని తెలుస్తున్నది.

ఏది ఏలావున్నా, పట్టణం శివార్లలోని జగన్నాయకపురంలో వున్న మహిళా కళాశాలలో ఆడపిల్లలను చేర్పిస్తే అంతదూరం తమ పిల్లలను పంపడంకన్న తల్లిదండ్రులు వారి విద్యాభ్యాసానికి స్వస్తిచెప్పడమే మేలని భావిస్తున్నారు. పిఠాపురం మహారాజా కాలంలో తరతమ భావంలేకుండా ఆడపిల్లలందరికి ఉచిత విద్యాసౌకర్యం కల్పించారు. తరువాత సహ విద్యావిధానంలో కాలేజి ప్రతిష్ఠ పొందడం, ప్రభుత్వం కాలేజిని స్వీకరించడం జరిగింది. మహిళా కళాశాల ఇటీవల నెలకొల్పబడిన ప్రయివేట్ కాలేజి కావడం వలన పి. యు. సి; బి. ఎస్‌సి. చదివేవారికి సౌకర్యాలు తక్కువగా వున్నాయి.

ప్రభుత్వ కళాశాలలో షిఫ్ట్ పద్ధతి ప్రవేశపెట్టవలసిన అవసరం వున్నది. ఈ పద్ధతి సంస్థలో సామర్థ్యానికి భంగకారికాదు. పరిగదా ఎక్కువ దూరం నుంచి చదువుకొనడానికి వచ్చే విద్యార్థులకు సౌకర్యం, అనవసర వ్యయం తగ్గుతుందని భావించబడుతున్నది.

ప్రభుత్వ కళాశాలకన్న అధికమైన ఫీజు వసూలుచేసే మహిళా కళాశాలలో తమ పిల్లల్ని చేర్పించి, పేదవారు వ్యయం భరించలేరు. పి. ఆర్. కాలేజిలో షిఫ్ట్ పద్ధతి ప్రవేశపెట్టినట్టయితే విద్యార్థినులు త్వరగావచ్చి త్వరగా ఇళ్ళకు వెళ్ళిపోగలరు. విద్యార్థుల అశాంతియుతనం, పాఠశాల అవినీతి నుంచి బాలికలు తప్పించుకోవడానికి దీనివల్ల అవకాశాలు ఏర్పడతాయి.

జగన్నాయకపురం పరిసరాలకు చెందిన ఆడపిల్లలు మహిళా కళాశాలలో చేరినా, మిగిలిన వారికి పి. ఆర్. కాలేజిలో అవకాశాన్ని కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎరువుల కొనుగోలుకు రైతులకు అప్పులు

కైకలూరు సమితిలో రు. 50 వేలు మంజూరు

కైకలూరు, జులై 3— కైకలూరు పంచాయతీ సమితి వివిధ స్థాయీ సంఘాల సమావేశాలు గత నెల 28, 29వ తేదీలలో ప్రెసిడెంట్ శ్రీ సంబూరి వెంకట నరసింహారావు అధ్యక్షతన జరిగాయి. రైతులకు విరివిగా ఎరువులు మంజూరు చేసే పథకం కింద రూ. 50 వేల అప్పులు ఇస్తారు. కుటుంబ నియంత్రణ శత కేంద్ర భవనాలు మూడు గ్రామాలలో నిర్మించడానికి రు. 18 వేలు ఆమోదించారు. వత్రిగుల్లపాడు, కొడినాద గ్రామాలలో పాఠశాల భవనాలు నిర్మించడానికి తీర్మానించారు. 30 మందికి వృద్ధాప్యం పెన్షన్‌లు మంజూరు చేశారు.

సమితి అధ్యక్షులు, సభ్యులు, సిబ్బంది, ఉపాధ్యాయులు కలసి మొత్తం రు. 880 నెహ్రూ స్మారకనిధికి సమర్పించారు.

విశాఖ ప్రేమ సమాజం

శ్రీ కె. ఎస్. దత్ అధ్యక్షులుగా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాఖపట్నం, జులై 3— మొన్న ఇక్కడ జరిగిన ప్రేమ సమాజ సర్వసభ్య సమావేశంలో ఈ క్రింది నూతన సమాజ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీ కె. ఎస్. దత్ అధ్యక్షులు, శ్రీ అప్పన సూర్యనారాయణ మూర్తి, శ్రీ బొట్ట రమణ ఉపాధ్యక్షులు, శ్రీ ఎన్. ఆదినారాయణ గౌరవ కార్యదర్శి, శ్రీ ఎం. సత్యరాజు సంయుక్త కార్యదర్శి, శ్రీ వి. హనుమంతరావు కోశాధికారి, శ్రీకంఠర్ల శ్రీరామమూర్తి సూపర్‌వైజర్, శ్రీ గోపి ఎన్నావస్యు సహాయ సూపర్‌వైజర్, శ్రీ ఎన్. వి. సూర్యనారాయణస్వామి న్యాయ సలహాదారు, మరి 14 మంది సభ్యులు.

సమావేశంలో గత సంవత్సరం సమాజ వార్షిక నివేదికను ఆమోదించారు. కడచిన సంవత్సరంలో 56 మంది అనాథ బాలబాలికలు, 270 మంది అనాథ రోగులు, 124మంది కుష్ఠువ్యాధి గ్రస్తులు ప్రేమ సమాజంచే సంరక్షింపబడ్డారని, 984 మంది విద్యార్థులు సమాజం పాఠశాలలో చదువుకొన్నారని నివేదిక తెలియజేసింది.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖవారి కుష్టు నిరోధకప్రణాళిక కింద 11,316 మందిని సర్వేచేసి, 8,324 మందిని పరీక్షించడం జరిగింది. 573 మందికి చికిత్స చేశారు. బాటసారులు, సాధువులు, మధ్యతరగతి పేదలు అయిన 560 మందికి భత్య సహాయం, 47,965 మంది నిరుపేద వికలాంగులకు, 28,950 మంది బర్మా భారతీయులకు, 400 మంది పాకిస్తాన్ శరణార్థులకు, 200 మంది వరద పీడితులకు, 1300 మంది అగ్ని బాధితులకు భోజన సదుపాయం గావించారు. 365 అనాథ మృత కళేబరాలకు అంత్యక్రియలు జరిపారు. సాంఘిక సంక్షేమ బోర్డు సహాయంతో గ్రామీణ ప్రాంతాలలో నాలుగు మాతా శిశు సంక్షేమ కేంద్రాలు నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి
ఆదివారం అనుబంధం

సంస్కృతిని స్పష్టంగా నిర్వచించగలమా?

లారెన్స్ హైడ్ ఒక సామాన్య రచయిత కాగా, కౌంట్ లియో టాల్‌స్టాయ్ ఒక మహా రచయిత. నిజానికి వారిద్దరి పేర్లను కలిపి తీసుకు రాలేము. ప్రపంచం మొత్తం మీదనే నాటక కర్తలలో షేక్స్పియర్ అగ్రగణ్యుడైనట్టు, నవలాకారులలో టాల్‌స్టాయ్ అగ్రగణ్యుడు. అయినా, తన జీవితం చివరి ఘట్టాలలో ఆయన తన నవలలను తానే చులకనగా చూశాడు; సారస్వతంవలె కళలవల్ల ప్రయోజనం శూన్యప్రాయమని కొట్టిపారేశాడు. భగవంతుని మాత్రమే నమ్ముకోవాలి; క్రీస్తు ప్రకారం నడుచుకోవాలి; అప్పుడే జీవితం సార్థకమౌతుంది. ఆలోచించేవానికంటె ఆరాధించేవాడే అధికుడు; ప్రశ్నించేవానికంటె ప్రణమిల్లేవాడే పవిత్రుడు; కలాన్ని పట్టడం కాలాన్ని వృథా చేయడమే; కాయకష్టం చేయవలసింది కడుపునిండడం కోసమే కాదు, బ్రతుకు పండడంకోసం కూడా. ఈ దృఢ విశ్వాసాలతోనే నవలల రూపంలో మహా కావ్యాలను వ్రాయడాన్ని విరమించి "వార్ అండ్ పీస్" రచయిత బుక్‌లెట్లను కట్టడం ప్రారంభించాడు. తన మత సిద్ధాంతాలను సులువుగా బోధపరిచే అనుగుణంగా వున్నట్టు టాల్‌స్టాయ్ భావించినా రష్యన్ చర్చి నాయకులు మాత్రం ఆ విధంగా భావించలేదు. ఆ కారణానే ఆయనను వారు వెలివేశారు.

గాంధీజీ గురువు

మన పరిభాషలోకి టాల్‌స్టాయ్ సిద్ధాంతాలను మార్చితే, ఆయన జ్ఞానయోగాన్ని కాక భక్తియోగాన్ని, కర్మయోగాన్ని అభిమానించాడని చెప్పవలసి వుంటుంది. మన గాంధీజీ టాల్‌స్టాయ్‌ని తనకొక గురువుగా భావించుకున్నారు. ఆ గురువుకు తగిన శిష్యుడు కూడా భక్తి, కర్మయోగాలకే ప్రాధాన్య మిచ్చారు. టాల్‌స్టాయ్, గాంధీజీల మనసు ఎంత గొప్పవైనా, జ్ఞానయోగాన్ని—దీన్నే మరొక విధంగా చెపాలంటే, మానసిక వికాసాన్ని—నిర్లక్ష్యం చేసినప్పుడు మానవుడు అటవిక స్థితికి దిగజారిపోతాడు. నాగరికుడుగా తాను సాధించిన విజయాలన్నిటిని అప్పుడతడు చేజేతులా వదులుకోవలసి వస్తుంది. అయితే ఇది టాల్‌స్టాయ్ దృష్టిలో ఒక ప్రమాదం కాదు; ముక్తిపథంలో ఒక ముందడుగు. టాల్‌స్టాయ్ వలె గాంధీజీ కూడా నాగరికతను ఒక శాపంగా పరిగణించినవాడే: నాగరికతను ఒక రుగ్మతగా అభివర్ణిస్తూ, ఎడ్వర్డ్ కార్పెంటర్ వ్రాసిన గ్రంథం ("సివిలిజేషన్: ఇట్స్ కాజ్ అండ్ క్యూర్") తను ఎంతగానో ప్రభావితుని చేసినట్టు గాంధీజీ స్వయంగా చెప్పాడు. నాగరికతను గురించి గాంధీజీ, టాల్‌స్టాయ్‌ల అభిప్రాయాలను నేను వివరంగానే పరిశీలిస్తున్నా నదానికి ఒక్క విషయమే చాలదా? అటవిక స్థితికి తగిన సంస్కృతి దానికి వుంటుంది. అయితే, అది నాగరిక సంఘం సంస్కృతి స్థాయికి రాదు రాలేదు.

మతానికి, మత విశ్వాసాలకు అగ్రప్రాధాన్య మిచ్చేవారి అభిప్రాయాల ప్రమేయము ఇంతటితో విరమించి, దార్శనికుల రచనలను పరిశీలిస్తే, సంస్కృతికి వారు చెప్పిన నిర్వచనాలు ఏమాత్రం అసమగ్రమైనవే, అసంతృప్తికరమైనవే; సుప్రసిద్ధ జర్మన్ తత్త్వవేత్త ఇమ్మాన్యుయెల్ కాంట్ అనాగరికత ఎక్కడ ఆగుతుందో, సంస్కృతి అక్కడ ప్రారంభం కాగలదన్నాడు. ఉపయోగకరమైన వస్తువులకోసం పోట్లు దిగడాన్ని మాని వాటిని వినిమయం చేసుకోవడాన్ని మానవుడు ఏనాడు మొదలెట్టినాడో, ఆనాడే సంస్కృతి ఆవిర్భవించిన దన్నాడు. దాదాపు కాంట్ కాలంలోనే "ఏది మానవునికి ఈర్ష్యా విద్వేషాలనుండి విముక్తి పొందగలదో అదే సంస్కృతి" అని షిలర్ చెప్పాడు. [illegible] సంస్కృతికూడా మత [illegible] అన్న వాదాన్ని బ్రిటిష్ దార్శనికుడు ప్రొఫెసర్ హెర్బర్ట్ [illegible] నైతికపు విలువలకే అధిక ప్రాధాన్య మిచ్చాడు ప్రొఫెసర్ జి. ఇ. మూర్ సౌజన్యం (లేదా [illegible] "కరుణ") అనేదాన్ని [illegible] జీవితానికి [illegible] సంస్కృతిగా పేర్కొన్నాడు. [illegible] అమెరికన్ రచయిత [illegible] కొవెల్ ("కల్చర్ ఇన్ ప్రయివేట్ అండ్ పబ్లిక్ లైఫ్" అనే పేరుతో [illegible]) [illegible] అయితే, [illegible]



హైదరాబాదులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా మొన్న ప్రసంగించినప్పటి చిత్రం

వివిధుడు ఇంతవరకు సంస్కృతిని సరిగా అవగాహన చేసుకొని, సమగ్రంగా నిర్వచించలేదు.

భౌతికవాదులు

ఆధ్యాత్మిక దృష్టిగలవారు సంస్కృతికి, మతానికి అవినాభావ సంబంధం వున్నట్టు చెప్పగా, భౌతికవాదులు, ముఖ్యంగా కమ్యూనిస్టులైనవారు, కేవలం ఆర్థిక శక్తులే సంస్కృతిస్వరూపాన్ని నిర్ణయిస్తాయని చాటారు. వస్తువుల ఉత్పత్తి ఏ సాధనాలద్వారా జరుగుతున్నది? ఆ సాధనాలు ఎవరి స్వాధీనంలో వున్నాయి? వాటిని స్వాధీనపరచుకున్నవారు ఏ విధమైన సాంఘిక, రాజకీయ వ్యవస్థలను సంస్థాపిస్తున్నారు?—ఇట్టి ప్రశ్నల దృష్టినుంచి మాత్రమే సంస్కృతిని పరిశీలించాలని, దాన్ని నిర్ణయించాలని వారి వాదం. ఉత్పత్తి సాధనాలకు, పద్ధతులకు సంస్కృతి స్వరూపస్వభావాలపై విశేష ప్రభావం వున్నా తక్కిన ప్రభావాలు త్రోసివేయదగినవి కావు. అటవిక జాతుల ఆహార సేకరణ, లేదా ఆహారోత్పత్తి పద్ధతులు దాదాపు ఒకే విధమైనవి కావా? అయినా వారి సంస్కృతుల స్థాయిలో తేడాలు లేవా? ఇంతేకాక, ఆధునిక కాలంలో పారిశ్రామిక విప్లవం ఇంచుమించుగా సమాన స్థాయిలోనే కొనసాగిన బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, జర్మనీ, అమెరికా మొదలైన దేశాల సంస్కృతులలో కొన్ని ప్రధాన విభేదాలు లేవా?

పూర్వ సంస్కృతిని, లేదా సాంప్రదాయిక సంస్కృతిని బూర్జువా సంస్కృతిగా కమ్యూనిస్టులు నిరసించడమైనా సహేతుకం కాదు. లియొనార్డో బూర్జువా చిత్రకారుడు. షేక్స్పియర్ బూర్జువా నాటక కర్త, బాల్జాక్ బూర్జువా నవలాకారుడు. షుమన్ బూర్జువా కవి; బేతోవెన్ బూర్జువా వాగ్గేయకారుడు; హెగెల్ బూర్జువా దార్శనికుడు; గాంధీ బూర్జువా విప్లవకారుడు—ఇట్టి బూర్జువా ప్రముఖులు అందరు కేవలం బూర్జువా సంస్కృతినే ప్రోదిచేసినా రనగలమా? తాము ఏ వర్గానికి చెందినవారైనా, విశ్వమానవ దృష్టిని ప్రదర్శించడమే, విశ్వకళ్యాణాన్ని ఆకాంక్షించడమే వారి జీవితాలలోని వైశిష్ట్యం కాదా?

అయినా, 1848 నాటి తన కమ్యూనిస్టు మ్యానిఫెస్టోలో కమ్యూనిజం "ఆదికర్త" కార్ల్ మార్క్స్ బూర్జువా సంస్కృతి నిర్మాతలను విప్లవ శక్తులలో ఒకదాన్నిగా పేర్కొన్నాడు; మార్క్స్ పీఠం తనకు సంక్రమించినట్టు భావిస్తున్న మావో తన రాజ్యంలో ప్రేమానురాగాలను బూర్జువా దౌర్బల్యాలుగా ఖండిస్తున్నాడు; కుటుంబ విచ్ఛిత్తికై ప్రయత్నిస్తున్నాడు; వ్యష్టికి, సమష్టికి సమన్వయ సాధనకు మారుగా, సమష్టికి వ్యష్టిని బలిచేస్తున్నాడు. మావో దృష్టిలో ఏకైక సంస్కృతి పిపీలికల (చీమల) సంస్కృతే!

ఎలియెట్ భావాలు

సాంఘిక శాస్త్రవేత్తలు, మానవిక శాస్త్రవేత్తలు, ఇతర శాస్త్రవేత్తలు సంస్కృతిని గురించి చేసిన చర్చలనుకూడా క్లుప్తంగా పేర్కొనవచ్చునుగాని, సంస్కృతి నిర్వచనం అందువల్ల సులభం కాబోదు. అందువల్ల ఆ ప్రయత్నాన్ని చేయను. తక్కిన పెక్కుమందిలా మతంతోనే సంస్కృతికి ముడిపెట్టినా, ఇతర దృక్పథాలనుంచికూడా

సంస్కృతం, సంస్కృతి

"సంస్కృతం, సంస్కృతి" అనే శీర్షికకింద రెండవ వ్యాసంలో పూర్వార్థం గత ఆదివారం (27—6—65) సంచికలో ప్రచురితమైంది. ఇది ఉత్తరార్థం.

—రచయిత.

సంస్కృతి స్వరూప స్వభావాలను పరిశీలించడానికి యత్నించిన టి. ఎస్. ఎలియెట్ భావాలు మాత్రం కొంతవరకు తరచి చూడదగినవే; ఒక పుస్తకానికి పుస్తకాన్నే వ్రాసినా సంస్కృతికి తాను తిరుగులేని నిర్వచనాన్ని చెప్పలేదన్న అభిప్రాయంతోనే కావచ్చు తన రచనకు ఎలియెట్ "నోట్స్ టువర్డ్స్ ది డెఫినిషన్ ఆఫ్ కల్చర్" అనే పేరు పెట్టాడు.

నార్ల వెంకటేశ్వరరావు

"మతంతో ప్రసక్తి లేకుండా ఏ సంస్కృతి ఆవిర్భవించలేదు, అభివృద్ధి చెందలేదు. అయితే పరిశీలకుని దృక్పథాన్నిబట్టి, మతం నుంచి సంస్కృతి ప్రభవిస్తున్నట్టు కొందరికి తోచగా, సంస్కృతినుంచి మతం జనిస్తుందని మరికొందరికి తోచవచ్చు" అని తన పీఠికలోనే ఎలియెట్ ఉద్ఘాటిస్తాడు. మతం ముంతుకుపోయిన తర్వాత మానవుని వివిధ కార్యకలాపాలను వెనకి చేస్తే అది సంస్కృతి కాదని, ఆ కార్యకలాపాలన్నింటికీ ప్రాతిపదిక కావలసిన జీవిక విధానమని ఆయన నిర్వచిస్తాడు. కావాలని ప్రయత్నం చేసి దేనినైనా సాధించవచ్చుగాని, సంస్కృతిని సాధించలేమని ఆయన హెచ్చరిస్తాడు. ఎవరి ధర్మాన్ని వారు చిత్తశుద్ధితో, సామర్థ్య పూర్వకంగా కొనసాగించినప్పుడే తనంతట తానుగా సంస్కృతి వికసిస్తుందని ఆయన సూచిస్తాడు. చిత్రకారుడు తన కాన్వాస్‌పై, కవి తన టైప్‌రైటర్‌పై, ప్రతి ఉద్యోగి నీనాటికి ఆనాడు తన ముందున్న పరిష్కారాలకై సమస్యలపై దృష్టి పెట్టి ఎవరి పని ప్రకారం వారు, ఎవరి ప్రతిన ప్రకారం వారు తమతమ ధర్మాలను చక్కగా నిర్వర్తించినప్పుడు దాని సహజ ఫలితం సంస్కృతి వికాసమే కాగలదని ఆయన వాదిస్తాడు. ఆర్థిక, సాంఘిక, రాజకీయ వ్యవస్థల ప్రభావం సంస్కృతిపై పడుతుందని ఆయన గుర్తిస్తాడు. సంస్కృతికి పరిహద్దులు లేవని, వాటిని పెట్టడం తగదని ఆయన ఉద్బోధిస్తాడు. ఇట్టి విషయాలను మరి పెక్కింటినికూడా చెప్పి, మతానికి సంస్కృతి కేవలం ముకిళ వర్యాయ పదమన్న తీర్మానానికి ఎలియెట్ వస్తాడు. అయితే, ఆయన దృష్టిలో ఏ మతం వున్నదో, లేక, ఏ మతశాఖ వున్నదో ఆ సంగతిమాత్రం మనకు తెలియదు. క్రైస్తవమతంలో ఎలియెట్ అభిమానించిన కేథలిక్ శాఖ ఒక్కటే మతం కాదు. గంగానమ్మ, పోలేరమ్మ పూజలుకూడా మతం కిందికే వస్తాయి. అవి క్షుద్ర మతాలే కావచ్చు. అయినా, వాటిని అనుసరించేవారి దృష్టిలో అవి పరమ పవిత్ర మతాలే!

మహామహులైనవారే సంస్కృతిని స్పష్టంగా నిర్వచించలేకపోయినప్పుడు అది నాకు సాధ్యం కాగలదన్న అహంకారం నాకు లేదు. కాని, ప్రస్తుత చర్చ ముగించేముందు, నా దృష్టిలో సంస్కృతి స్వరూప స్వభావాలేవో నేను వివరించాలి. లేకపోతే, నా అభిప్రాయాలను బలపరచ [illegible] అవకాశం వుండదు.

ఒక నిర్వచనం

ఏది ఒక జాతి జీవితానికి విలువ నిస్తుందో, వైశిష్ట్యాన్ని కూర్చుతుందో అదే సంస్కృతి. ఇక్కడ "జీవితం" అంటే కేవలం దైహిక జీవితం కాదు; ఆముష్మిక జీవితమైనా కాదు; ఇట్టి విశేషణాలతో పరిమితంకాని బృహజ్జీవితం. అంతేకాదు, వ్యక్తులకు పరిమితంగాని, సమూహ జీవితం, సమష్టి జీవితం, జాతీయ జీవితం. ఆత్మ పరమాత్మలకు సంబంధించిన ఆధ్యాత్మిక విషయాలు వ్యక్తిగతమైనవి కాగా, సంస్కృతికి సంబంధం వ్యక్తులతో కాదు, సంఘంతోనూ, జాతితోనూ.

వ్యక్తి సముదాయమే సంఘం: సంఘ సామూహ్యమే జాతి. ఇవి కాదనరాని విషయాలే. ఒకే జాతికి చెందినవారైనప్పటికీ భిన్న వ్యాపకాలతో వేర్వేరు స్థాయిలకు చెందినవారి సంస్కృతులు ఒకే విధంగా వుండవనడంకూడా నిర్వివాద విషయం. ఉదాహరణకు, ఒక కవి సంస్కృతికి, ఒక కర్షకుని సంస్కృతికి తప్పక భేదం వుంటుంది. అయితే, పురోభివృద్ధి వికాసాలున్న సంఘంలో వారి సంస్కృతులలో కానవచ్చేది స్థాయీభేదం మాత్రమే: ఆ భేదం వారిద్దరిని వేరు చెయ్యలేదు; వారిద్దరు సమాన భాగస్వాములైన సంస్కృతికి వైవిధ్య మిస్తుంది.

జీవితంలో కొన్ని విధానాలు, లేదా, జాతిలో కొన్ని వర్గాలు పరిమితమైపోక సర్వవ్యాప్తమై విలసిల్లేదే సంస్కృతి కాబట్టి, అది కేవలం ఆ జాతి మత విశ్వాసాలలోనే కాక, దాని ఆర్థిక, సాంఘిక, రాజకీయ వ్యవస్థలలో, దాని ఆచార వ్యవహారాలలో, దాని సంగీత సాహిత్యాలలో, దాని చిత్ర, శిల్ప కళలలో, దాని క్రీడావినోదాలలో ప్రస్ఫుటమౌతూ వుంటుంది. కాని, వీటి నన్నింటిని కూడితే వచ్చేది మాత్రం సంస్కృతి కాదు. నోరు, ముక్కు, కన్నులు, చెవులు, కాళ్ళు, చేతులు మొదలైన అవయవాల సముదాయమే మానవ శరీరం. కాని, ఈ అంగాలన్నింటి నుంచి మానవుడు భిన్నమైనవాడే కాక, అతీతుడైనవాడు. ఇదే విధంగా ఒక జాతి మత విశ్వాసాలు, ధర్మశాస్త్రాలు, ఆచార వ్యవహారాలు, భాషా సాహిత్యాలు, చిత్ర, శిల్ప, నృత్య గానాది కళలు మొదలైనవాటి కంటె సంస్కృతి భిన్నమైనది, అధికమైనది!

నిత్యజీవితంలో సంస్కృతి

ఏవో కొన్ని పారమార్థిక విషయాలకు, ఆ పారమార్థిక విషయాలను వివరించే దేశ భాషకు సంస్కృతి పరిమితమని భ్రమపడేవారికి ఈ కింది హెచ్చరిక చేయాలి: పొద్దుపొడుస్తుండగా ఇంటిముందు మనం చల్లే కళ్ళాపి, గడపకు మనం వేసుకునే ముగ్గు, వంటి లకు మనం పూసుకునే పసుపు, ద్వారబంధాలకు మనం కట్టుకొనే బంతిపూల దండలు, ఇంటికి వచ్చిన చుట్టం కాళ్ళు కడుక్కోడానికి మనమిచ్చే నీళ్ళు, "దాహం కావాలా?" అని ఆయనకు మనం వేసే ప్రశ్న, ఆయనకు మనం వండిపెట్టే గారెలు, ఆ గారెలమధ్య మనం పెట్టే బెల్లం, భోజనమైన వెంటనే మనం వేసుకొనే తాంబూలం, ప్రతి పెద్ద పండుగకు తలంటుకుని మనం కట్టుకునే కొత్త బట్టలు, కట్టుకోడానికి ముందు వాటి అంచులకు మనం పెట్టే పసుపు చుక్క,—ఈ విధంగా నిత్య జీవితానికి సంబంధించిన ప్రతి చిన్న విషయంలో నుంచికూడా మన సంస్కృతి తొంగిచూస్తూనే వుంటుంది. వెళ్ళిపోతూ "వస్తా" అనడమేమిటి? దీపాన్ని ఆర్పివేస్తూ, దాన్ని "కొండ ఎక్కించా" మనడమేమిటి? తిండికి గింజలు లేకపోతే "తందులాలు నిండుకున్నా" యనడమేమిటి? ఇవి విడ్డూరమైన పలుకులైనా, మన సంస్కృతి వీటిని మన చేత పలికిస్తుంది.

సంస్కృతికోసం చూడవలసింది భాషను గాదు, భావను కాదు, అది భాషలో వుందని కాదు; కాని, భాషలోనే వుండదు; కేవలం శాస్త్ర గ్రంథాలలోనూ వుండదు. సామూదాయిక జీవిత వికాసానికి భాష ఒక వహనావసర మనడంలో—కాదు ఒక ప్రథమికావశ్యక మనడంలో—సందేహం లేదు. సామూదాయిక జీవితానికి ఒక రూప మిచ్చేదే, దానికి వైశిష్ట్యాన్ని కూర్చేది సంస్కృతి కాబట్టి, సంస్కృతి వికాసానికి భాష కూర్చే దోహదం విశేషమైందే; కాని పదులువే పైరు కావట్టు, భాషే సంస్కృతి కాదు. సంస్కృతికి ప్రాముఖ్యంతోపాటు ప్రత్యేకత కూర్చడం వరకే భాషా ప్రయోజనం.

సంస్కృతిని గురించి ఇంతకు మరింత వ్రాసినా, దాని స్వరూప స్వభావాలను, దాని ప్రతిభా ప్రాభవాలను వివరించలేము. అది అనిర్వచనీయమైన ఒక అనర్ఘ శక్తి; అశేష ప్రభావాల ముక్తాఫలం: ఒక జాతికే కాక, దానికి చెందిన ప్రతి వ్యక్తికి విశిష్టత్వ మిచ్చే ఒక దివ్య ప్రభా విశేషం.

న్యూయార్క్ నౌకాశ్రయంవద్ద వున్న "లిబర్టీ" (స్వాతంత్ర్యం) విగ్రహం సమీపంలో బాణ సంచా కాల్పులతో, మహోత్సాహంతో అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం జరగడం పరిపాటి

జులై 4: అమెరికా చరిత్రలో మరపురాని రోజు

అమెరికా దేశ స్వాతంత్ర్య సమరం 1775లో ప్రారంభమైంది. 1783 నాటికిగాని బ్రిటన్‌తో శాంతి సంధి కుదరలేదు. అయితే, 1776 లోనే జులై నాలుగవ తేదీనాడు అమెరికన్లు తమ తొలి స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొన్నారు. ఆ రోజున ఫిలడెల్ఫియా నగరంలో కాంటినెంటల్ కాంగ్రెస్ సమావేశం జరిగింది. "సమైక్యమైన ఈ కాలనీలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కలిగివుండటానికి, ఇది వాటి హక్కు" అని అనుమానాస్పదంగా ప్రకటించింది. నాటి ఆ స్వాతంత్ర్య ప్రకటననే ఒకసారి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ "స్వాతంత్ర్య చరిత్రలో ముఖ్యఘట్టం" అని వర్ణించారు. ఆ పత్రంపై అప్పటి అమెరికన్ నాయకులు జులై నాల్గవ తేదీన సంతకం చేసుకొన్నారు. అనాడే ఒక కొత్తదేశం అవతరించింది.

అమెరికాలో స్వాతంత్ర్య విప్లవం ప్రారంభమైనప్పుడు బ్రిటన్‌తో అన్ని సంబంధాలు తెగతెంపులు చేసుకోవడం జరుగుతుందని ఊహించిన అమెరికన్లు బహుకొద్దిమంది మాత్రమే వుండివుంటారు. కాని, 1776 నాటికి బ్రిటన్‌తో సమాధానం కుదిరే అవకాశాలు పూర్తిగా సన్నగిల్లిపోయాయి. స్వాతంత్ర్యకాంక్ష విప్లవ జ్వాలల రూపం దాల్చింది. బ్రిటిష్ రాజరికప్రభుత్వం తమ కష్టాలను ఆలకించి వాటిని తీరిస్తే బాగున్న ఆలోచన అమెరికన్లలో ఇక లేదు. కాంటినెంటల్ కాంగ్రెస్ థామస్ జెఫర్సన్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. అమెరికన్లు తిరుగుబాటు చేయడానికి గల కారణాలను వివరించే పత్రం తయారు చేయవలసిందిగా కాంగ్రెస్ ఆ కమిటీని కోరింది. అంతేగాదు, స్వాతంత్ర్య సంపాదన దీక్షను, విప్లవ ఆశయాలను కూడా పేరు పొందించాలి. స్వాతంత్ర్య ప్రకటన ముసాయిదాను వ్రాసేముందు థామస్ జెఫర్సన్ ఏ పుస్తకం చూడలేదు. ఏ కరపత్రం చదవలేదు. ప్రజల భావాలను, వారి విశ్వాసాలనే ఆయన పొందికగా, పటుతరంగా వ్రాసిపెట్టాడు.

స్వాతంత్ర్య ఘంటారావం

అందరు ఆమోదించుటవచ్చిన దానికి భిన్నంగా, జులై నాలుగవ తేదీనాడు ఒకే ఒక వ్యక్తి స్వాతంత్ర్యం ప్రకటనపై సంతకం చేశాడు. ఆయన పేరు జాన్‌హాన్‌కాక్. ఆ కాంగ్రెస్ మహా సభకు అధ్యక్షత వహించిన వ్యక్తి. ఆయన సంతకంతో అది అధికార పత్రం అయింది. ఈ నాటికీ వాషింగ్టన్‌లో ప్రదర్శించబడుతున్న చర్మంతో తయారు చేసిన ఈ ప్రకటన పత్రం ఆ మరునటి నెలలోగాని తయారు కాలేదు. జులై నాలుగవ ఫిలడెల్ఫియా స్వాతంత్ర్య మందిరంలో వున్న పెద్ద గంటను మ్రోగించి దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించుకొన్నారు. బ్రిటన్‌లో తయారైన ఈ కంచు గంట మీద "దేశం అంతటా ప్రజ అందరికి స్వాతంత్ర్యం ప్రకటించు" అనే బైబిల్ వాక్యం చెక్కి ఉన్నది.

స్వాతంత్ర్య ప్రకటనతో ఒక నూతన దేశం అవతరించింది. అంతేకాదు, వ్యక్తి స్వేచ్ఛకు మానవ సిద్ధాంతాన్ని ఆనాడు ప్రవచించడం జరిగింది. దానిలోని భావాలు అనేక దేశాలలో అమెరికా ఉద్యమంవల్ల ఆసక్తి కలిగించాయి. మూడేళ్ళనాడు జాన్ ఎఫ్. కెన్నడీ ఫిలడెల్ఫియా స్వాతంత్ర్య మందిరంలో మాట్లాడుతూ చెప్పినట్టు, ఇతర ఆశేషణ పత్రాలకు, ఈ పత్రానికి ఉన్న విశిష్టత ఏమిటంటే, "కాలనీలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాలుగల దేశంగా ప్రకటించుకోవాలన్న తిరుగులేని నిర్ణయం చేసుకొని ఆ లక్ష్యం కోసం తమ ధన, మాన, ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధపడడం."

ఈ జాతీయ స్వాతంత్ర్య పత్ర వినాదం ప్రపంచం ఎల్లెడలా మారుమ్రోగింది. ప్రతి వ్యక్తికి స్వేచ్ఛా గౌరవాలను గురించిన అందలి ప్రకటన, ప్రపంచానికి అమెరికా ఇచ్చిన అమరమైన కానుక. అది దానికి అత్యంత గర్వకారణ మైనట్టిది.

ఈ స్వాతంత్ర్య ప్రకటన ముసాయిదా రచనలో తోడ్పడిన జాన్ ఆడమ్స్, దీనిని కాంగ్రెస్ ఆమోదించగానే సంతోషంతో దీని ప్రాముఖ్యం గురించి భార్యకొక జాబు వ్రాశారు. "అందరు భగవంతుని గురించి ప్రార్థనలుచేస్తూ దీక్ష గైకొనవలసిన పత్రం. దేశం అంతటా ఉత్సవాలు, ఊరేగింపులు, షికారులతో, నృత్య, క్రీడలతో, ఘంటానాదాలతో, దీపారాధనలతో కోలాహలంగా అందరు దీనిని నేటినుంచి కలకాలం స్మరించుకోవాలి, పండుగ జరుపుకోవాలి," అన్నారు.

ఆయన చెప్పినట్టే చేస్తున్నారు ఏటేటా అమెరికన్ ప్రజలు. కాలం గడిచిన కొందీ ఈ ఉత్సవం అనురక్తి వారిలో హెచ్చుతున్నది.

పరవళ్లు తొక్కే నదులకు పగ్గాలు
-వరదల నివారణకు కేంద్రం చేస్తున్న కృషి



★
డాక్టర్
కె. ఎల్. రావు
కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి

వర్షాలు కురవ ప్రారంభమైంది. కొన్ని ప్రాంతాలలో అప్పుడే వర్షాలు వర్షాయికూడాను. మిగతా ప్రాంతాలలో కొద్ది రోజులలో వర్షాలు పడవచ్చు.

మాన్సూన్ వర్షాలకోసం ఎదురు చూస్తుండడం మనకు అలవాటు. వీటితో ఎండవేడిమికి దేశం చల్లబడుతుంది. మన ఆర్థిక వ్యవస్థకు అత్యవసరమైన జలం కూడా ఈ వర్షాల మూలంగా లభ్యపడుతుంది. అయితే, ఈ వర్షాలవలన అనేక నష్టాలు కలుగవచ్చు. తరచు యిలా జరుగుతున్నది కూడా. అతివృష్టివల్ల వరదలు వస్తాయి. వర్షాలు తక్కువగా వుంటే అనావృష్టి ఏర్పడి పంటలు ఎండిపోతాయి.

భారతదేశంలో వర్షపాతం ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా వుంటుంది. అస్సాంలో ఏడాదికి సుమారు 2 500 సెంటీమీటర్ల వర్షం పడుతుంది. ప్రపంచమంతటికి ఇక్కడే వర్షాధికం. పశ్చిమ భాగాన రాజస్థాన ఎడారి ప్రాంతంలో ఏడాదికి అయిదు సెంటీమీటర్ల వర్షం మాత్రం పడుతుంది.

దేశమంతటిలోను వర్షపాతం సగటున సుమారు 100 సెంటీమీటర్లు వుంటుంది. వర్షపాతం కూడా ప్రతి యేడు ఒకే విధంగా వుండదు. ఉదాహరణకు క్రిందటేడు ఢిల్లీలో 102 సెంటీమీటర్ల వర్షం పడింది, గత 80 సంవత్సరాలలో ఎప్పుడూ యింత ఎక్కువగా వర్షాలు పడలేదు. 1951 లో ఢిల్లీలో 20 సెంటీమీటర్లు మాత్రం వర్షం పడింది.

దేశంలో వర్షాలవలన సంవత్సరానికి 300 కోట్ల ఎకరా అడుగుల నీరు లభ్యమవుతుంది. దీనిలో నూటికి 46 వంతులు అంటే 135 కోట్ల ఎకరా అడుగుల నీరు నదులలో ప్రవహిస్తుంది. ఈ ప్రవాహాలను [illegible] ఈ జలసంపదను వినియోగించుకున్నట్లయితే దేశంలో ఇరిగేషన్ సౌకర్యాలను, విద్యుచ్ఛక్తి [illegible] సౌకర్యాలను పెంపొందించుకోవడానికి వీలౌతుంది. ఆ విధంగా [illegible] వినియోగించుకోకపోతే, ఆ నీటిప్రవాహాలు [illegible] ప్రాణాలకూ నష్టం కలుగుతుంది. [illegible] గించుకున్నట్టయితే, ఆ నీటితో 12 కోట్ల ఎకరాల భూమికి నీటి పారుదల సౌకర్యం కలిగించవచ్చు. 4 కోట్లకిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయవచ్చు.

ఈ దేశంలో సామాన్యంగా జులై నుంచి అక్టోబరు వరకు గల మధ్యకాలంలో నైఋతి ఋతుపవన వర్షాల వలన వరదలు వస్తుంటాయి. అయితే, ఈశాన్య ఋతుపవనాల వలన పెద్దగా వర్షాలు పడినట్టయితే, డిసెంబరు నెల వరకు, ఈ మధ్యకాలంలో వరద రావచ్చు. సామాన్యంగా జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలలలో దేశంలో వేర్వేరు ప్రాంతాలలో పెద్దగా వరదలు వస్తుంటాయి. ఈ కాలంలోనే అతి [illegible] ప్రాంతాలలో [illegible] కంగా నష్టం సంభవించకుండా చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవడం అవసరం.

గత పదేళ్ళ నుంచి మనం దేశంలో ఈ జటిల సమస్యను పరిష్కరించుకొనడానికి శాస్త్రీయ పద్ధతులలో, మనకున్న వనరుల పరిమితిలో తీవ్రంగా కృషిచేస్తున్నాము. ఆ ప్రాంతాలు వరదలకు లోను కాకుండా రక్షించే పనులకింద మనం ఎన్నో లక్షల రూపాయలు ఖర్చు చేశాము. సత్ఫలితాలను సాధించామకూడా.

దేశంలో వరదలనుంచి రక్షణపొందే కార్యకలాపాలను ఇంతకు పూర్వం రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తుండేవి. అయితే 1954 లో దేశంలో వేర్వేరు భాగాలలో బ్రహ్మాండంగా వరదలు వచ్చినప్పుడు భారత ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలోను, ప్రాంతీయ, జాతీయ స్థాయిలోను వరదలనుంచి రక్షణకు ప్రత్యేక సంస్థలను ఏర్పాటుచేసి ఈ సమస్యా పరిష్కారానికి జాతీయస్థాయిలో కృషిచేయ నారంభించింది. శాస్త్రీయ పద్ధతులలో పరిశీలనలు జరిపి వరదలను నివారించడానికి తీసుకోవలసిన చర్యలను రూపొందించడానికి ప్రయత్నించింది.

వరదల సమస్య అన్ని ప్రాంతాలలోను ఒకే విధంగా వుండదు. వరదల నివారణకు తగు చర్యలు తీసుకోవాలంటే, వీటన్నిటినీ జాగ్రత్తగా పరిశీలించడం అవసరం. వరదలకు లోను కాకుండా రక్షించడంలో మనం విజయం సాధించడానికి ఉదాహరణగా డిబ్రూఘర్‌ను చూపవచ్చు. ఈ ప్రదేశంలో బ్రహ్మపుత్రానది 15 కిలోమీటర్ల వెడల్పుంటుంది. దీనిని [illegible] ప్రవహిస్తుంటుంది. గట్టు కొట్టుకుపోతుంటుంది. 1954లో వచ్చిన బ్రహ్మాండమైన వరదలలో ఈ పట్టణం మునిగిపోయే ప్రమాదం ఏర్పడింది. ఎంతో కృషి చేసి ఈ పట్టణాన్ని రక్షించగలిగారు.

శోకనది - కోసి

బీహారులో "శోకనది" అని అందరు సామాన్యంగా పిలిచే కోసీనది వలన ఉత్పన్నమౌతున్న సమస్యకు పరిష్కారమార్గం చాలా కాలం లభించలేదు. కోసీనది బీహారులో [illegible] పుట్టుతుంది. సుమారు 90,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతం ఈ నది జలాలతో తడుస్తుంది. ఎవరెస్టు, కాంచనగంగ వంటి ఉన్నత హిమవత్ శిఖరాల మీదుగా ప్రవహించి, ఈ నది ఈ దేశంలో మైదాన ప్రాంతాలకు చేరుకుంటుంది. ఈ నదీ ప్రవాహంలో ఎంతో ఇసుక కొట్టుకొస్తుంది. ఈ నదీ ప్రవాహ మార్గం ఎప్పుడూ మారుతుంటుంది. నూరేళ్ళ క్రిందట ఈ నది మార్గం, ఈనాడు ఈ నదీ మార్గానికి తూర్పుగా సుమారు 120 కిలోమీటర్ల దూరంలో వుండేది. పదేళ్ళపాటు పరిశోధనలు జరిపి, ఈ నదీ ప్రవాహాన్ని అదుపులో పెట్టడానికి ఏ విధమైన చర్యలు తీసుకోవలసింది నిర్ణయించారు. ఈ నదికి ఇరుప్రక్కలా గట్టు పోయాలని, నదీప్రవాహ మార్గం మారకుండా వుండడానికి ఒక బ్యారేజీ నిర్మించాలని నిశ్చయించారు. నదికి రెండు ప్రక్కలా గట్టులు నిర్మించారు. దీనితో ఉత్తర బీహారులోని ప్రజల జీవితం పూర్తిగా మారిపోయింది. ఇదివరకు ఆ ప్రజలు భయంతో కంపించిపోతుండేవారు. అయితే, ఈరోజున వారికి ఆ భయం పోయింది. తాము భద్రంగా వున్నామన్న భావం వారిలో ఏర్పడింది. ఈ ప్రాంతంలో అనేక కర్మాగారాలు, రోడ్లు ఏర్పడుతున్నాయి. దినదినాభివృద్ధి చెందుతున్న భాగ్యలక్ష్మీకరకు చిహ్నాలివి.

దామోదర్ లోయ

దామోదర్ లోయ వరదల నివారణకు మనం చేసిన కృషికి మరొక ఉదాహరణ. ఇది ఈదేశంలో తూర్పు ప్రాంతంలో వుంది. దామోదర్ నదివలన బీహారు, బెంగాలు రాష్ట్రాలలో పారిశ్రామిక ప్రాంతాలకు విపరీత నష్టం కలుగుతున్నది. "దామోదర్ వాలీ కార్పొరేషన్" అన్న పేరుతో భారత ప్రభుత్వం ప్రత్యేక సంస్థ నొకదాన్ని నెలకొల్పింది. దామోదర్ నది, దాని ఉపనదులపైన రిజర్వాయర్లను అనేకం నిర్మించింది. దీని ఫలితంగా వరదలవల్ల నష్టం చాలా వరకు తగ్గింది.

(మిగతా 2 వ పేజీలో)

అభాణకం - కవితను ఆరాధించిన చేనేత పారిశ్రామికుని కమనీయ కావ్యం

భాషాసేవకై జీవిత సర్వస్వాన్ని అంకితం చేసి, అనేక ఉద్గ్రంథాలు రచించి లోకానికి ప్రసాదించిన సాహితీ సేవకుల జీవిత చరిత్ర లెన్నో కాలగర్భంలో కలిసి పోయినవి. వీరిలో భోజుని కాలంనాటి చేనేత పారిశ్రామికుడైన మహాకవి "కువిందు"డొకడు. ఇతడు "హే సాహసాంక కవయామి వయామి యామి" అన్నట్టు ప్రసిద్ధంగా చెప్పుకొనడం తప్ప ఇతని కావ్యాల గురించిగాని, జీవిత విశేషాల గురించిగాని మరేమీ మనకు తెలియవు. వెనుక "చేనేత" పత్రికలో కాలగర్భంలో విస్మృతి పథాన పడిపోయిన కవికులావతంసుడైన కువిందుని చరిత్ర మరల కళ్ళకు కట్టినట్టు చిత్రించి ఏ మహానుభావుడో "వేమ"నవ

రచన:
శ్రీ వంగర సత్యనారాయణ
శ్రీ మాదల్ల సీతారామయ్య

పేర ప్రకటించాడు. ఆ కథా భాగంగల శిధిల పత్ర మొకటి మాకు లభ్యమైనది. దానిని పునరుద్ధరించి, సాహితీలోకానికి అందించే లంపే మా యీ ప్రయత్నం. వారికి మా కృతజ్ఞతలు.

కువిందుడు తలెత్తక నగమాడిస్తుంటే ఆయన కుమార్తె "సుధీష" కండెం దీయ వచ్చింది. చక్కని ప్రజ్ఞకలది. తండ్రిని సమీపించి "తాత! నమస్తే" అన్నది. కువిందుడు తలెత్తి "శివాయ గురవేనమః కుమారీ! వత్యా తావ దతిధిరివ దృశ్యతే" అన్నాడు (పూజ్యుడగు శంకరునకు నమస్కారము. బిడ్డా! అతిథివలె కన్పించుచున్నారు చూడు" మని భావం.

తండ్రిమాట నమసరించి సుధీష ద్వారం వైపు నడచింది. ఆ వచ్చిన వ్యక్తి తమెవ్వరి అదేపనిగా చూస్తున్నాడు. సుధీష కాయనను చూసేసరికి ఏదో కవితాకళలు జ్ఞాపకాలా వస్తు వస్తున్నది. "నమస్తే! భగవన్" (పూజ్యుడా నమస్కారము) అని లోపల మగ్గమునేస్తున్న తండ్రివద్దకు ఆహ్వానిస్తుంది. ఆ వ్యక్తి లోనికి నడుస్తూ—

వ్యక్తి: "కాత్వం శుభే" (శుభురాలా నీ వెవ్వతెవు?)

సుధీష: "కువింద సుతేతి నజ్ఞాయతే" (కువిందుని బిడ్డనని తెలియదా?)

వ్యక్తి: "కన్య పరిగ్రహోవా:" (ఎవరికి భార్యవో?)

సుధీష: "కవేరానంద వధిక" (కవి అయిన ఆనందనుధికి) ఇదువురు వంటా సీస్తూ లోనికివస్తారు. కువిందు డావ్యక్తికి కొత్తతో పంతానిస్తాడు. ఆ వ్యక్తి నదీనమ ఠిలకిస్తూ, "కోయంసుధీ" అని నెమ్మదిగా ప్రశ్నిస్తాడు.

సుధీ: "తాతపాదాః" (తండ్రిగారు)

వ్యక్తి: "అహో! స్వి దవగమ్యతే" ఓహో! తెలియుచునే వున్నది.

కువిం: (సగౌరవంగా) "భగవన్ కిం నామానం తత్ర భవనమ వర్గ్యని" (పూజ్యుడా! నీపేరేమో తెలియ వచ్చునా?)

వ్యక్తి: "బాందిలో నామ వైదేశిక ఇతి జ్ఞేయం." (బాండిలుడను వైదేశికుడను)

కువిం: "జ్ఞాయతేహి భవాయః ప్రియ దర్శితవాన్ భవతు భావత్ కింనా మదభ్యాగమ కారణం?" (తెలియుచునే యున్నది నీవును చూడదగినవాడవు. పరే! నా కడకేతెంచిన కారణమేమి?)

సుధీ: అనత్యే భగవన్ అలమలమితి సంశయమేని" (చెప్పుము, పూజ్యుడా! సంశయించవలదు.

వ్యక్తి: "మనః సంశయమేవగాహతే" (మనమనందరి సంశయమే గ్రహించుదు మన్నదే:)

కువిం: "బాధం బ్రూహి వతావ దేతత్" (సరే: దీనిని చెప్పవేసేంటు.)

వ్యక్తి: "యదిస్యాత్ శృణు తతు నాయః కపయతివా!" (అట్లయిన వినుము నేయువాడు కివనెమల్లుతా?)

కువిం: (కమల చిడువవ్వు దొంకు) కనము. యామియయామి స్వామిన:"స్వామీ! కవన మల్లుదుము. వస్త్ర కల్లుదుము.

వ్యక్తి: "విరగాదత్ర సంశయః". (సంశయము తొలగిపోయినది.)

కువిం: "మహోదయః భోజన్యరాజధాన్యై, అబ్రత్యుమపి ... ఇవి భోజుని రాజధాని. అక్కడ పర్వత్రను భగ్యమగును చనమైనను వచనముగును.

వ్యక్తి: "సుమురరణవికణోవి" (కొంచె మైనను చక్కగా పలికితివి) (కణమయినను మేలు చేయును)

కువిం: "ధనాయతే" (ధనముగును.)

ఇంతలో వారి సమీపమునేమున్న కంచె కరలో పూరేపు కొతుక్ కొడుక్ అని కూయడం విని

వ్యక్తి: (సివ్వెరవడి సుధీవ నద్దేశించి) "బాలే కృణం తతోదత్త శ్రుతిః" (బాలా! ఆ ధ్వనిని విను)

సుధీ: (విశితంగా పరీక్షించి) "కోవాత్ర విశేషః" "కొఉరుక్ కొంక్ ఇత్యుత్ర, హితకుగమిత మగరి ప్రతి పవనం దీయతాం" ఏమాయట విశేషము "కొఉకుక్ కొదుక్" అని యీ పద్యము గిను వాడు రోగము లేనివాడు. నమితముగా దినువాడు రోగముగలవాడు అని సమాధానమిచ్చెను.

వ్యక్తి: "సుధీనేః అక్షర లక్షంప్రయచ్ఛామి, మాన్యధా సంభావయతు" (సుధీ! అక్షర లక్ష లిచ్చుచున్నాను వేడుగ దలపకుండుపుగాక!) అని సుధీకు చేతిలో రత్నాంగుళీయక ముంచి వెడలి పోబోవు-కువిందుడు, సుధీవ ఆశ్చర్య చకితులై ఒకరిమొగ మొకరు జూడుకొను చుడగా, కువిందునకేదో స్ఫురించి హఠాత్తుగా చేతులు జోడించి "మహారాజా! రాజనిదేశ! దాసోహమ"ని సాష్టాంగ పడ్డాడు. సుధీనకీ పన్నివేళ మొకటి స్వప్నముగా భాసించినది. ఆ మహా వ్యక్తి ఆమె దెస చూడనే వెడలిపోవుచుండెను. అరాజన్యుని ఛాయారేఖమాత్రము సాగిలి మ్రొక్కినది, ఆ ముని చూపుటచేతిలో అవ్యక్తి ఏవైపునకు మరలినది గోచరింపలేదు.

ఆ తరువాత ఆలోచింపగా ధారానగరంలో సంస్కృత భాషా పాండిత్యంలేని వాడుండరాదని భోజుని శపథం. అందుకై భోజుడిలా ప్రచ్ఛన్న వేషంతో ఇళ్లిల్లు గాలించేవాడు. అదే కువిందుని యింట నేడు జరిగిన తంతు.

ఈ విషయం బయట నూరవెళ్ళుతున్న కువిందుని అల్లుడైన "ఆనందనధి"కి తెలిసి గబగబావచ్చి సుధీకను కొనియాడిపించుకొన్నాడు కువిందుడేదో మగ్గం దగ్గర కూర్చొని ఆలోచిస్తున్నాడు.

"భోజప్రశస్తి"

సుధీవ ఆనందనధి ఏదో సుదువవడి ఒక మహా కావ్యాన్ని తలపెట్టినట్లు తోస్తున్నది నాటినుంచి నిద్రాహారములు రోసి తదేక దీక్షగా మగ్గముని కిరువైపుల కూర్చుండి పేటులను చిత్రీకరిస్తున్నారు. పేటె త్తినప్పుడల్లా ఒక కొత్త విషయాన్ని ప్రతిపాదిస్తుంది సుధీవ-సువను విందుకి ప్రపత్తే పట్టలేదు. "భోజ ప్రశస్తి" అనే మహాగ్రంథ రచనకు పూనుకున్నారు. ఈయన వ్రాయటం సుధీనా ఆనంద మణులు తదర్థాలను సమన్వయపరచి పేటులో చిత్రీకరించడం-కాలం జరిగిపోతున్నది. అప్పటి కెన్ని వసంతాలో గడచినవి.

సుధీకి ప్రాతం ఉదయాస్తమయాలొక్క గంటసేపు గ్రంథపఠనచేస్తుంది. ఆ అర్థాలను తండ్రి ద్వారా అవగాహన చేసుకుంటుంది తర్వాత కాలమంతా ప్రియునితో చేనేత చిత్రకళా పరిశ్రమలోనే నిమగ్నురాలై వుంటుంది.

కొన్నేళ్ల తరువాత ఈ మువ్వురే మహా కావ్యాన్ని తలపెట్టారో దాన్ని సాధించారు. కురకు సాహసించి మాసకావ్యాన్ని, అల్లుడు దాని అర్థాన్ని ప్రతిపాదించేటట్లు చిత్రించిన వస్త్రాన్ని పుచ్చుకొని భోజరాజ ఆస్థానానికి బయలుదేరారు. నడుస్తున్న వారిద్దరు శంకిస్తూనే వున్నారెందుకో.

అనాదీంద్ర వైభవాన్ని అనుకరిస్తున్న భోజుని ఆస్థానంలో గిర్గంథులవంటి కవి పుంగవులు ఉచితాసనసీనులై భోజరాజును పచరిస్తున్నారు. కవికులగురువైన కాళిదాసు శ్రీ వారి అర్థాసనాన్ని అలంకరించారు.

"బాణోచ్ఛిష్టం జగత్సర్వం" మన్న లోకోక్తి కంకితమైన పథాని భట్టబాణుడు ద్వారం వద్ద వుండి ఆగంతకులను అహ్వానిస్తూ వుంటాడు. ఇట్టి ఆత్రపతిమాన కేముషీ ధురంధరుడు ద్వార పరీక్షకుడుగా వుండగా అతని బారినుండి తప్పించుకొనిపోవడం సామాన్యమామరి!

మన కువిందుడు పరావతి బాణుని సమీపించి

కు: "మహోదయః అనుగృహ్యతాం" (మహామహా! అనుగ్రహించుపుగాక!) అన్నాడు.

బాణు: (ప్రక్కనున్న నప మిత్రుని వంక చూస్తూ) "కొన్వయమ్" (ఎవరో యీతడు?) పుష్పమిత్రుడు "మనవి చేసుకో"మని ఆనందనధికి సైగచేశాడు. ఆనందనధి కువిందుని చంకలోని గ్రంథంవైపు చూపుతూ-

ఆనం: "విద్వాన్ కువింద వరేణ్యః" (పండితుడైన కువింద కవి శ్రేష్ఠుడు) అని కావ్య ప్రక్కకు వర్దుతున్నాడు. బాణుడు కువిందుని ఆపాద మస్తకం పరీక్షించి-

బాణు: "కి మర్థమాగతోయం జడః" (నిర్లక్ష్యముగా) ఏల వచ్చెనీ మందుడు?

కువి: "భోజరాజ సందర్శనార్థమ్" (భోజ రాజును చూచుటకు.)

బాణు: (నవ్వి) "కిమేతత్ మహాగజాః పరాయన్తే మశకానాంతుకా గణనా" (ఏమిటి? మహాగజములే పారిపోవ దోమలకు లెక్కేమి!)

కువి: "గజో వ్యంధకతి. మశకో2వ్యం దశతి". (గజమీశకులను సేవించును (మోయును) దోమ ఇకపులను కుట్టును.)

బాణు: "అత ఏవమూగః" (అట్లయిన చేరరాదు)

కువి: "లోకో2యమ విశేషజ్ఞః" (ఈలోకము విశేషమెరుగదు)

బాణు: "శ్లోకం ఏకశ్రుణోతు" (ఆ లోకమే వినుగాక)

ఆనం: (చటు ఇస్తూ)"కింతుర్మః కవ్యకర్తృతే" ఏమి చేయుదుము. ఎవరికి చెప్ప వలెను?)

బాణు: "దైవన్య" (దైవమునకే) అని చెవని నిరుస్తారు.

తనకి స్వార్థజంతువులతో ప్రయోజనం లేదని కువిందుని పెదవులు అస్పష్టంగా గొణగగాని, హఠాత్తుగా వెనుకకు మరలాడు. ఆనందమణి విర్విద్యుతై "భాగ్యభగవతీ" (భగవతీ ఏమిగతి?) అని మామను అనుసరిస్తాడు. బాణుడు "దుర్గతి" అని ప్రత్యుత్తర మిచ్చి తన పంటలో తాను నిమగ్నుడైనాడు. ఆనందమణి రెండడుగులు ముందుకు నడిచి "మాతుః మాతుః సుధీనాపుమాయాతి ఏహి ఏహి" (మామా! మామా! సుధీక వచ్చు చున్నది. రమ్ము, రమ్ము) అని సుధీవవైపుకు మంలాడు. కువిందుడు మాత్రం నిశ్చేష్టుడై అచటనే నిలబడ్డాడు. ఆమె వివేకందకయే మొగసాలలో నిలబడి గంటకరుకు వడివడిగా నడచి గణగణవాయించింది. భోజుని కొలువు ఉలికిపడింది. అమ్మహారాజు పరావని మేడపైకెగి మొగసాల దిక్కుకు దృష్టి సారించాడు. అక్కడే సుధీన చేతులు జోడించి "నమస్తే మహారాజా! దీనాం దూనాం పరిపాలయ" (మహారాజా! దీనురాలను, వ్యధితురాలను, కాపుము) అని విన్నవించుకొన్నది.

భోజన కామెను చూడగనే అమె ఎవరో చెప్పిన గుర్తులు వచ్చింది. వెంటనే ప్రతీహారి ద్వారా సుధీనాదులను సభా భవనానికి రప్పించాడు.

మొగసాలలో నేర్పాటు చేయబడిన ఆ గంట ఒక్క శ్రీ, బాల, వృద్ధుల, బధిర, పగ్గులకే కట్టబడెను. అట్టివారిని రాజే స్వయముగా చూస్తారు. ఈ నియమాన్ని వ్యతిరేకించేవారు శిక్షార్హులు

బాణుని విభ్రాంతి

సుధీకవల్ల క్షణంలో జరిగిన యీ కథంతా బాణుని ఆశ్చర్యచకితుని చేసింది. తాను చేసిన అపచారం అయినే మనస్సును కలవర పెట్టసాగింది అయినా, పుష్పమిత్రునితో కలిసివెళ్ళి గోష్టిలో పాల్గొన్నారు. కువిందుకుల కవిరాజులకు అంజలి ఘటించి ఉచితాసనాసీనులైనారు.

సుధీన ఉత్సాహంతో తాము వచ్చిన పని తెలియజేసి. మహారాజా అనుమతితో ఏకపాత్రాభినయాన్ని ఆరంభించింది. ఆమె యేకపాత్రాభినయానికి తాత కువిందుడు కథకుడుగాను, ఆనందమణి వాచకుడుగాను అనుకూలమైనది. కాళిదాసాదులు విస్మితులై చూస్తున్నారు. కృత్యాది విషయమిది.

"భోజప్రశస్తి రాభాణకమ్
కర్తా కువింద మహాకవిః"
ఆదౌశబ్ద శక్తి ముపాస్మహే
శ్వశబ్దోఽస్తి శ్వబర్గోఽస్తి
యద్వ్య యీశక్తి రద్వయీ
తత్ జ్యోతిర్మయీం జగత
ప్రయీం వందే సనాతనీమ్.

భోజప్రశస్తి అనే అభాణకము. కర్త కువింద మహాకవి. మొదట శబ్దశక్తి పాసింతుము. ఒకట శబ్దమున్న నొకట వర్ణ ముండుము. శబ్దార్థ శక్తి యుక్తమై పున్నట్టి సనాతనము. తేజోమయము(నునగు) లోక త్రయమునకు నమస్కారము. వేదవిద్యకు అని వస్త్రముఖమున నేయబడింది.

భోజప్రశస్తి దాని అభాణకం యావత్తు ఆ వస్త్రంలో వున్నది.

శ్లోకానికిరు ప్రక్కలా తదర్థాలు బోధించే రేఖా చిత్రాలు చిత్రించబడినవి. ఆ యా ఋతు రూపాల కనుగుణంగా ఛాయా వర్ణము లద్దబడ్డున్నవి మొత్తం గ్రంథం అమూలాగ్రమీ వస్త్రంలో ఇముడ్చబడింది. తంతు రచనము ఏకపాత్రాభినయం, మధుర గీతాలాపం, ఈమూడు కలిసి నూత్న పద్ధతిలో ఒక రూపానికి వచ్చేసరికి దిగ్గజాలగుండె లదిరినవి. ఇట్టి మహత్కార్యము "నభూతో నభవిష్యతి" అని భోజుని నోటినుంచి అప్రయత్నంగా ఒక సుమధురవాణి వెలువడింది. భోజరాజ్య చక్రమిందులో అయ్యాన్రదేశ రూపవర్ణము లెక్కడ లేకపోయింది "అక్షరశః" కుమర్చ బడింది. వస్త్రాని కిరువైపులా నొకరికిగా చదువ నీజ వడు నీయపూర్వ వస్త్ర శిల్పానికి ముగ్ధులయ్యారు. నాటి సభముగిసింది.

ఆ మరునాడు మహాకవి కువిందునకు సన్మానసభ ఏర్పాటైనది. భట్టబాణున కిది పరాభవమైనది. వారికో నేమి ప్రచారము జరిగి సదో గాని నాటి సన్మాన సభలో కువిందుని గురించి ఒక్కరూ నొక్కడు ప్రశంసించినవారు న్నారా? పాపమాయన కవిమాను లెవ్వరు లేరాయె? ఈ విషయం కవితా వ్యాసకుడైన భోజునకు తెలియదంటారా? అంతా తెలుసు అయ్యానేమియయమున్నదో పాపమే! కాలవారి కేదో కావ మేర్పడనున్నది. లేకపోతే తగిన గుర్తింపు, రచవ లేమిటి చెప్పండి

ఏడెల్లయితేనేమి! కువిందు దాస్థాన కవుల పట్టికలో చేరినాడు. అయన అప్పటికే శతవృద్ధు, పర్వశక్తులు ధారవోసి వస్త్రకళా కౌశలాన్ని ... గౌరవాన్నికాపాడు కొనడానికై కృషించిన తన కావ్యప్రచారం చేసే వారెవరున్నారు. లోకం గుణాగుణాలను గమనిస్తుందా? అదృష్టంతోపాటు అందలుండ వలె. అవిలేనివాడు లేనివాడే.

కువిందుడు వృద్ధుడవడంచేత తరచుగా మదీసే రాజాస్థానానికి పోయిస్తుండేది. ఈమెకు ఆస్థానంలో స్థానంలేకుండా చేయాలని బాణుని పట్టుదల. ఇరుపేకు ఈ పట్టుదల బాగా పెరిగి పోయింది. కవులందరు ఒక నాడు విద్యావ సంతోత్సవంలో పాల్గొన్నారు. సమయం ఉదయ సంధ్య కావచ్చింది

(మిగతా 7 వ పేజీలో)

"పల్లెపడుచు"
చిత్రం: గోలి శేషయ్య, తెనాలి.

బెంగుళూర్‌లో సంజీవదేవ్ చిత్రకళా ప్రదర్శన

సంస్కృతి కేంద్రాలు తక్కువగా వున్న ఈ తరుణంలో ఆంధ్ర చిత్రకారుని చిత్రాలు బెంగుళూరులో భారతీయులచే స్థాపించబడిన ప్రపంచ సంస్కృతి కేంద్రంలో ప్రదర్శించడం సంతోషించదగ్గ విషయం.

ప్రదర్శన జూన్ 5, 6 తేదీలలో జరిగింది. లౌలికొ ప్రదర్శనకు శ్రీ జి. వెంకటాచలం అధ్యక్షతవహించారు. శ్రీ సంజీవదేవ్ "ప్రకృతి చిత్రాలు" అనే విషయంపై చెప్పిన మాటలు నాకు జ్ఞాపకం

"మోహన్"

వున్నవి వాటిని అందరు చదివి ఆనందింటారని నా వుద్దేశం.

శ్రీ సంజీవదేవ్ తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"దృష్టిని కల్పనా రూపంగా మార్చినపుడు కళ వెలువడుతుంది. భావం ప్రతిమగా మారుతుంది. మనసులో రూపం వ్యక్తమయ్యేలాగ మారుతుంది. రూపం లేనిదే రూపం అవుతుంది. అప్పుడే కళ జన్మిస్తుంది."

తైలవర్ణాలు పురుష వర్ణాలని, నీటి రంగులు స్త్రీ రంగులని పేరు.

లక్ష సంవత్సరాల ముందు శిలాకారుని జీవితం మనకు తెలియదు. ప్రాచీన శిలాయుగం, నవ్యశిలాయుగాల నాటి చిత్రకళ మనకు తెలుసు. ఆ కాలంలో లేళ్ళను బాణంలో గుచ్చినట్టు చిత్రాలు వున్నవి.

చిత్రణ మూడు విధాలు - చూసింది చూసినట్లు వేయడం, చూసినదానికి కల్పనారూప మివ్వడం, చిత్రకారుని ఊహ జగత్తులోని భావాలకు రూప కల్పన చేయడం.

ఎవరి అనుభవాలు ఇతరులకు తెలియదానివో, వారినే మర్మవాదులంటారు. నా చిత్రాలలో కొంతచూసినరూపం కొంత కల్పనా రూపం. ఈ రెండింటి సమ్మేళనకావనవస్తుంది. సూర్యోదయాలు - సంధ్యవేళలు. మంచు సంధ్యకాంతులలో కొండ శిఖరాల వెలుగునీడలలో మారే ఛాయలు-ఒక వాతావరణంలో చిత్రం రాను. ఊహా జగత్తునుంచి చిత్రించినకళ నైరూప్యకళ. ప్రకృతి నుంచి కాదు - శూన్యంనుంచి - ఊహలనుంచి వెలువడింది. నైరూప్యకళ అంటే క్రొత్తరూపాలు కొత్త రంగులు. నేను నైరూప్య చిత్రకారుడిని కాదు, వాటికి వ్యతిరేకిని కాదు.

కళలు, దృశ్యకళలు, శ్రవ్యకళలు, కవిత్వం కూడా దృశ్యం క్రిందకే వస్తుంది. మనం కంటితో చూస్తాము గనుక.

ప్రకృతి చిత్రకళ వెయ్యి సంవత్సరాలకు ముందుగానే చైనాలో వున్నది. మొదటి ప్రకృతిచిత్రకారుడు క్లాడ్ లొరెన్. చైనా చిత్రకారు లందరు కవులే-కవులందరు చిత్రకారులు-లిపికళలో కూడా గొప్పవారు. కవిత్వం చిత్రలేఖనం రెండు చిన్న ఉపనదులు-ఆత్మజలపాతంనుంచి ప్రవహించేవి.

ప్రకృతి చిత్రాలకు పేర్లు లేవని ప్రశ్నించవచ్చు. జపాన్ చిత్రకారుడు ఒకాకురాతేజా ఒకసారి "చిత్రాలు చూసేది కన్ను, వినవడానికి కంటికి నాలుక లేదు" అని చమత్కరించారు.

నాకు 1960 లో సిమ్లాట అక్కడ్రేక్ఫ కలిగింది. 20 సంవత్సరాలకు పూర్వం హిమాలయాలలో, కలూగోయలో శ్రీ నికోలస్ రోరిక్ ఇంట్లో వున్నాను. స్నేహితుడుగా అప్పుడు నాకు చిత్రకళ అంటే ఏమిటో తెలియదు చిన్న చిన్న వ్యాసాలు వ్రాస్తుండేవాడిని.

కళ అభావరూపం నుంచి వ్యక్తీకరించబడింది ప్రకృతికళ అనుకరణ కాదు. అందుకే కళ సృష్టి. ప్రకృతి చిత్రకళ స్థలవర్ణకకాదు ఛాయాచిత్రం కాదు.

ఇందులో ఇండియాకు రక్షణాపాయము విలపబడుతున్న హిమాలయ చిత్రములున్నాయి. అవి హిమాలయ చిత్రములను కొని చూసి ఆనందించండి. హిమాలయాల చిత్రాలని చూడకండి. మానవునిలో రస దృష్టి ఎంతో కావాలి. ఈ రసానందం యాంత్రిక యుగంలో మానవుని మానసిక ఆకలిని ఎంతో తీర్చగలదు.

శ్రీ సంజీవదేవ్ చిత్రాలు 70 వరకు ప్రదర్శనలో పెట్టబడినవి కొండలు కోయలు పూలచెట్లు, మంచు కర్దం వెలిగాక గాలికి ఒకవైపుకు పూగినలాడే చెట్లు, వసంతంలో ఎండిన ఆకులతో, ఎరుపు, పసుపు, తెలుపు, కలిసిన వర్ణంలో రంగులపూలు ఎంతో బాగున్నాయి. తెల్లని పూవు ఒకే రేఖతో అస్పష్టమైన, అందమైన ఆకశంలో అదృశ్యమయ్యే చిత్రం ఎందరినో ఆకర్షించింది.

సాయంత్రం - కల్లరి చెట్టవెనుక - సాంకులు, వెలుగును మంటలాగ కనుపించే చిత్రం చూసేవారికి తమ హృదయాలలో ఆ వెలుగు కాంతులు ప్రవేశించినట్టు ఒక్కక్షణం అందరూ ఆగిపోయారు.

రంగు బంపాలతో, నీలంరంగు కొమ్మలతో ఎర్రని పూల చిత్రం బాగుంది

ఉదయానే వచ్చిన మైదానాలలో ఆకాశంనూ ఒక యువకుడు నిలబడివున్న చిత్రం జపాన్ శైలిలో ఎంతో బాగున్నది.

చీకటి కొండలలో మాకమూల మంటలుండే హృదయాలకు మాచురూపం కావచ్చు నీని చిత్రాలలో రంగుకు రూపానికి సమాన ప్రాతినిధ్య మిచ్చినట్లున్నది.

పెత్తందారు

"ప్రత్యక్షసత్యం"

రాశిచక్రం

గ్రహస్థితి: వృషభంలో గురు, రాహువులు; మిథునంలో సూర్యుడు; కర్కాటకంలో బుధ, శుక్రులు; కన్యలో కుజుడు; వృశ్చికంలో కేతువు; కుంభంలో శని; చంద్రుడు సింహ, కన్య, తుల, వృశ్చికాలలో.

• • •

ఈ వారం మొదట్లో నూనె, నూనెగింజల ధరలు తగ్గునలలో ఉన్నట్లు కనబడునవి, వారాంతంలో కొద్దిగా పెరుగునవి.

• • •

చింతపండు ధర కొద్దిగా పెరుగుతుంది.

		గురు, రాహు	రవి
శని	రాశిచక్రం		బుధ, శుక్ర
	కేతు		కుజ

4-7-65 మొదలు 10-7-65 వరకు

మేషం: (అశ్విని, భరణి, కృత్తి 1 పా.)

సాధారణ జీవనమ్మం ప్రోత్సాహదాయకంగానే కనబడుతుంది. పెద్ద ఒడుదుడుకు లేవీ వుండవు ఏ సందర్భంలోను డబ్బుగురించిన కొరతవుండదు. ఈ సమయంలో మీరు గృహోపకరణాలమీద నగలు మొదలయిన అలంకారాలమీద ఎక్కువగా డబ్బు ఖర్చుపెట్టతారు. ఇప్పుడే స్థిరాస్తి కోసం కూడా పెద్దమొత్తంలో డబ్బు వ్యయం పరచివలెవస్తుంది. ఈ సమయంలో ఖర్చులకన్నటికి కావలసిన డబ్బు క్షేమంగా క్రమపడవలసిన అవసరం లేకుండానే సమకూరుతుంది. పిల్లల చదువు, సంతోషాల కోసం కూడా డబ్బు బాగా ఖర్చు అవుతుంది. అశ్వినీ నక్షత్రంవారికి ఉద్యోగంలో సంతోష పడదగిన మార్పు వస్తుంది. స్థానం మార్పు కూడా వస్తుంది. వీరికి కొత్త వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది భరణీ నక్షత్రం వారు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా వుండాలి. 7, 8 తేదీలలో బంధువులతో వివాదాలు, ప్రయాణాలు, దండగ ఖర్చులు.

వృషభం: (కృత్తిక 3 పా. రోహిణి, మృగశిర 1, 2పా.)

కాలం శుభప్రదంగా వుంటుంది. మీ ఆలోచనలు నిదానంగా తృప్తికరంగా కార్యరూపం పొందుతవి. అవసరమయిన సందర్భాలలో అధికారులు మొదలయిన వారి సహాయం బాగా లభిస్తుంది. మీరు పదిమందితో మంచి పేరు సంపాదించుకొంటారు. జీవితంలో స్థిమితం బాగా ఏర్పడుతుంది. ఆపుల సంతోషంకోసం కొన్ని ఆడంబరపు ఖర్చులు పెట్టవలసి వస్తుంది. అయితే మీరు డబ్బుకు గురించి చిక్కుపడడం జరగదు. ఇళ్ళు కట్టకొవడం. లేదా కొనడం. ఈ మాదిరి ఇంటి సంబంధమయిన సుఖం, సంతోషం పొందగలుగుతారు. కృత్తికా నక్షత్రంవారు పుణ్యకార్యాలు నిర్వహిస్తారు. వ్యాపార మార్గాలలో వీరికి ఈవారం అనుకూలంగా వుంటుంది. ఈ విషయంలో ధన సహాయం. మనిషుల సహాయం తగినంత అమరుతవి. రోహిణీ నక్షత్రంవారున్ను కృత్తికా ఎక్కువ లాభం పొందుతారు. 4, 5, 6 తేదీలలో సంఘంలో గౌరవ మర్యాదలు; విద్యావ్యాసంగాలలో అనుకూలత.

మిథునం: (మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

కుటుంబంలో శుభ సంతోష సంఘటనలు ఎంతో తృప్తికరంగా జరుగుతవి. కుటుంబంలోని అందరు ఎంతో సంతోషంగా ఉంటారు. ఆప్తులు, బంధువులలో కొందరు ప్రోత్సహించి మీ చేత విలువగల వస్తువులు, ఆస్తి మొదలయినవి కొనిపిస్తారు. లౌకిక విషయాలలో చాలా అనుకూలంగా ఉంటుంది. మంచి సంభాషణాలు దొరకుతాయి. మీ విషయంలో మీకన్నా వారు ఎక్కువ జాగ్రత్తగా మెలగుతారు. ఈ వారం మీరు మీ ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. అతిశయ ఆహార విహారాలు వ్యత్యాసాలవల్ల ఉపద్రవాలు ఏర్పడుతవి. మృగశిరా నక్షత్రంవారికి లాటరీ వంటి వాటివల్ల అనుకూలత ఉంటుంది. వృత్తిలో లాభదాయకంగా ఉంటుంది. ఆర్ద్రా నక్షత్రంవారికి ఈ వారం ధన వ్యయం ఎక్కువ. దూరపు ప్రయాణాలు చేస్తారు పునర్వసు నక్షత్రంవారు కొద్ది వ్యవహారాలలో అనుకూలత చూస్తారు. 7, 8 తేదీలలో గాయాలు, వివాదాలు, ధనాదాయం.

కర్కాటకం: (పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష.)

ఈ వారం లౌకిక వ్యవహారాలు చాలా సౌమ్యంగా పరిష్కారం అవుతవి. ఈ సందర్భంలో దూరంలోవున్న ఆప్తులుకూడా మీకు సహాయం చేస్తారు. చాలారోజులనుంచి ఇతరుల చేతులలో దూరదేశాలలో చిక్కుకొని పోయి ఉన్నడబ్బు, వస్తువులు మొదలయినవి ఈ సమయంలో మీ చేతికి వస్తవి. మీరు మీ సన్నిహిత ఆప్తులకు కలుగుతూవున్న ఇబ్బందులను నివారించగలుగుతారు. నౌకర్లు వాహనాలు మొదలయిన హంగులు పెరుగుతవి. పుష్యమీ నక్షత్రం వారికి శుభకార్యాల ప్రయత్నాలలో అనుకూలత కలుగుతుంది అధికారుల ఆదరం, సహాయం లభిస్తవి. స్థిరాస్తి సంపాదించుతారు. వారం మొదటి భాగంలో లాభకరమయిన ప్రయాణాలుచేస్తారు. ఆశ్లేషా నక్షత్రంవారికి విరోధులవల్ల ఉపద్రవాలు తలయెత్తుతవి. కాని, సహనంతో ఆ చిక్కులను తొలగొట్టుకొంటారు. వృత్తిలో అనుకూలత కలుగుతుంది. 4, 5, 6 తేదీలలో విజయం, లాభం, గౌరవం.

సింహం: (మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఖర్చులు పెరుగుతవి. కొందరు మిమ్మల్ను మొగమోట పెట్టి పెద్ద బాధ్యతలుగల కార్యకలాపాలలో దిగి ఇబ్బందిపెడతారు. ఎటువంటి అవసర సమయంలోను సహాయ పడరు. మనస్పర్థలు, మీ కష్టసుఖాలలో భాగంపంచుకునే ఆప్తులు ఒకరిద్దరున్నా వారు ఈ సమయంలో మీకు అందుబాటులో వుండరు. వ్యాపారాలలో కొంత అభివృద్ధి కనబడుతుంది. కాని, సుఖం ఉండదు మీతో అనుకూలంగా వ్యవహరించవలసిన వ్యక్తులు వృత్తి, వ్యాపారాలలో ఇప్పుడు వ్యతిరేకంగా వ్యవహరిస్తారు. మఖా నక్షత్రంవారు స్థిరాస్తి కొంటారు. శుభకార్యాల సమస్యలను సవ్యంగా పరిష్కరించుకొనగలుగుతారు. ఉద్యోగంలో లోగడకన్నా మెరుగుగా ఉంటుంది. పుబ్బా నక్షత్రంవారికి ధనానుకూలత యెక్కువ. విలువగల వస్తువులు, వస్త్రాలు మొదలయినవి సమకూర్చుకొంటారు. 9, 10 తేదీలలో వస్త్రవాహనం. వృత్తిలో పురోభివృద్ధి; ప్రయాణాలు

కన్య: (ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.)

గత వారంకన్నా ఈ వారం కొంత బాగుంటుంది. ఉద్యోగంలో స్థానం మార్పులు వచ్చే అవకాశాలున్నవి. ఈ మార్పుల వల్ల మీరు చాలారోజుల నుంచి అనుభవిస్తూవున్న అశాంతిలో నుంచి బయటపడడం జరుగుతుంది అంతేకాదు, మీకు డబ్బు విషయంలో కూడా అనుకూలత కలుగుతుంది. ఖర్చులు తగ్గి ఆదాయం కనబడే అవకాశాలున్నవి. లోతుపాతులు తెలుసుకోకుండా, ప్రతివారిని నిగ్రహించడం, భరోసా ఇవ్వడం యుక్తంకాదు. ఉత్తరా నక్షత్రంవారు పదిమంది అభిమానం సంపాదించుకొంటారు. వీరికి స్వజనంవల్ల సహాయం జరుగుతుంది. హస్తా నక్షత్రంవారు, ఒకే విషయాన్ని గురించి పదే పదే తర్కవితర్కాలు చేస్తూ ఒక నిర్ణయానికిరాలేక కార్యసిద్ధి అవకాశాలను జారవిడచు కొంటారు. మీరు జాగ్రత్తగా ఉండవలసిన అవసరం. చిత్తానక్షత్రం వారు వృత్తి విషయంలో లాభం పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోవాలి. 5, 6, 7 తేదీలలో స్వల్పలాభం, శరీర అసౌఖ్యం, వినోదయాత్రలు.

తుల: (చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

శత్రు వాతావరణం ఎక్కువగా కనబడుతుంది. మీరు ఏ తప్పు చేయకపోయినా, స్వజనంలో కొందరు మీ మీద నేరాలు వెదకుతూ ఉంటారు. ముఖ్యంగా డబ్బువిషయంలో ఇబ్బంది కలిగించవలెనని కూడా చూస్తూ ఉంటారు. అయినప్పటికి శుభగ్రహానుకూలత ఎక్కువగా ఉండడం వల్ల మీకు ఏ ఇబ్బందీరాదు. అప్పుడప్పుడు చిన్నచిన్న దండగ ఖర్చులు తటస్థపడుతూవుంటవి. వృత్తి, ఉద్యోగాలలో ఈ వారం అనుకూల పరిస్థితులు ఏర్పడుతవి. వాటిని భంగపరచడానికి కొందరు ప్రయత్నిస్తారు గాని, ఆ ప్రయత్నాలు నెరవేరవు. చిత్రానక్షత్రం వారికి ఈ వారం విద్యా విషయాలలో, కొద్ది వ్యవహారాలలోను అనుకూలంగా వుంటుంది. స్వాతీ నక్షత్రం వారు చేస్తూ వున్న స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలు సఫలం అవుతవి విశాఖ నక్షత్రంవారు శుభ, పుణ్యకార్యాలు నెరవేర్చగలుగుతారు. 7, 8 తేదీలలో వినుతుల, విజయ వార్తలు, గాయాలు.

వృశ్చికం: (విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ.)

అశాంతి ఎక్కువ. స్థిరాస్తిమీద ఈవారం విశేషంగా డబ్బు ఖర్చుపెట్టడం జరుగుతుంది అయితే, పనులు నెరవేరడంలో అనేక రకాలయిన చిక్కులు ఎదురౌతవి. వ్యవహారాల చిక్కులు కొన్ని సహాయం చేయవలసిన వ్యక్తులవల్ల ఏర్పడే చిక్కులు కొన్ని ఉద్యోగంలో తాత్కాలికంగా స్థాన చలనంవస్తుంది. ఈ మార్పువల్ల డబ్బు ఖర్చుఅవుతుంది అయితే సంతోషదాయకంగా ఉంటుంది ఈ సమయంలోనే చిరకాలంగా ఆలోచిస్తూ ఉన్న పిల్లల శుభకార్యాల ప్రయత్నాలు అనుకూల ధోరణికి వస్తవి. కోర్టు కచేరీలలోని వ్యవహారాలు పరిష్కార ధోరణికి వస్తూఉండగా, తిరిగి కొత్త మెలికలు తలయెత్తుతవి. బంధువర్గంలోని వారికిల్ల శ్రమ ఏర్పడుతుంది అనూరాధ నక్షత్రం వారు కొత్త స్నేహితులను సంపాదించుకొంటారు. జ్యేష్ఠా నక్షత్రం వారు గౌరవాధికారాలకోసం ధనం వ్యయం చేస్తారు. 8, 9, 10 తేదీలలో త్రిప్పటలు, వింతలు; స్వపాణువల్ల బాధలు.

ధనుస్సు: (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

మీరు మంచి అలవాటు చేయవచ్చు మీరు ధర్మ బద్ధంగా నడవడానికి దీక్షపూని ఉండవచ్చు మీరు డబ్బు ఖర్చు విషయంలో కూడా ఉదారంగా ధారాళంగా ఉండవచ్చు మీ స్వజనంలోని వారే మీతో సహకరించక వ్యతిరేకించడంవల్ల నిరుత్సాహపరచడంవల్ల మీరు నిర్లయించుకొన్న ధోరణిలో పనులు జరగవు మీకు నమ్మకం కలిగితే సంతోషిద్దామనుకొన్నా గూడ శత్రువుల పైకి అనుకూలంగా ఎంతో అనుకూలంగా కనబడుతూ, దల్లగా చిక్కుదారులలోకి లాగడానికి పన్నాగాలు పన్నుతారు. మీరు హుషారుగా ఉండడం అవసరం. మూలా నక్షత్రం వారికి వృత్తి వ్యాపారాలలో శ్రమ ఎక్కువగా ఉంటుంది. అయితే లాభం ఉంటుంది వ్యవహార రంగంలో అనుకూలత తక్కువ. పూర్వాషాఢా నక్షత్రంవారికి ఉద్యోగంలో వృద్ధికి అవకాశం కనబడుతుంది. ఉత్సాహ ప్రయాణాలు సాగుతవి. 5, 6 తేదీలలో సాటివారిలో గౌరవ మర్యాదలు మిత్రుల వల్ల సహాయం.

మకరం: (ఉ.ఆషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2పా.)

ఉద్యోగ, వృత్తి వృద్ధి, మార్పు మొదలయిన ప్రయత్నాలలో యదేచ్ఛగా వ్యవహరించడానికి ఇది సమయంకాదు. ఇన్నాళ్ళు మిమ్మల్ను లేపి, వీరాంగంవేసి, ఉత్సాహపరచినవారు ఈ సమయంలో ఏ మూల ఉన్నదీ అంతుకనబడరు. పైపెచ్చు వారిలో కొందరు మిమ్మల్ను చులకనచేసి మాట్లాడవచ్చు. విలువగల వస్తువులు, ఆస్తిమీద ధారాళంగా డబ్బు ఖర్చుపెడతారు. పిల్లల విద్య, ఆరోగ్యం మొదలయిన వాటిమీద కూడా ఈవారం డబ్బు ఖర్చుపెట్టడం జరుగుతుంది డబ్బును గురించి ఇబ్బంది పడరు. దైవోపాసనకు పక్కాఢీసానికి ఈ వారం అనుకూలంగా వుంటుంది. ఉత్తరాషాఢ నక్షత్రంవారు ఈ వారం మొదటిభాగంలో లాభకరమైన దూరపు ప్రయాణాలు చేస్తారు. శ్రవణానక్షత్రంవారు చేసే శుభకార్య ప్రయత్నాలు అందివస్తవి. ధనిష్ఠా నక్షత్రంవారికి వ్యవహార రంగంలో విజయంకలుగుతుంది. 9, 10 తేదీలలో పుణ్యకార్యాలు ఆరోగ్యం, ధనాగమం.

కుంభం: (ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.)

ఈవారం చాలా ప్రోత్సాహదాయకంగా ఉంటుంది. చాలా రోజులనుంచి పరిష్కారం కాకుండా ఉన్న వ్యవహారాలు ఈవారం పరిష్కారం అయ్యే అవకాశాలు ఏర్పడుతవి పెద్ద హోదాలలో వున్నవారు అన్నివిధాలా సహాయం చేస్తారు. మీరు దూరపు ప్రయాణాలు చేస్తారు. శుభకార్యాల విషయంలో అనుకూలత కనబడుతుంది. వినోద, విలాస వస్తువులమీద విశేషంగా డబ్బు ఖర్చుపెడతారు. విద్యావ్యాసంగాలలో మీకృషికి తగిన ఫలితం కనబడుతుంది. ధనిష్ఠా నక్షత్రంవారికి. శతభిష నక్షత్రంవారికి డబ్బు విషయంలో ఎక్కువ సంతృప్తికరంగా ఉంటుంది. వృత్తి రీత్యా ఇతరుల చేతిలో చిక్కుకొని రాదేమో నన్న భయానికి దారితీసిన పెద్దమొత్తాలు ఈవారం చాలా వరకు చేతికివస్తవి. పూర్వాభాద్రా నక్షత్రంవారు ఉద్యోగంలో వృద్ధి. స్థిరత్వం సాధించుకొంటారు. కుటుంబంలో ప్రశాంతత ఏర్పడుతుంది 7, 8 తేదీలలో బంధు, మిత్ర సమావేశం; సంతోష ప్రసంగాలు; పరోపకారం.

మీనం: (పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.)

ఋణాలను, ఇళ్ళను సంబంధించిన చిక్కు సమస్యలు పరిష్కారం అవుతవి. చాలా రోజుల నుంచి ప్రయత్నిస్తూ ఉన్న శుభకార్యాలు ఈ సమయంలో ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. ఈ వారం మొదటి భాగంలో బంధువుల రాకపోకలెక్కువ. విద్యాభివృద్ధి ప్రయత్నాలు సఫలం అవుతవి ఈ సందర్భంలో మీకు బాగా సహాయం చేయగల యోగ్యులు దొరకుతారు. వారం చివర రోజులలో ధర్మ, పరోపకార కార్యాలను గురించి దూరపు ప్రయాణాలు చేస్తారు. మీ విద్యా చాతుర్యాలతో ఎంతటివారిని రంజింపజేస్తారు. ఉత్తరాభాద్ర నక్షత్రం వారు వ్యాపార ప్రయత్నాలలో తమ ఆశలకు కార్యరూపం సాధించుకొనగలుగుతారు. రేవతీ నక్షత్రం వారు కొత్త వ్యాపార ప్రయత్నాలలో తగినంత లాభం పొందలేరు. ఈ నక్షత్రం వారు ఉద్యోగమార్గంలో పైకి రాగలుగుతారు. 8, 9, 10 తేదీలలో వినోదవాహనాలవల్ల ఉపద్రవాలు; దండగ ఖర్చులు.

పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147.11.డి, బాలాజీనగర్, హైదరాబాదు-14.

గ్రంథావలోకనం

"కవికోకిల" జీవితం

శ్రీవర గంగా హరిత తటంబున
జింతాపట తరు మూలమునన్
ఏల యధోముఖివై గడతెంచెద
విన్విరి యౌవన నిశలన్?

ఆవలిగట్టున వ్వన్ను పురంబున
వవ్యయనిర్వృతి వనులన్
డోలా ఖేలన రతులౌ ప్రియుని గ
రుంగడు భావన వల్చెదవో?

1923లో ఒక నాటి సాయంత్రము రాజమహేంద్రవరములోని గౌతమీ గ్రంథాలయ లో కూర్చున్నాము మా బావ కృష్ణారావు, నేనూ అప్పుడే వచ్చిన "శారద" పంచికలోని దువ్వూరి రామిరెడ్డి రచించిన "బావ్య దౌత్యము" అనే ఖండ కావ్యాన్ని నాకు చదివి

శ్రీ అచంట
జానకిరామ్

వినిపిస్తున్నాడు మా బావ ఎంతో ఉత్సాహంతోనూ, ఎంతో అనుభవిస్తూనూ ఇలా:

నీ వయసెల్ల హృదీశుని చింతన
నిర్మల ధూపము వగిదిన్
గాలెడి వలా, రేయింబవళుల
గంధము జిమ్ముచు వల్లడలన్...
...హా! విధివశ్యత జేడరు రవ్వలి
యంబరమంలితటంబున్;
బాలతపస్విని! యెవు దేవేశనా
వల్లరు దొవగురు దర్శనమున్;
శ్రావణ నీరదమాలిక లిడుపురి
కయ్యాడోలికలై యుగన్!

ఈ కవిత యందలి భావన సరికొత్త రీతుల సాగినదనీ వట్టి ఊహాకవిత్వమేగాక ఎంతో ఎంతో అనుభవవంతమైనదనీ ఇందు ఇమిడి ఉన్నదనీ వివరించారు కృష్ణారావు. "తిరిగి ఈనాటికి తెలుగు సాహిత్య ఉద్యానవనంలో వసంతోదయమైనది. ఈ వసంతాన్ని ప్రకటించే కోకిలవంటివాడు దువ్వూరి రామిరెడ్డి" అన్నాడు మా బావ.

చిత్రం! నాకు దువ్వూరి రామిరెడ్డిని గురించి మొట్టమొదటగా పరిచయం చేసింది తెలుగు మనిషికాదు. ఆంగిలేయుడు: పూజ్యులైన డాక్టర్ జేమ్స్ హెచ్. కజిన్స్: అదయార్‌లో మా కాలేజీ ప్రిన్సిపాల్. ఆ రోజుల్లోనే ఆయన నాకు ఒక పుస్తకమిస్తూ "ఇది మీ తెలుగు కవి కుమారుడు రచించినది. తన తెలుగు పద్యాలను కొన్నిటిని తానే అనువదించి వ్రాసినది.చదువు:బాగుంటుంది రచన'' అన్నారు. ఆ పుస్తకం పేరు: The Voice of The Reed.

కజిన్స్ మహాశయుడు రామిరెడ్డి కవితలో చూపిన శ్రద్ధను తమ పుస్తకంలో చక్కగా వివరించారు శ్రీ కె. వి. రమణారెడ్డి. భాషాంతరీకరణా, భారతీయుల తమ మాతృభాషలు ఇతరుల ఇంగ్లీష్‌లో రచించడమూ కజిన్స్‌కు ఏమాత్రమూ గిట్టదు. కాని రామిరెడ్డి ఇంగ్లీషు పద్యరచన మాత్రము ఆయనకు చాలా అక్షాంచినది. భారతీయ నవకవిగా రామిరెడ్డిని గురించి మనదేశంలో అనేక చోట్లనేగాక, ఇంగ్లండ్, ఐర్లెండ్ వంటి విదేశములలో కూడా కజిన్స్ ప్రశంసిస్తూ ఉపన్యసించారు. ఒక చిత్రమైనగాథ: కజిన్స్ ఇంగ్లండ్ నుండి మనదేశానికి తిరిగి వస్తూన్నప్పుడు ఈజిప్టులో అగి శైరోకు సమీపానవున్న పిరమిడ్స్‌ను తిలకిస్తూండగా వారికి తారసిల్లిన ఒకానొక అమెరికన్ ఆయనతో అన్నాడట: మీ లండన్ ఉపన్యాసంలో మీరు ఒక భారతీయ కవిని గురించి ప్రశంసించారు. అతను రచించిన పుస్తకం ప్రతి ఒకటి నాకియ్యగలరా?"— అని!

దువ్వూరి రామిరెడ్డి కవితను గురించి కజిన్స్ చెప్పిన మాటలు ఇవి:

"The thrilling crystalline beauty that comes from the expression of the heart, when it is shaped by a mind working freely through its own tradition and speech"

ఈ పుస్తకము ఒక సాధారణ గ్రంథము కాదు. కవి ఎంతో జాగ్రత్తగా వ్రాసి ఉంచిన డైరీలను మిక్కిలి శ్రద్ధతో చదివి, ఆయనతో ఏమాత్రము పరిచయమున్నవారితోనూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి, కొందరిని ముఖాముఖి కలుసుకుని, రామిరెడ్డిని గురించిన ప్రస్తావన ఉన్న ప్రతి పత్రికా ప్రతి పుస్తకమూ శ్రద్ధతో చదివి, సాహిత్య లక్ష్య లక్షణాలను వివరించే తెలుగు, ఇంగ్లీష్ గ్రంథాలు అనేకములను పరిశీలించి వ్రాసిన ఉద్గ్రంథము ఇది. దువ్వూరి రామిరెడ్డి బహుముఖ ప్రతిభ మొదటిసారిగా ప్రస్ఫుటముగా ప్రతిబింబింపజేసే మేలురకపు నిలువుటద్దము ఈ కవి జీవిత చరిత్ర.

ఆ నాటి వాతావరణంలో ఏ మాత్రము దేశభక్తి గల కవీ స్వాతంత్ర్యోద్యమానికి దూరంగా ఉండడానికి వీలుండేది కాదు. ఆ ప్రభావము రామిరెడ్డిపైన ప్రసరించినయినంతాన్ని శ్రీ రమణారెడ్డి ఈ విధంగా వర్ణిస్తారు చక్కని శైలితో:

"దువ్వూరి రామిరెడ్డి కూడా ఈ సుడిగుండంలో చిక్కుకొనక తప్పలేదు. ఆయన అభిమానాల షట్ల, ఆవేశాల గుట్ట. ఇరుకు ఇరుకు మెట్లుమీదుగా విశాల సౌధోపరితలం చేరేటట్లు ఈ అభిమానాలు ఆయనలో దొంతరలుగా కట్టాయి. చేయి చేయి కలిపిన చెలికత్తెలాగున, ఒకే పూవులోని వేర్వేరు రేకుల్లాగున ఇవి రామిరెడ్డి మనస్సులో ఒద్దికగా చోటు చేసుకొని సహజీవనం చేశాయి. వీటన్నిటికి నడుమ ఒక సామరస్యాన్ని కూడా శాశ్వతంగా ఆయన సాధించగలిగాడు."

శ్రీ రమణారెడ్డి రచన కొన్ని చోట్ల ప్రఖ్యాత రచయిత ఎమిల్ ఆర్‌విగ్ రచనను జ్ఞాపకం చేస్తుంది ముఖ్యంగా, గత చరిత్ర నేడు మా కన్నుల యెదుట జరుగుతూన్నట్లు ఎర్తి నే దావెంలో. ఒకచోట, రామిరెడ్డి జీ తచ వస్తను గురించి వ్రానే సందర్భంలో రమణారెడ్డి రచన ఈ విధంగా సాగుతుంది:

"తన మాటలన్నీ తనకే ఎదురు తిరుగుతున్నాయి...నీకు విందిన కళ్ళతో ఆయన వారివద్ద తన దుర్భరజీవితం గురించి మొర్రపెట్టుకుంటున్నాడు...పనిచేయవద్దంటే ఎట్లా? ప శే: జీ ఎమే దావు...బి. ఎన్. రెడ్డిగారి నెల్లూరిలో వుంటే అక్కడికి వెళ్ళి గద్దన స్వరంతో బాధను ప్రకటించుకొంటున్నారు మరొకరితో మరొకరితో పదేపదే అదే అంటున్నాడు. ఈ జీవిత సాయంత్రంలో వెనుకుంటూవచ్చింది. ఎప్పుడో మధ్యాహ్నకాలాన రావలసిన శ్రీమతి కాంతారావు అనే సుప్రసిద్ధ నర్తకి."

శ్రీమతి కాంతారావు ఉత్తమ కళాభిజ్ఞురాలే గాక, విద్యావంతురాలు. ఆయనతో దీర్ఘముగా సంభాషిస్తూ ఒకానొక సింహళదేశపు రాజనర్తకి బుద్ధ భగవానుని శిష్యురాలైన గాథను గురించి తెలుగు కావ్యంగా వ్రాయమని ప్రబోధిస్తుంది, అప్పుడు:

"విషాదపూర్ణమైన మందహాసం మాత్రమే రామిరెడ్డి పెదవులపై ఒలికింపగలిగాడు. ఊహాపథాలు దాటిగి బుద్ధిని మిన్నులలోకి వదలటం మళ్ళీ తనకు సాధ్యమా: చేత కలం పట్టగలడా తాను?

శ్రీమతి కాంతారావు రాక ఒక విధంగా వృధా అవుతుంది. కాని; ఏదిఏమైనా గానీ (వాయిలి... కాని బోస్తాను (వంద్లలోట అనే ప్రఖ్యాత పారశీక కావ్యము)ను తెలుగువారికి దక్కించాలి. కలమూ కాగితమూ మళ్ళా చెలిమికట్టాయి...తుది హెచ్చరిక తాకముందే పనిముగించాలి...రోజులు బహు వడి పులకొంపున తర్జుమాచేస్తున్నారు. ఎప్పటికప్పుడే పరిదిద్దుతున్నారు...ఇంకొకవైపున "తెలుగు కవితలో క్రొత్త తెన్నులు" అనే వ్యాసం వ్రాస్తున్నారు...ఆగామి యువకులకు ఎదుర్కొని, వారి ఛందోవైముఖ్యాన్ని, నిరంకుశ క్రియాపద విహారాన్ని, మెత్తగా మందలించి హితవు చెబుకున్నారు...ఒక వైపునటి, మరొకవైపు శ్రీ శ్రీ...ఒకపూట "బోస్తాను," మరొపూట "పెదేలా రాగాల దజను (వళాలి). రెండుయుగాలనూ రెండు అందాలనూ పంధావిస్తున్నాడు."

సాహిత్య విమర్శకునిగా ఒకచోట దువ్వూరి రామిరెడ్డి ఇలా అంటారు:

"ప్రతిభావంతుడైన కవికి అపూర్వవస్తు నిర్మాణక్షమమైన ప్రజ్ఞ ఉండును, అద్దములో బింబము ప్రతిఫలించినట్లుగా సహృదయుల హృదయములందు భావచిత్రాలను ప్రతిఫలింపజేయు వర్ణనాశక్తి కవికి స్వభావసిద్ధంగా ఉండును. ఈశక్తి యే కవికి పరిపూర్ణముగ నుండునో అతడు అమరకవి, వానిది సార్వకాలీనమయిన అమరకవిత."

ఈ నిర్వచనంలోని ప్రతి అక్షరమూ దువ్వూరి రామిరెడ్డికి ఎలా పూర్తిగా వర్తిస్తుందో నిరూపించారు ఈ మహాగ్రంథములో శ్రీ రమణారెడ్డి.

కాని చిత్రమేమిటంటే కవి జీవితాన్ని గురించీ వారి ఆశయాలను గురించి "కవికోకిల"గా ఆయన తెలుగు సాహిత్యానికి చేసిన అపారమయిన సేవను గురించి. ఇందాక చెప్పిన వారి బహుముఖ ప్రజ్ఞను గురించీ ఇంచుమించు నాలుగువందలపేజీలలో మనకు తెలియ జెప్పిన శ్రీ రమణారెడ్డి తమ పుస్తకాన్ని గురించి ఇలా అంటారు:

"కవికోకిల దువ్వూరి రామిరెడ్డి జీవిత చరిత్ర సమగ్రమయ్యే రోజు ముందుంది. ఈ గ్రంథం చూచి, సవరణలతోనూ, సూచనలతోనూ, విషయ సామగ్రితోనూ ఈ రచయితకు సహాయంచేసి,తద్వారా రామిరెడ్డికిగల తమ ప్రేమాభిమానాలను ఋజువుచేసుకోమని ఆయన మిత్రులనూ పరిచయస్థులనూ అర్థిస్తున్నాను" అని.

నేను చేసే సూచనలు మూడు:

మొదటిది: ఈ పుస్తకం అచ్చుశైలి మార్చాలి. ఇప్పుడున్న వికృతమైన టైపు అపారమైన ఆసక్తిగలవారూ పుస్తకాన్ని సరిగా చదువలేకుండా చేస్తోంది.

రెండవది: ప్రకరణాల పేర్లను మరొక్కసారి పరిశీలించాలి రచయిత, ముఖ్యంగా "కవికోకిల గబ్బిలం" అనే పేరు మారిస్తే నే బాగుంటుంది.

శ్రీ శ్రీ ఏదో సందర్భంలో వాడిన ఈ మాట కవికోకిల దువ్వూరి రామిరెడ్డికి వర్తింపుందని కొందరు భ్రమపడతారు. కాని శ్రీ శ్రీ మరెవరిని గురించో ఈ మాట అన్నారు. అని శ్రీ రమణారెడ్డి నిరూపించారు ఈ ప్రకరణంలో. కాని ప్రకరణకు ఈ పేరు పెట్టడం మూలాన రచయిత ఆశయానికి విరుద్ధమైన ఫలితమే కలుగుతోందని తోస్తుంది నాకు.

మూడవది: ఈ గ్రంథానికి ఇంతకంటె మంచి బైండింగ్ అత్యవసరము. కలకాలము ఉండవలసిన ఈ పరిశోధనకు గట్టి అంట్లలే ఉండాలి.

ఏమైనా, ఈ యత్నమే చాలా గొప్ప యత్నము. శ్రీ రమణారెడ్డిని నేను మనసార అభినందిస్తున్నాను.

• • •

కవికోకిల: శ్రీ దువ్వూరి రామిరెడ్డి జీవిత చరిత్ర, రచన: శ్రీ కె. వి. రమణారెడ్డి, ప్రకాశకులు: కవికోకిల గ్రంథమాల, నెల్లూరు. వెల: రు 7 = 50.

అనుదిన జీవితంలో ఆరోగ్య విజ్ఞానం-51

దోమల వేట

డాక్టర్
గుంటుపల్లి
రాధాకృష్ణమూర్తి

దోమలు! దోమలు! దోమలు! ఎటుచూచినా దోమలే! కళ్ళుమూసుకొన్నా వినిపించేది దోమల సంగీతమే. తెల్లవారేసరికి వొళ్ళంతా దద్దుపెడతాయి. వొళ్ళంతా సన్న సన్న దద్దుర్లు తయారు!

పదిహేను రోజుల లోపలే చలి ముంచుకు వచ్చేస్తుంది మనిషి గజగజా వొణికిపోతాడు. దుప్పట్లూ, కంబళ్ళూ ఎన్ని కప్పినా చలిఆగదు. చలి తగ్గుముఖం పట్టేసరికి వొళ్ళు అమితం వేడెక్కి [illegible] జ్వరం అగ్గిభోతుంది [illegible] పాలిపోతాడు.

ఇలాంటి వరవ జ్వరాన్ని మలేరియా అంటారని అందరికీ తెలుసు. దీనికి కారణం "మలేరియా పారసైటు." ఈ క్రిమి వ్యాప్తికి అనాఫెలిస్ (Anopheles) జాతికి చెందిన ఆడదోమలు [illegible]. ఇవి లేనిదే మలేరియా క్రిమి వ్యాపించలేదు. ఈ క్రిమి తన వ్యాప్తికోసం ఈ ఆడదోమలమీద ఆధారపడుతుంది. లాభంలేని సెట్టి వరదన కొట్టుకుపోదు సుమండీ! అలాగే శ్రీమతి అనాఫెలీస్‌కుకూడా లాభం లేకపోలేదు. ఆవిడ గ్రుడ్లకు రక్తం ఆహారంగా కావాలి. అందుకని మనుష్యుల్ని కుట్టి రక్తాన్ని పీల్చుతుంటుంది. మలేరియారోగి రక్తంలో ఉండే క్రిములుకూడా "స్వాహా" అయిపోతాయి. మలేరియాజాతి శ్రీ పుంపక్రిములు దోమామణి ఉదరకోశాన్నే క్రీడారంగంగా ఉపయోగించుకుని పిల్లలను పెడతాయి. ఈ సంతానం ఒకటి రెండూ కావు: కోటాను కోట్లు! ఇవి నెమ్మదిగా 12 రోజులలో తమ అతిథిరాణిగారి గ్రంథులలోకి చేరుకుంటాయి. అప్పుడు శ్రీమతి అనాఫెలీస్ మలేరియా వ్యాప్తికి కంకణం కట్టుకున్న విజృంభిణి. ఆమె సంగీతం ఆలాపిస్తూ, గాలిలో తేలిపోతూ, మనిషి మీదవాలి చుంబిస్తుంది. ఆమె పీల్చుకొనేది ఒక్కచుక్క రక్తమే కావచ్చు. కాని ఆమె అందించేది కోటాను కోట్ల మలేరియా క్రిములను. 12 రోజులకల్లా ఆమనిషి రక్తంలో మలేరియా క్రిములు వీరవిహారంచేసి తమ విజృంభణాన్ని ఎగరవేస్తాయి. చలితో వొణుకుతూ, 104, 105 డిగ్రీల జ్వరంతో బాధపడుతూ జ్వరం విడవగానే ముచ్చెమటలు కమ్ముతూ బలహీనంగా ఉండి, క్రమబద్ధంగా ఈపరవ జ్వరంవస్తూ ఉండే మలేరియా రోగిగా తయారవుతాడు.

మలేరియా రోగుల సంఖ్య

నేడు ప్రపంచంలో ఇలాంటి మలేరియా రోగులు ఎంతమంది ఉన్నారో తెలుసా? 23 కోట్లమంది! ఏటేటా20లక్షల మంది మలేరియా వల్ల మరణిస్తున్నారంటే, ఇది ఎటువంటి మారణవ్యాధో ఊహించుకోవచ్చు. మరి ఈవ్యాధిని అరికట్టడం ఎలాగ? ప్రాణహాని లేకుండా కాపాడడం ఎలాగ? దీనిని రూపనామ క్రియలు లేకుండా నిర్మూలించడం ఎలాగ? 1880 లో ఫ్రెంచి వైద్యుడు చార్లెసు లావెరాన్ మనిషి రక్తంలో మలేరియా క్రిమిని కనుగొన్నప్పటి నుంచి, 1890లో ఇండియాలోని సేవలకు వైద్యుడుగా పని చేస్తున్న డాక్టర్ రొనాల్డురాస్ మహాశయుడు దోమల ఉదర కోశాలలో జరిగే ఈ క్రిముల జీవిత చరిత్రను కనుగొన్నప్పటి నుండి ఈ వ్యాధి నిర్మూలనకు విశ్వప్రయత్నం జరుగుతూనే ఉన్నది. ప్రపంచంలోని వ్యాధి రోగాల నన్నింటినీ ఒకేసారి నిర్మూలిస్తే ఇక మానవజాతికి మలేరియా బాధ ఉండదు. ఈ క్రిములు మానవుల రక్తంలో, అవయవాలలో దాగి ఉంటాయి, దోమల జీరకోశాలలో పెరుగుతూ ఉంటాయి. మరి దాగిన క్రిములను నిర్మూలించడం ఎలా సాధ్యమవుతుంది? రోగులకు సంపూర్ణ చికిత్స చేస్తే వ్యాధినయం చేయవచ్చు. కానీ దోమల మాటో?... ప్రపంచంలోని అనాఫెలీస్ దోమలను అన్నింటినీ నిర్మూలిస్తేనే గాని మలేరియా పేరు మాసిపోదని ప్రపంచ ఆరోగ్య సంస్థవారు వక్కాణించారు. మలేరియా క్రిముల వేట కన్నా, దోమలమీద సంగ్రామం జరపడం లాభదాయకమని గ్రహించి ఒకమహత్తర ఉద్యమాన్ని ప్రారంభించారు.

రెండవ ప్రపంచ యుద్ధంలో పరిశోధనా ఫలితంగా తయారు చేయబడిన డి. డి. టి. పొడరు అత్యంత ప్రయోజనకరమైన, శక్తివంతమైన క్రిమిఘ్నమని ఋజువైనది. డి. డి. టి. పొడిని కాలువలలో మురుగుగుంటలలో పెంటకుప్పలలో చల్లితే చాలదు. దీనిని అన్ని నివాసస్థలాలలో, గోడలమీదా, వస్తువులమీదా విరివిగా "స్ప్రే" చెయ్యాలి. అలాచేస్తే దోమల నిర్మూలన శక్యం.

దోమలు సాధారణంగా గోడలమీదా, వస్తువుల మీదా వాలుతాయి. పాదాలద్వారా డి. డి. టి. దోమల శరీరాలలోకి వ్యాపించి, అవి మరణిస్తాయి. ఒకవేళ డి. డి. టి. విషంవల్ల అవి మరణించేలోపుగా మనిషిని కుట్టినా క్రిములు వ్యాపించేలోగానే వాటికి విషం ఎక్కుతుంది. ఇలా మూడు సంవత్సరాలపాటు దోమలనుంచి క్రిముల వ్యాప్తిని అరికట్టినట్లయితే మలేరియా వ్యాధి తప్పకుండా రూపుమాసిపోతుంది.

ఇలాంటి పథకం వల్లనే ఇటలీ, సిసిలీ, సార్డీనియా, సైప్రస్ దేశాలలో 1954 నాటికి మలేరియా రూపుమాపు లేకుండా పోయింది. మలేరియా నిర్మూలన పథకం ప్రారంభమైన తర్వాత మన దేశంలో కూడా మలేరియా చాలావరకూ తగ్గిపోయిందనడం నిర్వివాదాంశం. ఈ పథకం [illegible] కేవలం ఆరోగ్య శాఖ మీదే ఆధారపడితే దోమలు ఉన్నచోట మనమే డి. డి. టి స్ప్రే చేసుకుని మన ఆరోగ్యజీవనపథ నిర్మాణంలో సహకరించాలి. దోమలు మరీ ఎక్కువగా ఉన్నచోట దోమతెరలు ఉపయోగించుకోవాలి. పైపొహర్సో, వ్యాసలీనులాంటి జిగటపదార్థం పూసిన కాకితాలనో వ్రేలాడకట్టినట్లయితే దోమలు వాటికి అతుక్కుపోతాయి. ఆ కాగితాల మీద డి. డి. టి. చల్లిపారేస్తే అవి నశిస్తాయి. డి. డి. టి. స్ప్రేకోసం ఆరోగ్యశాఖవారు వస్తే కొందరు వితండవాదులు అడ్డు తగులుతూ ఉండటంకద్దు. అలాంటి పనివిల్ల తమ శ్రేయస్సు, సంఘం శ్రేయస్సూ కూడా దెబ్బతింటుందని గ్రహించి సహకరించాలి. దోమలపై సంగ్రామం విజయవంతం కావాలంటే సంఘంలో, దేశంలో అందరువ్యక్తులు సహకరించాలి. కాని, అది విఫలంకావడానికి ఒక్క వ్యక్తి విముఖత్వంచాలు.

దోమలపై సంగ్రామంలో మనం విజయం పొందితే వచ్చే లాభాలు ఇన్నీ అన్నీ కావు. మలేరియా వ్యాధి నిర్మూలనం ఒకటి. "బోద కాలు," "ఏనుగుకాలు" అని హేళనచేసే ఫైలేరియా వ్యాధినికూడా రూపుమావవచ్చు. ఇది "క్యులెక్సు" అనే దోమజాతి ద్వారా వ్యాపిస్తుంది. ఇవి కాక పసిపాపమీదవాలి దోమలు మన ఆహార పదార్థాలమీద వాలుటమూలంగా టైఫాయిడ్, రక్తవిరేచనాలు, కలరా వగైరా వ్యాధులుకూడా వ్యాపిస్తున్నాయి.

కాబట్టి దోమలవేటలో మీరూ పాల్గొనాలి. వ్యాధుల వ్యాప్తి అరికట్టే పథకంలో సహకరించాలి. అందరు వ్యక్తులూ, అందరి కుటుంబాలూ, అన్ని గ్రామాలూ, అన్ని దేశాలూ సహకరిస్తేనే ఈ పథకం విజయవంతం అవుతుంది. ఏ ఒక్కరు అడ్డుతగిలినా ఇది విఫలమవుతుంది. ఈ విషయాన్ని [illegible] దినమూ అందరూ గుర్తుంచుకొవాలి.

శ్రీ వింజమూరి లక్ష్మీనరసింహారావు తాము రచించిన "నౌరోజ్" గ్రంథాన్ని మొన్న హైదరాబాద్‌లో రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు కృతి సమర్పణ చేసినప్పటి చిత్రం

బాలజ్యోతి

అపర కృష్ణార్జున యుద్ధం

కందుకూరి
నటరాజ్,
విజయలక్ష్మి

శ్రీకృష్ణార్జున యుద్ధము చూచివచ్చారు.బుజ్జి, రవీ. బుజ్జిఅంటే రవివాళ్ళ నాన్నకు అంటే బుజ్జిగాడి మామయ్యకు ఎంతో ఇష్టం. కలకత్తాలో ఉద్యోగంవచ్చి చదువుకోసం బుజ్జిని మామయ్యదగ్గర వదిలి వెళ్ళిపోయారు అమ్మా, నాన్నా! అందుకే ఒక్కడూ తన దగ్గర ఉన్నాడని వాలి వాళ్ళమామయ్యకు, రవితోపాటు సమానంగా ఎక్కడికైనా తీసుకు వెళతారు ఆయన. అలాగే బొమ్మకి కూడా మనవలిద్దరూ అంటే చాలా ఆపేక్ష, బుజ్జికీ, రవికీ కూడా ఒకరంటే ఒకరికి ప్రాణం. క్షణం వదలి ఉండలేరు. దానికి సాయం ఇద్దరూ ఒకే క్లాసు.

ఒకరిని ఒకరు పేరు పెట్టుకు పిలుచుకుంటారు. బొమ్మ తిడితే మాత్రం "బావా!" అని అనుకుంటారు.

ఆ రోజు మామయ్యతో నాటకం చూచి వచ్చినప్పటి నుంచి రవికీ, బుజ్జికీ ఆ నాటకం గురించి ఒకటే ఆలోచన, ఇద్దరూ అందులో అర్జునుని, కృష్ణుని అనుకరిస్తూ జ్ఞాపకం వచ్చినంత వరకూ మాటలూ, పద్యాలు పాడుకున్నారు. ఇంతలో బుజ్జికి ఒక ఊహ వచ్చింది. అదే రవితో చెప్పాడు "ఒరేయ్, మనకు రేపు ఆదివారం ఎలాగు సెలవు కాబట్టి, ఆరోజు మనం నాటకంవేస్తే..."

ఈ ఆలోచన రవికి కూడా నచ్చింది.

ఇంతలో ఎక్కడ నుంచి వచ్చిందో బొమ్మ "ఒరేయ్! ఏమిటిరా ఆ వెధవ ఏర్పాట్లు... ఒళ్ళే అలా పెంచుకున్నారంటే నాన్నారు మీ వాళ్ళ పెడతాను జాగ్రత్త. వాడు బావకదా! బావ;" అని పిలవకపోతే ఎలాగంటూ వెళ్ళిపోయింది.

రామాయణంలో పిడకల వేటలా వున్న బొమ్మ మాటలకు ఒక్క క్షణం నవ్వుకొన్నారు.

"ఒరేయ్! బావా ఈ నాటకానికి కపీవం ముగురు కావాలి కదా: కృష్ణుడు, అర్జునుడు, గయుడు. నువ్వూ నేనూ కృష్ణార్జునులం అనుకో! మరి గయుడో?" అన్నాడు రవి.

"అవును?: మన గంగారావుని గయుడి కింద పెడితేనో!" ఆ ఐడియా ఇద్దరికి వచ్చింది. వెంటనే గంగణ్ని లాక్కొచ్చారు. నాటకంలో వేషం అంటే ఎగిరి గంతేశాడు గంగారావు. "ఇంతకూ ఏమి నాటకంరా!" అంటూ దాచుకున్న సందేహాల్ని బయట పెట్టాడు గంగడు.

"శ్రీ కృష్ణార్జునయుద్ధం"—ఇద్దరూ ఒక్కసారి. "మరి దాని కథ నాకు తెలియదుగా!" మొహం అదోలాపెట్టాడు గంగడు."

"మేం చెపుతాంగా! గయుడు అనే గంధర్వుడు ఉంటాడు. అంటే నువ్వన్నమాట. వాడు చూడకుండా ఉమ్మిన కిళ్ళీపెళ్ళి కృష్ణుడి చేతిలో పడుతుంది. దానితో కృష్ణుడికి కోపం వచ్చి నిన్ను చంపేస్తానని ప్రతిజ్ఞ చేస్తాడు. అప్పుడు గయుడు అర్జునుని శరణు కోరుతాడు. అర్జునుడు అభయం ఇస్తాడు. ఆ తరువాత కృష్ణార్జున యుద్ధం జరుగుతుంది. అప్పుడు దేవతలు వచ్చి రాజీ చేస్తారు. ఈ కథలో గయుడువు నువ్వు, కృష్ణుడ్ని నేను, అర్జునుడు మా బావ బుజ్జిగాడు." అని ప్లానంతా చెప్పాడు రవి.

"అద్బే నేనే కృష్ణుణ్ణి" అన్నారు బుజ్జి.

"అది కాదురా: బుజ్జి మరేమోనూ, నాదగ్గర మొన్న తీర్థంలో కొనుక్కున్న మురళి ఉందిగా. నీవు ఎంచక్కా విల్లు పట్టుకోవచ్చు బాణాలు వేయవచ్చు. కత్తిపట్టుకోవచ్చు అందుకు నువ్వు అర్జునుడివి. ఏం!" అని బుజ్జీని ఒప్పించాడు రవి.

ఇక నాటకానికి కావలసిన ఏర్పాట్లలో పడ్డారు ముగ్గురూ! రవి ఒక సన్నని వెదురు బద్దను వంచి తాడు కట్టాడు విల్లులా. అట్ట ముక్కలు కిరీటాల ఆకారంలో కత్తిరించి, వానికి రంగు కాగితాలు అంటించి దానిపైన వాల్ లైట్‌కి చుట్టే ముచ్చిరేకులు అంటించారు. ఇంతలో ఒక చిన్నదబ్బా తెచ్చాడు రవి, "ఏమిటిరా, అది" ఆత్రంగా అడిగాడు గంగడు.

"ఇదా! ఏకూ, అర్జునుడికి మీసాలు పెట్టుకోవడానికి బొగ్గుమసి" వర్ణించి చెప్పాడు.

"మరి నీకో?"

"ఛీ! కృష్ణుడికి మీసాలుంటా ఏమిటి ఎక్కడైనా?"

"ఎందుకుండవూ!" దెబ్బలాటకి దిగాడు బుజ్జి.

"కృష్ణుడు దేముడు తెలుసా'' అని ఎగరేసి మరీ చెప్పాడు రవి. దేముడి మాట ఎత్తేసరికి నోరుమూసేశారు మిగిలిన ఇద్దరూ.

అప్పుడే వస్తారా అంటూ లోపలకు వెళ్ళిపోయారు బుజ్జిగారు ఏదో జ్ఞాపకంవచ్చి. రవి క్రింద కూర్చొని ముచ్చిరేకులు పరిచేస్తున్నారు. ప్రక్కనేవున్న కిటికీలో కూర్చొని ఎంతగా చూస్తున్నాడు గంగడు. వాడికి ఒకటే ఆరాటంగా వుంది, ఇంతలో చెయ్యి తగిలి ప్రక్కనేవున్న వల్లమసి డబ్బా జారి రవి చేతులమీద, అప్పటికే తయారైన కిరీటాల మీద పడింది. ఇది చూచి రవికి కోపం వచ్చేసింది. అది గ్రహించారు గంగడు అక్కడ నుంచి పరుగు మొదలుపెట్టాడు. వెంబడించాడు రవి వాడిని.

"బుజ్జి! శరణుకోరేయ్!" అంటూ ఎదురు వస్తున్న బుజ్జిగాడి వెనక్కుపోయి దాక్కున్నాడు గంగడు.

శరణుపెట్టిన గంగడికోసం వెదుకుతున్న రవిని ఆపాడు బుజ్జి, "ఒరేయ్! గంగడిని ఏమిచేసినా లాభంలేదు, జాగ్రత్త!" హెచ్చరించాడు.

ఇదే అదను అనుకొని అక్కడ నుంచి పారిపోయాడు గంగడు.

పిళ్ళ హంగామా, దబ్బనదిన చప్పుడూ విన్న బొమ్మ అక్కడకు వచ్చింది. ఇంకేముంది ఇద్దరూ గప్‌చిప్. సన్నగా చివాట్లు పెట్టి భోజనానికి పిలిచింది బొమ్మ, రవికి బుజ్జిగాడిమీద కోపం రగులుతుంటోంది. కాని బొమ్మ ఉంది ఎదురుగా! అలాగే మౌనంగా పడుకున్నారు.

• • •

తన వేషం తనకే క్రొత్తగా వుంది రవికి. పక్కని పట్టుపీతాంబరం, మెడలో దండ, తలమీద తను తయారుచేసుకున్న కిరీటం చేతిలో తీర్థంలో కొనుక్కున్న పిల్లనగ్రోవి, ఓ! తను కృష్ణుడు కదూ! అనుకున్నాడు. తన వేషం చూచి తనే మురిసిపోయాడు. ఇంతలో దూరంగా ఎవరిదో ఆకారం కదిలింది,తలమీద కిరీటం, చేతిలో విల్లు, వీపున అమ్ములు, మూతిన బొగ్గుమసి, మీసం ఇంతెవరూ' బుజ్జిగాడే! అబ్బ! అర్జునుడి వేషంలో ఎంత బాగున్నాడు! "ఒరేయ్ బుజ్జి!" అని పిలిచి బావన్ని ముద్దుపెట్టుకోవాలనిపించింది "బుజ్జి" అని పిలిచేంతలో బొమ్మ జ్ఞాపకం వచ్చింది. "ఒరేయ్! బావా!" అని పిలిచాడు. కాని, బుజ్జిగాడి మీద ప్రేమంతా క్షణంలో మాయమైపోయింది. అవును. తనమీద బొగ్గుమసి వ్రాసిన గంగడు [illegible] దిగో గంగడు [illegible] ఓ! అదా!! [illegible]

ఇప్పుడే ఆ పనులు అయ్యేలోపు బుజ్జి దగ్గరకు రానేవచ్చాడు. "ఒరేయ్! బావా! ఆ గంగడిని వదులు."

"అదే దుర్లభం. గంగడికి శరణుఇచ్చాను, ఇంకేమైనా అడుగు" అని అడిగాడు బుజ్జి, గాండీవం చూపిస్తూ జాగ్రత్త అన్నట్టుగా:

"నువ్వు నన్ను బావా!" అని పిలిచావు. బొమ్మ దిగించ్చినా సరే నేను ఇక నిన్ను బావా అని పిలవను.

"మర్యాదగా ఆ గంగడుని వదిలిపెట్టు" అని హెచ్చరించారు కృష్ణుడు,

ఒక చిన్న చిరునవ్వు నవ్వి మీసాలు సరిచేసుకుని చేతికి అంటుకున్న మసి గంగడి నెత్తినపామేస్తూ అన్నాడు అర్జునుడు వేషంలో వున్న బుజ్జి "ఒరేయ్! రవీ! నీడు ఎవడను కున్నావు. అనాడు సైన్సు క్లాసుతో మేష్టారిని మెప్పించాను. చెడుగుడులో రామిగాణ్ణి చిత్తు చేశాను, జాగ్రత్త!"

"సరే యుద్ధానికి రా! ముందు నిన్ను, ఆ పైన గంగణ్ణి" సవాలు చేశాడు రవి.

ఇద్దరు హోరాహోరీ యుద్ధం చేస్తున్నారు. బుజ్జి విల్లు ఎక్కుపెట్టి చీపురు పుల్లలు బాణాలలా వదలుతున్నారు. రవిగాడు కూడా అస్త్రాలు వేస్తున్నాడు. ఇంతలో తళ తళా మెరుపుల ప్రళయం కాబోలు అనుకున్నాడు గంగడు. ఇంతలో ఆకాశంనుంచి ఎవరు! దేవతలు కాబోలు. అచ్చు అవే దుస్తులు. చిత్రంగా ఉందే ఇంతెవరు! రవివాళ్ళ అమ్మా నాన్నా! పార్వతీ పరమేశ్వరులలా ఉన్నారు.

(మిగతా 6 వ పేజీలో)

ఆంధ్ర యూనివర్శిటీ బి. ఎస్‌సి. (రివైజ్డు రెగ్యులేషన్స్) పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూలై 3— 1965 మార్చి, ఏప్రిల్ మాసాలలో జరిగిన బి. ఎస్‌సి. (రివైజ్డు రెగ్యులేషన్స్) పరీక్షలో (మొదటి సంవత్సరం కోర్సు పూర్తి అయిన తర్వాత) దిగువ రిజిస్టర్ నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు ప్రకటిస్తున్నారు.

పూర్తి పరీక్ష : 4351 56 64 71 72 78
75 79 81 85 89 9 4403 05 22 27 33
34 35 36 43 4517 18 50 95 4606 07
12 4736 41 44 49 53 61 64 67 74 77
81 83 86 4806 11 17 28 33 49 53 54
62 67 68 76 77 85 96 4901 05 08 07
96 5000 03 07 15 23 25 30 32 36 37
39 41 43 47 49 52 57 61 88 90 92 95
96 97 5100 03 04 06 14 21 5233 43
43 58 56 57 60 74 78 79 80 87 90
95 5300 01 05 06 11 22 27 34 41
42 45 47 48 49 52 55 56 59 60 65
66 79 80 90 91 95 5407 10 11 16
95 96 97 99 5502 05 06 18 19 20 21
22 24 26 27 28 31 32 34 36 37 38
39 41 42 44 45 48 47 52 55 57 60 61
5625 48 51 56 77 83 5840 56 81 90
93 99 4802 06 18 23 29 30 35 40
46 49 50 51 57 60 67 68 71 75 76
82 84 87 94 99 6004 05 07 12 15
17 24 25 6114 17 18 22 24 31 34
35 44 45 46 53 66 67 73 74
75 76 77 78 80 86 88 89 90 91
93 94 95 96 98 99 6247 11
15 6870 71 74 91 94 97 6404
05 07 08 10 13 14 15 18 30 31 49
72 6903 10 12 20 21 24 26 27 30
33 36 41 48 51 54 58 60 62 64 67
76 75 95 98 6704 63 65 68 70 79
84 86 6850 52 57 62 68 71 79 85
87 89 93 97 6904 7072 77 83 86
97 7105 10 12 20 29 30 33 46
53 64 74 80 85 90 94 97 7202
05 07 11 15 38 39 40 43 44 45 46
7320 21 24 29 30 31 34 41 47 54
55 56 61 66 67 70 77 79 90 97 98
6401 10 7524 27 33 34 35 38 39 40
42 43 51 55 58 66 68 69 77 79 82
83 85 86 87 92 93 99 7604 06 07
08 09 10 54 58 84 87 97 98 7711
14 16 19 55 62 65 66 78 83 87
88 92 7959 61 62 70 80 81
82 88 91 94 97 99 8000 04
08 14 15 16 17 24 26 27 28
34 40 41 42 48 49 50 51
52 70 76 79 80 81 87 88 94 95 98
8100 03 07 09 13 14 15 30 33 36
40 44 46 47 48 51 53 54 8233 34
36 44 48 51 53 68 70 71 78 79
8356 58 59 79 80 92 96 8588 92
94 8602 07 08 10 11 16 20 22 25
27 31 32 37 42 45 50 53 54 59 61
66 73 82 83 84 86 87 88 90 92 98
96 98 8700 01 నుంచి 05 07 08
11 13 15 17 18 19 23 28 30 34
36 37 40 42 44 46 48 55 58 59
84 86 68 69 70 71 73 74 78 81 82
83 95 96 8800 01 08 09 17 18 19
22 24 32 33 37 38 8911 12
17 18 21 25 31 32 37 38 41
43 44 63 66 9035 47 50
53 61 62 65 69 70 76 77 85 88 89
96 9104 07 08 10 13 16 18 20 21 22
27 31 33 36 9250 54 56 78 77 88
9303 32 41 42 45 53 55 57 9477 81
87 89 90 96 9524 31 38 44 54 59 61
65 66 72 82 35 88 89 93 9643 52 53
55 58 9716 19 20 22 23 24 33
35 37 40 41 43 45 48 50 51

పార్టు I : 4352 55 59 70 74 76 77
80 83 86 95 4400 01 06 16 23 29
31 32 38 41 46 50 4551 53 54 55
80 83 4600 03 4731 34 37 38 40 55
68 94 4813 21 23 25 35 37 40 42 46
47 59 61 75 87 90 92 4908 97 5001
02 04 05 14 20 28 31 55 65 67 69
73 74 75 78 79 84 87 5105 08 17
5234 39 48 59 75 77 92 94 96
99 5307 20 24 26 29 32 37 40
59 64 74 75 81 86 92 99 5400 02 05
06 13 32 45 5500 01 03 09 10 11
12 14 16 17 28 25 35 43 43 51 58
56 5603 18 30 40 44 45 47 53 57
65 73 78 81 84 86 87 88 90 5846 48
51 52 53 54 63 70 72 75 78 83 85
95 5907 08 10 11 16 17 28 32 34
36 33 73 83 6016 26 38-ఎ 6115 16
23 25 26 28 32 38 41 43 52
56 60 68 69 81 83 6202 09 13
14 6348 76 83 85 88 92 6422 53 71
6586 94 97 6609 16 50 61 63
65 87 97 6727 57 58 59 61 62 67
72 74 75 77 78 80 81 83 87 6841
51 55 96 6901 08 13 15 36 40 42
47 62 7087 89 91 93 98 7100 13 36
41 42 59 61 68 70 78 86 87 92 96
99 7200 12 29 42 47 73 6 35 42 48
57 68 69 73-ఎ 81 83 7413 16 17 18
7520 25 28 31 32 41 44 48 50 54 60
61 76 80 84 89 95 7601 02 03 05 71 74
79 89 93 7703 04 05 08 15 23 63 76
77 7807 08 10 7949 52 54 69 74
8025 35 38 39 44 57 59 68 77 90
91 8106 34 38 49 50 55 85 8237 38
50 59 67 83 84 87 8301 75 77 83 90
8588 8694 26 41 52 55 56 57 72 75
79 80 81 97 8706 18 24 25 26 31
32 33 38 43 45 61 63 67 76 79
85 87 90 97 98 99 88.1 12 14 15 20
39 41 8915 27 28 34 36 39 42 45 47
53 56 57 58 61 62 9028 30 34 40 42
43 44 45 51 52 72 80 81 83-ఎ 84 98
99 9100 01 14 17 29 30 32 35
9253 55 57 62 63 71 84 86 94 97
9301 14 19 21 38 54 9457 59 64 71
82 83 9595 23 27 49 58 79 80 92
9601 43 45 48 50 60 9729 32 53 55

పార్టు I-ఇంగ్లీష్ : 4304 08 08 09 11
14 16 17 4460 61 62 67 68 69 72
4530 71 77 78 71 84 4611 18 22 30
31 41 45 56 62 4735 79 4893 97
4909 10 5038 50 64 68 81 5130 87
42 5323 50 5424 25 26 36 42 58
5550 64 66 5610 28 59 94 95 96 97
5702 63 05 13 23 27 28 5839 45 55
67 82 91 5918 27 41 43 45 47 52 55
61 62 63 77 78 81 88 6000
02 11 14 18 29 38 42 43 44 45
47 49 50 51 53 56 59 60 6161 62
65 72 84 6210 18 25 27 30 31 32 39
46 47 49 53 6356 57 65 72 98 6409
21 27 47 91 93 94 98 99-ఎ 08 6708
09 12 15 18 20 22 24 30 31 91 6802
45 6950 53 66 63 70 71 7175 77 82
89 72 3 18 21 28 30 49 54 7328
18 23 33 52 58 59 71 72 87
95 74 2 15 22 23 25 29 36
7547 63 73 78 9 21 76 7701 24 25
26 28 29 30 31 56 57 69 82 97
7805 08 09 30 7967 68 77 78 86
93 8143 52 56 70 71 84 86 98 97
8229 43 53 66 68 77 80 92 96 8300
02 08 06 06 10 13 18 84 97 8401
14 8589 8613 8710 35 50 89 8821
23 28 50 53 63 64 8951 63 9054
66 82 90 9140 53 54 64 84 86
9222 41 65 98 9307 03 11 12 13
35 44 79 85 9543 45 60 63 9302
03 04 08 11 12 23 29 61 9730

పార్టు I : సెకండ్ లాంగ్వేజి : 4358
67 62 63 65 66 67 69 78 84 87 88
90 91 92 94 98 4402 04 08 09 10
11 13 14 18 2 24 26 30 37 40 42
45 58-ఎ 4500 07 09 11 12 14 15
20 24 25 29 36 37 40 41 48 45 47
52 56 62 63 64 65 69 74 85 86 88
89 90 38 4601 04 05 08 09 10 24
4730 32 42 43 50 51 52 54 58 59 62
63 66 70 71 75 80 82 85 90
91 92 95 96 4800 05 07 09 10 12
15 16 18 19 20 24 29 30 31 41 43
45 51 52 55 56 58 60 63 64 65 69
71 72 73 74 78 80 81 84 86 89 9
98 99 4902 03 04 12 18 94 98 99
5006 08 10 11 16 17 22 24 26 27
29 35 42 44 48 51 53 54 55-ఎ 56
59 63 66 70 76 77 80 82 83 86 89
91 93 98 5106-ఎ 07 09 10 12 13 15
16 20 22 5236 38 44 47 49 52
54 55 58 61 63 65 66 67 68 69
70 71 72 73 76 81 82 84 86 88 93
97 5308 09 10 12 13 14 17 28 31
36 38 39 43 53 54 57 61 68 69 77
78 82 83 84 85 88 93 94 96 97
5419 29 30 37 44 46 94 98 5504 07
08 13 15 29 39 38 40 49 54 58 59
5604 07 11 34 36 39 41 49 50 54
55 60 61 62 66 69 71 75 76 91
5701 25 30 5841 42 47 49 50 57
58 59 61 64 65 69 71 76 77
80 84 88 89 94 96 98 5903
14 15 19 22 24 26 31 33 58 74 86
89 90 92 95 6020 21 23 52 6119
27 30 33 36 37 40 42 47 48 49 50
51 54 57 58 59 63 70 71 79 87 92
6201 05 08 08 12 51 6343 46 50
52 53 62 63 78 80 81 84 86
89 98 6403 13 29 34 37 41
42 43 45 48 54 55 56 57
59 60 63 64 68 69 70 73 74
75 73 78 79 89 97 6592 98 6600
01 02 04 06 07 25 29 34 37 38 39
42 43 45 46 47 49 52 55 56 59 71
72 77 78 80 81 82 86 90 91 92 96
99 6705 35 56 60 64 66 71 73 76
82 89 6839 43 44 46 47 48 49 58
54 58 59 60 61 64 67 69 70 72 74
75 76 78 80 88 90 91 92 98 99 6900
05 06 07 09 10 14 16 17 18
19 20 21 22 23 25 26 27
28 29 30 31 32 33 34 35 37
38 39 44 45 48 73 7069
79 71 74 76 78 79 80 81 82 84 85
86 88 99 7103 04 06 07 08 09 11 18
19 21 22 23 27 28 31 34 35 37 38
40 45 48 49 54 56 62 63 66 67 69
71 72 73 76 79 83 88 91 95 98 7201
03 04 19 22 24 32 34 37 41 61 7319
22 25 32 36 39 40 43 46 51 53 62
73 75 78 92 93 96 7404 07 09 20 7519
21 23 29 36 37 45 46 59 52 53 57
59 62 64 67 70 71 72 73 74 75
81 88 90 94 96 97 98 7600 11 18
55 62 64 66 67 72 73 77 85 86
78 92 94 95 96 7707 10 12 13 18
22 32 58 60 64 72 85 86 90 91
93 98 99 7800 02 03 7948 65 72
73 79 84 87 92 95 8001 02 03 06
09 10 12 13 18 19 20 21 31 32
33 36 37 43 45 46 47 53 54 56 58
61 62 63 64 65 66 67 69 71 72 73
74 78 82 83 84 85 86 89 92 93 96
97 99 8101 02 05 08 11 12 17 18 19
20 21 22 24 25 26 27 28 29 31 32
39 41 45 59 61 8230 39 40 41 42 45
46 49 51 54 57 60 62 72 76 85 86
8346 47 48 49 52 54 57 63 66 67
68 69 71 72 81 82 87 89 8578 79 80
81 82 85 86 87 90 91 95 96 97
8600 01 05 08 09 16 17 18 19
21 23 24 28 29 30 33 34 35 36
38 40 43 44 46 47 48 49 51 58 62
63 64 65 67 63 69 70 71 74 76 77
78 85 81 91 94 8709 14 21 22 29 41
47 51 54 57 60 62 75 80 84 88 91
92 94 8802 04 05 06 07 10 13 16
25 26 27 34 35 40 48 49 61 8910
18 20 22 26 29 35 50 52
59 67 9031 33 36 39 41
40 55 57 59 63 64 71 73 75 79
86 91 93 95 97 9102 03 09 11 12 15
19 23 24 26 28 34 47 49 9258 61 63
67 69 70 73 75 80 83 85 87 93 98
9305 06 16 18 20 23 24 27 29 36 37
48 52 58 9460 62 63 65 నుంచి 70 72
74 76 78 79 80 84 92 93 94 95 97
98 99 9600 02 03 04 06 07 08 12 14
16 17 17-ఎ 18 20 22 25 28 29 32 33
35 36 39 40 41 51 52 55 56 57 64
68 69 70 71 73 77 78 83 84 86
91 95 9810 37 57 59 9713 14 17 21
25 27 28 39 42 49 54

పార్టు II : 4334 88 90 92 98 4402
07 24 4512 16 2 23 24 35 36 52
63 71 75 78 84 85 4630 473 32 59
70 71 79 82 84 85 92 4812 19 30
44 45 50 52 60 64 69 72 78 97
5008 24 35 44 50 51 53 58 59 62 63
70 71 89 98 5113 5254 70 72 5321
28 31 43 94 97 5430 46 5504 08 29
30 5619 35 59 63 79 5843 45 50
58 62 67 80 91 5701 18 22 28 37 39
43 55 59 61 62 63 64 66 72 74
78 79 81 85 86 88 89 90 95 6000 01
02 03 09 10 11 14 29-ఎ 23 29 45
6119 36 37 47 43 49 51 54 57 58 61
63 71 72 79 82 84 87 6201 06 08 10
6362 63 64 82 84 86 87 89 95 93
6400 09 16 19 23 27 29 34 40 44
47 59 60 64 67 68 69 70 74 79 6598
6634 43 44 45 47 49 52 56 59 72 74
89 6782 6844 45 46 72 78 88 6905
09 16 7075 80 86 88 7107
11 27 28 38 53 67 83 93
7210 13 21 24 25 33 41 7323 39 43
58 62 73 75 86 87 88 92 93 95
7407 09 14 15 7519 38 43 47 57 62
63 64 65 67 73 74 75 88 90 7611
67 75 77 85 83 92 95 7701 02 13 53
60 67 72 82 89 96 7893 7948 65 67
68 71 86 95 8002 06 08 10 12 13 19
21 32 33 36 43 45 46 47 53 61 65
73 75 83 84 85 93 8104 11 17 24
29 35 41 43 45 52 8230 39 40 43 58
60 64 80 8269 82 87 8582 86 97 8619
23 24 28 30 34 35 43 44 58 62 63 67
69 77 78 91 99 8712 22 51 54 62 89
8802 07 10 16 25 26-ఎ 27 31 8922
9033 63 64 75 97 9103 09 12 44
9273 9313 44 47 50 56 9483 69 85
94 9506 07 19 21 25 33 36 40 52
56 69 77 9602 03 49 54 59 9713 17
30

మాథమాటిక్స్ (ఫస్ట్ కోర్సు) : 4392 52
63 67 68 69 76 82 88 86 97 4430
01 04 44 43 50 52 58 63 4500 02
14 20 37 51 54 56 4615 16 17 18
19 20 21 28 28 47 48 4731 34 85
37 38 40 52 55 68 73 88 95 4800
01 05 13 16 18 21 23 36 37 40 41
42 4909 10 11 12 14 16 21 22 95
97 99 5002 05 06 11 12 14 17 19
22 23 29 31 33 34 38 42 46
43 5120 24 26 32 33 5234 37 39
47 48 52 55 58 59 61 65 71 76
77 81 83 88 89 92 93 94 97 98
99 5304 07 10 14 17 26 5418
20 24 25 26 27 28 39 5500 62
5603 04 11 15 17 20 21 30 31 38
39 41 43-ఎ 47 49 50 52 53 57 94
95 5709 11 13 నుంచి 19 19-ఎ 20 21
5851 57 61 65 70 77 84 85 89 96 97
98 5900 03 04 08 10 14 నుంచి 17 20
24 6028 30 36 38 38-ఎ 40-ఎ 6244
45 6342 43 49 53 54 55 58
65 66 68 78 81 88 90 92 93
6402 06 35 87 92 95 6501
04 05 31 97 6600 02 03 04 05 06
22 25 28 42 6706 12 13 16 21 22 25
91 95 96 98 6839 41 47 51 53 58 60
67 69 75 77 80 84 86 90 6900 01 02
07 08 12 13 49 50 52 56 57 60 7069
71 76 81 82 87 89 91 92 93 95 98
7101 03 04 08 13 15 17 23 24 31
32 40 41 42 45 48 54 61 63 68 69
73 75 77 78 7257 58 61
83 86 76 73:6 22 25 27 28 33 35
40 46 48 51 52 58 59 63 65
7421 22 24 40 41 42 43 7520
21 22 23 25 28 30 31 32 48 49
50 52 53 54 7615 16 57 62 65 66
67 73 74 7728 33 34 59 64 68 77
85 88 90 93 94 95 99 7800 02 04
05 07 08 15 నుంచి 21 24 25 7940
52 54 57 58 63 69 73 నుంచి 78 92
8030 37 44 54 8157 58 59 70
72 74 75 76 78 8235 37 38
41 42 46 47 50 95 8308 09 12
19 20 21 22 46 47 48 52 53 57
62 66 67 68 71 75 76 77 88 89
90 93 8408 11 8578 79 80 81 83
84 89 90 99 8600 05 06 09
14 17 26 29 33 36 39 40 41 43
52 55 56 57 64 72 74 76 79 81
85 89 94 97 8706 09 14 16 20
21 24 25 29 31 32 33 8844 45
47 48 49 55 9029 33 34 39 40
43 44 48 49 55 56 59 66 71 72 82
84 87 90 91 92 93 95 98 9137
39 40 41 42 45 48 50 53 54 56
57 58 59 70 71 72 75 9253 62 63 64
66 68 86 87 89 90 94 96 97 98 9338
12 69 70 75 76 77 82 83 9459 64 68
70 71 72 74 78 83 95 99 9504 05 14
17-ఎ 20 22 23 29 35 39 9604 05 07
08 09 11 12 14 17 20 21

మాథమాటిక్స్ (సెకండ్ కోర్సు) : 4352
5709-ఎ 5833 6031 6115 6343 49 54
55 56 6708 12 15 16 90 7272 7438
7520 21 23 25 28 30 7615 16 17 18
7972 8182 90 8221 8403 07 8584
8606 14 8844 9028 34 40 44 48 51
9139 41 42

ఫిజిక్స్ : 4355 63 77 78 89 82 83
87 97 4406 68 09 47 52 58-ఎ 4507
09 10 11 28 30 32 41 4618 28 4731
34 38 54 68 88 4800 01 10 13 20 31
32 37 38 42 43 4994 95 98 99 5001
02 05 11 16 17 18 20 27 28 31 38 45
5119 26 27 5234 39 48 52 75 77 79
53 4 21 24 28 5424 25 93 94 98
5500 5603 08 17 21 29 31 33 38 40
41 42 42-ఎ 44 47 49 50 53 57
93 94 5700 5831 42 44 46 49 52
53 54 57 61 63 66 69 70 71 75
79 82 83 85 94 95 96 5903 07 11
14 19 6115 16 6318 6347 69 75 76
80 81 83 90 98 99 6401 06 6586 87
89 95 97 6601 02 03 05 07 09 17
18 25 33 42 46 50 6843 49 51 54
55 59 61 63 74 76 84 90 91 92 96
6900 02 08 10 13 52 53 61 7069 74
91 95 7114 16 23 54 59 69 73 75 81
7262 63 7316 33 35 40 42 57 58
65 7537 41 58 7619 7756 57 61 63
64 71 76 77 80 84 85 86 90 91 93
95 98 99 7808 12 26 7949 51 52
54 57 58 60 63 66 69 72 73 74 77
79 83 84 87 90 92 93 96 8001 05
20 25 38 39 69 77 8161 72 8237 47
50 8347 49 54 62 63 68 72 74 75
77 78 81 83 84 90 8579 80 81 85
87 88 90 8600 04 13 16 18 21 26
29 36 38 40 41 47 48 55 56 65 70
71 72 74 75 80 81 97 8708 09 10
14 16 20 21 25 26 29 31
32 33 35 8859 9028 30
43 55 57 59 71 79 80 81 82 84 87
90 91 98 9140 49 9255 62 65 66 67
84 86 87 9304 07 9459 62 65 68 71
79 83 9500 03 08 10 16 17
26 27 37 98 9601 04 17.

కెమిస్ట్రీ : 4374 76 77 78 80 87 95
4401 04 06 08 09 11 16 18 37 38
72 4507 10 13 14 20 22 37 40 41 48
45 47 54 56 61 62 65 68 69 87 88
89 90 93 94 96 4600 01 03 04 05
24 52 65 4745 46 52 56 58 60 62 63
68 75 96 4821 25 46 63 71 88
90 4903 15 16 17 97 5006
34 55 56 64 65 69 74 75 76
79 87 93 94 5144 45 46 47 48
49 5255 75 84 92 96 5307 08 10
29 36 46 64 73 76 78 81 84 85 92
5400 18 26 29 38 41 53 5509 43
51 54 62-ఎ 67 5604 14 15 18 22
52 69 71 98 99 5731 32 5866 78
82 88 89 5910 11 13 19 20 24 84
52 65 83 92 6022 33 43 44 47-ఎ
56 57 61 63 64 6116 23 28 28 32
55 6205 6368 72 76 80 83 88 92
6401 02 11 17 32 35 36 37 42 43
46 48 6509 6609 17 22 65 69 78
77 82 87 6721 25 35 37 89 6847
49 54 58 59 60 67 74 6907
10 11 19 74 75 7074 82 87 89 98
99 7101 02 06 08 13 15 16 18 32 34
35 41 45 56 59 61 62 63 70 72 0 01
20 27 47 62 81 7319 36 42 48 49 51
52 59 63 74 7403 06 20 21 32 44 49
7532 41 44 45 50 59 61 7657 62 64
66 71 73 74 78 79 7705 18 23 24
7802 28 30 35 37 39 40 41 42 7984 87
89 90 96 98 8001 05 07 11 20 25 29
35 37 38 39 44 57 59 64 66 68 71
74 8118 33 66 69 86 87

పార్టు II కెమిస్ట్రీ : 8238 45 46
8354 63 81 8401 15 18 19 8633 39
51 52 57 64 65 68 75 80 8775 76 93
8875 07 14 29 49 66 8969 70 74 9100
19 32 49 50 62 91 92 9268 80 84 85
92 94 93 97 98 9308 11 12 20 31 40
51 95 9464 65 66 67 76 79 82 95
9501 02 04 05 12 16 22 23 43 45 63
64 76 89 9608 14 64 70 72 73 74
75 76 77 78 79 9714 15 25

బోటనీ : 4421 26 28 31 32 37 38
41 4580 93 4609 10 11 4859 61
65 74 75 80 84 87 92 93 98 4992
04 08 73 75 78 91 5105 07 08 09
16 17 5329 32 54 83 86 96 99
5402 06 13 53 56 5503 09 10 11
12 13 14 16 23 25 35 40 43 49 50
51 53 54 56 58 60 67 78 81 82 84
86 87 88 90 91 5932 33 36 45 47
58 69 73 77 80 96 97 6006 16 18
20 21 47 54 55 6125 28 30
32 52 56 59 60 62 68 69 70
81 83 85 92 6202 03 09 13 18
23 27 29 30 6412 21 22 26 33
45 53 55 56 63 66 6530 6690 91 97
6700 34 35 59 66 67 69 72 74 75 80
81 83 87 6914 15 19 25 31 32 35 49
42 47 62 63 7187 88 92 95 96 93
7203 04 12 16 17 18 32 37 49 70
7368 69 76 78 81 94 96 7400 01-ఎ
04 11 12 13 16 17 18 7570 71 72 76
78 80 81 84 89 91 94 నుంచి 98 7800
01 నుంచి 05 20 81 86 89 91 93 94 96
7703 04 10 15 22 7834 8039 91 8112
19 20 21 22 25 27 32 34 37 49 50
55 81 83 93 94 8254 57 59 65 66
67 68 69 72 75 76 81 82 83 84 85 87
8302 03 8420 8738 43 57 60 61 63
65 85 87 90 98 99 8804 07 15
20 28 34 35 36 39 59 8910 13 14
15 20 23 27 28 29 34 35 36 39 42
45 47 49 50 51 56 57 58 59 61 62
64 67 9099 9101 11 14 23 24 25 26
28 29 30 34 35 9315 43 58 62 955
53 60 63 71 91 92 95 9625 27 44 45
48 50 57 60 9721 29 32 39 53 54 55

జువాలజీ : 4410 11 13 14 16 18
19 20 21 23 26 28 29 30 31 32
41 4559 60 61 64 65 68 69 76
77 79 80 94 96 97 98 4600 01
04 10 4846 47 51 55 56 57 61 63
65 70 71 74 75 80 83 84 87 88
90 91 92 93 94 98 99 4912 03 04
08 5064 65 67 63 73 76 78 79 89
82 84 85 86 87 91 98 99 5107
07-ఎ 68 09 15 16 17 5332 36 37 38
39 46 53 57 61 64 68 71 73 75
77 78 81 83 84 85 86 88 92
93 98 99 5409 02 05 06 09 13
42 5503 10 11 12 13 15
16 17 23 25 35 40 48 49 50 53
58 5660 61 64 65 66 67 69 70 72 73
75 78 81 82 84 87 88 89 90 91 5701
34 5931 32 33 34 38 41 42 44 45 47
48 52 58 65 69 70 73 77 89 83 91
96 97 98 6008 13 16 18 20 21 22
26 43 46 49 6140 41 43 52 55 56 59
60 62 65 68 69 70 81
83 85 92 6202 03 05 09 12 13 14
22 23 25 26 27 6411 12
17 20 21 22 25 26 28 33 35 36
37 39 41 45 46 48 51 58 54 55
56 71 78 76 77 78 80 6600 6669
82 86 నుంచి 91 93 97 6700 23 37-ఎ
56 58 59 61 62 64 66 67 69 73 ను-బి
78 81 83 87 6914 15 17 18 22 24
26 28 29 30 31 34 35 36 39 40 42
45 47 62 7186 87 88 91 92 95 96
99 7200 01 03 04 08 09 12 14 16
నుంచి 20 26 27 29 నుంచి 32 34 37 42
49 67 7363 69 76 78 96 7404 01-ఎ
92 04 06 08 12 13 16 18 7570 71 76
78 80 81 84 89 91 94 95 96 97 98
7600 01 02 03 05 76 78 79 80 81
86 89 91 93 94 96 7703 05 07 08 10
12 15 18 22 7843 8039 91 99 8102
05 08 12 18 19 21 25 26 28 32 34
37 38 39 49 55 83 8254 55 56 57
59 62 65 66 67 68 69 72
73 75 76 77 81 82 83
84 83 87 8738 39 41 43 45 49 53
57 61 63 65 75 76 77 78 84 85 86
87 88 90 94 97 98 8804 05 11 15
20 28 29 34 35 36 39 41 59 60 8910
13 14 15 20 23 27 28 29 34 35 36
39 42 45 47 49 50 51 56 57 58 59
61 62 64 67 9039 9100 01 02 05 11
14 15 17 19 23 28 28 29 34 35 9315
17 18 19 21 23 24 26 27 30 31 35 37
38 43 58 62 9551 53 55 57 62 67 71 79
80 84 90 91 92 95 9643 44 45
48 50 57 60 9721 26 28 29 32 39 42
44 49 53 54 55

జియాలజీ : 5042 46 48 54 55 55-ఎ
5127 8054 56 57 58 59 62 63 64 66
67 68 69 74 77 78 86 9529 30 32 35
39 41 42 47 48 49

అగ్రికల్చర్ : 6457 62 63 65 66 71
73 77 78 80

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు : 4305 58 61
4417 4582 4920 5138 40 5235 41 42
45 43 50 62 85 91 5333 15 16 25
35 51 67 72 87 89 98 5403 5663
6197 6210 16 6341 45 6452 6596 99
6614 29 35 57 66 84 6701 02 6837
6954 55 7444 7344 45 60 7668 82
83 90 99 7700 06 8022 60
8110 23 8298 8350 51 55 61
64 73 85 86 94 95 8727 8843
9152 9243 51 74 79 82 91 9310
25 28 34 39 9473 88 9511 50 94
9638 39 40 41 43 47 51 56 9734
36 38 52

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను విలిపివేశారు.
4534 48 49 58 99 4919 5013 5101
02 5302 44 5414 5680 5710 22 5886
5949-ఎ 6008 19 6113 20 21 64 6248
6340 79 96 6458 61 6535 6615 94
6703 6840 73 83 7394 7157 58 84
7326 7405 8116 8297 8391 8598 8660
8727 8323 8940 9953 60 9108 67
9251 31 9539 11 9731 43

హోం సైన్స్

పూర్తి పరీక్ష : 9781 84 87 93 9801 03 నుంచి 08
పార్టు I : 9769 74
ఇంగ్లీష్ : 9772 మాత్రమే
సెకండ్ లాంగ్వేజి : 9771 73 78 95 96 99
పార్టు II : 9772 93 94 95 96 99
ఫిజిక్స్ : 9769 71 73 74 75 76 78 79 82 83
కెమిస్ట్రీ : 9769 74 76 80 83 85
హోం ఎకనమిక్స్ : 9757 58 59
ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని విలిపివేశారు : 9802

ఎం. కాం. (ప్రీవియస్)

ప్యాసైనవారు : 1512 నుంచి 15 17 నుంచి 38 40 నుంచి 43 45 43 నుంచి 53

ఎం. ఎస్‌సి. (టెక్)

అప్లయిడ్ ఫిజిక్స్-మొదటి సంవత్సరం
జర్మన్ : 791 95 96 97 99 800 02 03 04 06 08
ఎకనమిక్స్, బిజినెస్ మేనేజిమెంట్ : 788 99 91 95 నుంచి 800 02 03 04 06

రెండవ సంవత్సరం పార్టు I

ప్యాసైనవారు : 809 14 17 20 నుంచి 30.

మూడవ సంవత్సరం - ఫైనల్ (పార్టులు) I & II

డిస్టింక్షన్‌తో ఫస్టు క్లాస్ : 845 846
ఫస్టుక్లాస్ : 818 32 33 36 37 38 39 41 42 44 51
సెకండ్ క్లాస్ : 831 34 35 40 43 47 నుంచి 50

అప్లయిడ్ జియాలజీ

మొదటి సంవత్సరం పూర్తి అయిన తర్వాత
జర్మన్ : 987 88 89 91 92 93 95
ప్యాసైనవారు : 984 85 87 నుంచి 96.

(మిగతా 8 వ పేజీలో)

* ప్రసవించేదాకా *
ప్రెగ్నిటోన్
(రిజిష్టర్డు) ఉపయోగము.

ప్రథమ మాసముల వేవిళ్ళ బాధలు, మధ్య మాసముల అకాల గర్భస్రావ భయము, నీరసము, దడ, తర్వాత మాసముల పీడుపూపుట క్షీణము ఏడవమంచి గర్భిణి స్త్రీలను రక్షించును, సుఖప్రసవమునకు అనుకూలించును.
అన్ని మందుల షాపులలో దొరకును.
ఓషధి ఫార్మస్యుటికల్స్, గుడివాడ.


ఉత్తమచికిత్స
ఏకారణముల చేతనైనా దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే 15 పైసల స్టాంపుతో మమ్ములను సంప్రదించండి :
డా. ఎ. పూర్ణచంద్రరావు.
N.D.F.N.F.U. (Ceylon) R.A.M.P.
సెక్సు స్పెషలిష్టు

కృష్ణా జిల్లా పరిషత్ అసిస్టెంటు ఇంజనీరు ఆఫీసు, గుడివాడ.

చిట్ టెండరు నోటీసు

నెం. 2/65-66 D/ 25.6.65.

కృష్ణా జిల్లా పెడన గుడివాడ రోడ్ ... 1965-66 సంవత్సరము రోడ్డు ... చేయుటకు 15 7.65 వ తేదీ ... [illegible]

ఇట్లు
(సం) పి. మంగయ్య.
అసిస్టెంటు ఇంజనీరు.
జిల్లా పరిషత్ కృష్ణా, గుడివాడ.

బాలజ్యోతి

(5 వ పేజీ తరువాయి)

ఆ వెనక మెరుపు తీవెలా మెరవబోతూ తెల్లని బట్టలతో బామ్మ.

కాంతి వదుని చెయ్యి ఊపుతూ అంది బామ్మ "నాయనా! మీ ఇద్దరు ఒకరికొకరు సాటి అవుతారు. ఆ గంగడు మాత్రం వరాయి వాడు; వాడికోసం ఇలా కొట్టుకోవడం తగదు. ఆ దొగ్గుని మాత్రం అనుకోకుండా వదిలింది పొరపాటున."

అదికాదు బామ్మా : ఈ రాస్కెల్ బుజ్జి లేదూ" అంటూ బుజ్జిపేరుతు వెళ్ళబోయాడు.

"బాబూ! నాయనా! రవీ కల వచ్చిందా! మెలకువ తెచ్చుకో" అంటూ లేపిన బామ్మను చూసి ఆశ్చర్యపోయాడు."

"అదేమిటిబామ్మా: అలా చూస్తావు బుజ్జిగాడూ, గంగడూ ఏరీ?" అంటూ ఆశ్చర్యంగా అడిగాడు రవి.

"ఇంగోరా బుజ్జి దు ఉన్నాడు. రాత్రివేళ గంగడు ఎలా వస్తాడు?"

అది కల అని తెలుసుకున్న రవికి నవ్వు వచ్చింది. జరిగిందంతా బామ్మకు చెప్పాడు.

"ఆ మాటలు విన్న బామ్మ వాడి కల నిజమే అంది" అవును! మీ ఇద్దరూ కృష్ణార్జునులే. పాపం. ఆ వెర్రి గంగడిని మాత్రం దేవు ఏమీ చేయకు. ఇక ఈ మంచి సీల్లు రాగి పడుకో; పొద్దునే బడికి వెళ్ళాలి కదా!" అంటూ రవిని పడుకోబెట్టింది.

ఆకాశవాణి

సోమవారం, జులై 5

[శక 1887 ఆషాఢ 14]

విజయవాడ

357.1 మీ [840 కిలో సై]

ఉ 6.30 శుభోదయం, 6.40 ఇంగ్లీషులో వార్తలు, 6.45 భక్తిరంజని (హైదరాబాద్ మంచి రిలే), 6.55 సూక్తి ముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 చతురంగం, 7.30 శిరీష్ కుమారి, 8.00 ఇంగ్లీషులో వార్తలు, 8.15 లలిత సంగీతం (హైదరాబాద్ మంచి రిలే), 8.30 హైదరాబాద్ వలె, మ 11.30 గానసుధ, 11.45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌మంచి రిలే). 12.05 వేణువు, 12.15 వార్తలు-వ్యాఖ్యలు, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 నేటి అతిథి రామమోహన్ : వీణ, 1.30 లలితసంగీతం, 1.50 తెలుగులో వార్తలు, సా 6.00 స్థానిక ప్రకటనలు. 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ మంచిరిలే), 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 సంగీతకచేరి (హైదరాబాద్ మంచి రిలే), 8.40 లలిత సంగీతం, 8.55 నేటి విశేషం, 9.00 ఇంగ్లీషులో వార్తలు, 9.25 విరామ సంగీతం 9.55 రసమయి (మద్రాస్ మంచిరిలే), 10.00 భక్తిరంజని (విజయవాడ మంచి రిలే). 10.30 ఇంగ్లీషులో వార్తలు. 10.35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ [740 కిలో సై]

ఉ 6.30 సుప్రభాతం, 6.40 ఇంగ్లీషులో వార్తలు, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తి ముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంకీర్తనం, 7.30 పి. వరలక్ష్మి, 8.00 ఇంగ్లీషులో వార్తలు, 8.15 లలిత సంగీతం, 8.30 బాపూరావ్ జోషి : ఖయాల్ మ 11.45 ఉన్నత పాఠశాలలకు, 12.30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ మంచి రిలే), 1.00 బాపూరావ్ జోషి : ఖయాల్, 1.30 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.20 ఇందిరాబాయ్ ఖిల్కర్, సా 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం, 6.20 హైదరాబాద్ బి వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ బి వలె, 7.15 హైదరాబాద్ బి వలె, 8.40 వేదపఠనం, 8.55 విరామ సంగీతం, 8.55 నేటి విశేషం, 9.00 ఇంగ్లీషులో వార్తలు, 9.30 శాస్త్రీయ సంగీత్, 9.45 రసమయి (మద్రాస్ మంచిరిలే), 10.00 భక్తిరంజని (విజయవాడమంచి రిలే). 10.30 ఇంగ్లీషులో వార్తలు. 10.35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ [3355 కిలో సై]

ఉ 6.30 హైదరాబాద్ ఎ వలె, 8.00 హైదరాబాద్ ఎ వలె, మ 11.45 హైదరాబాద్ ఎ వలె, 12.30 హైదరాబాద్ ఎ వలె, 1.00 పి. వరలక్ష్మి, 1.30 హైదరాబాద్ ఎ వలె 2.01 కె. ఆర్. సుబ్బలక్ష్మి నటేశన్, సా 6.00 హైదరాబాద్ ఎ వలె, 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 ఎన్. వి. సత్యనారాయణ, 8.40 హైదరాబాద్ ఎ వలె, 9.15 లలితసంగీతం. 9.30 వి.హెచ్. ఖాన్కర్, 9.45 హైదరాబాద్ ఎ వలె, 10.35 వాతావరణ సూచన జన గణ మన; ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

మీ 410.7 [720 కిలో సై]

ఉ 6.45 మంగళగానం, 7.30 సుందరవల్లి శ్రీనివాసన్, 8.00 మధుర గీతం, మ 1.30 గానమంజరి, 1.50 గీత మంజరి, సా 5.30 ఎన్నపాదం వి. రామచంద్రన్. 7.30 మద్రాస్ బి వలె, 8.00 సుందరవల్లి శ్రీనివాసన్, 8.30 భక్తిపాటలు, 9.00 కదంబం, 9.30 ఎం. చంద్రశేఖరన్ : వయొలిన్, కె. ఉంజామణి ; మృదంగం, 10.30 వాతావరణ సూచన, ... ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ [1420 కిలో సై]

ఉ 6.40 ఇంగ్లీషులో వార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు 7.30 మద్రాస్ ఎ వలె, 8.00 ఇంగ్లీషులో వార్తలు, మ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.00 కదంబం, 1.30 ఇంగ్లీషులో వార్తలు, 1.40 గీతమంజరి, 1.50 తెలుగులో వార్తలు, 2.00 మధురగీతం, సా 6.00 ఇంగ్లీషులో వార్తలు, 6.30 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఇంగ్లీషు), 6.35 ఎన్నపాదం వి. రామచంద్రన్, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమాల, 7.30 శాకవాద్య కచేరి, 8.00 శ్రోతలు కోరిన పాటలు, 8.30 మద్రాస్ ఎ వలె. 8.55 నేటి విశేషం, 9.00 ఇంగ్లీషులో వార్తలు. 10.30 ఇంగ్లీషులో వార్తలు, 10.35 జన గణ మన, ప్రసార సమాప్తి.

వర్గీకృత ప్రకటనలు

ఏజంట్లు కావలెను

1966 సంవత్సరపు ఆఫ్‌సెట్ క్యాలెండర్లు అమ్ముటకు ఏజెంట్లు కావలెను.
వివరములకు :
ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి.
Hindustan Calendar MFG: Co.,
8/336, COCHIN - 2.

కావలెను

విశ్వోదయ వారిచే ఉన్నత పాఠశాల, కావలి. (నెల్లూరు జిల్లా)

ఈ క్రింది ఉద్యోగాలకు 9-7-65 వ తేదీకి ఈ క్రింది సంతకందారునకు చేరేటట్టు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు కాపీ నెల్లూరు జిల్లా విద్యాధికారికి పంపాలి. విద్యాధికారికి పంపే కవరుమీద "కనిగిరి కరెస్పాండెన్స్" అని వ్రాయాలి.

1. సోషల్‌స్టడీస్ అసిస్టెంట్
2. తెలుగుపండిట్ గ్రేడ్ I.
3. తెలుగుపండిట్ గ్రేడ్ II
4. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. (లోయర్ గ్రేడ్)

ప్రభుత్వ రేట్ల ప్రకారం జీతం, మరియు కరువుభత్యం ఇవ్వబడతాయి.

కావలి. (సం) డి. రామచంద్రారెడ్డి,
2.7.1965. కరెస్పాండెంట్.

టెండరు నోటీసు

వరంగల్లులో మెయిన్‌రోడ్ బిల్డింగును నిర్మించడానికి ఎ మరియు బి క్లాసు పి.డబ్ల్యు.డి. కాంట్రాక్టరులనుంచి, ప్రముఖ సంస్థలనుంచి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

కాంట్రాక్టు మొత్తం రు. 1,80,000/-
ఎర్నెస్టుమనీ డిపాజిట్ రు. 4,500/-
టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 5-10
కాంట్రాక్టు పద్ధతి తె.2
పని పూర్తిచేయవలసిన గడువు 8 నెలలు
టెండర్లు తీసుకొనే తేదీ 26.7.65 సాయంత్రం 3 గంటలకు.

టెండరు షెడ్యూలు అమ్మే తేదీలు 16.7.65 నుంచి 26.7.65

టెండరు షెడ్యూలుకై అభ్యర్థనలు స్వీకరించే చివరి తేదీ 15.7.1965

ఇతర వివరాలను ఆఫీసు పనిచేసే ఏ రోజునైనా ఆఫీసు వేళలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు హైదరగూడ, హైదరాబాదు లేక అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్ ఇంజనీరింగ్) సబ్ డివిజన్, కోపరేటివ్ మిల్క్ సప్లయి స్కీమ్, వరంగల్లునుండి పొందవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు,
హైదరాబాదు.

'కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో చర్చలు జరిపే ప్రశ్న లేదు'

మద్రాసు, కేరళ, కలకత్తాల వలె అది ఇండియాలో భాగమని శ్రీ నందా స్పష్టీకరణ

శ్రీనగర్, జూలై 2— కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో భారతదేశం సంప్రతింపులు జరపబోదని కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు పునరుద్ఘాటించారు.

పాకిస్తాన్‌తో శాంతియుతంగా వ్యవహరించడానికి, స్నేహితులుగా ఉండడానికి మనం సంసిద్ధంగా ఉన్నామని, కాశ్మీర్‌కు సంబంధించినంత వరకు సంప్రతింపులు జరిపే సమస్య లేదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు, కార్మిక సంఘాల ప్రతినిధులతో కూడిన బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ కలకత్తా, మద్రాసు, కేరళవలె కాశ్మీర్ కూడా భారతదేశంలో భాగమేనన్నారు.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపాలన్న వినాదలను ఆయన ఖండించారు. కాశ్మీర్ ప్రజలు తమ భవిష్యత్తును తాము శాశ్వతంగా నిర్ణయించుకున్నారన్నారు.

కాశ్మీర్ ప్రజల పురోగతికి పనిచేయడం అవసరమని, రాష్ట్ర అభివృద్ధికి ఆటంకాన్ని కలిగించే వినాదాలు అవసరం లేదని ఆయన అన్నారు.

దేశరక్షణకు, ప్రాదేశిక సమగ్రతకు ఏటి త్యాగాన్నయినా చేయడానికి దేశప్రజల కృతనిశ్చయాన్ని పునరుద్ఘాటిస్తూ భారతదేశంలోని ఏ అంగుళం భూభాగం మీద కూడా దురాక్రమణదారులెవరైనా పాకిస్తాన్‌లు కలుగచేసుకోవడానికి అనుమతించరని ఆయన తెలియజేశారు.

కాశ్మీర్ మొత్తం భారత దేశంలో అంతర్భాగమన్నది స్పష్టమయిందని శ్రీ నందా అన్నారు. చాలాకాలం క్రితం కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపాలన్న సమస్య ఉత్పన్నమైందని భారతదేశం ఉదారపూర్వకంగా కొన్ని షరతులతో దానిని అంగీకరించిందని, అయితే ఈ షరతులను నెరవేర్చడం జరగలేదని ఆయన అన్నారు.

అప్పటి నుంచి పరిస్థితులు మారినాయని భారత దేశానికి వెన్నుపోటు పొడిచిన చైనాతో పాకిస్తాన్ కుమ్మక్కు చేయడం జరిగిందన్నారు.

జమ్మూ, కాశ్మీర్‌లు ఎదుర్కొంటున్న ప్రముఖ సమస్య ఆర్థికాభివృద్ధి అని శ్రీ నందా అన్నారు. ప్లెబిసైట్ జరపాలని వినాదాలు లేవనెత్తడంద్వారా కొందరు వ్యక్తులు ఈ కార్యక్రమంలో అవరోధం కలిగిస్తున్నారన్నారు.

మత రహిత జీవన విధానానికి భారతదేశం బద్ధమయిందన్నారు. కాశ్మీర్ నిర్వహించవలసిన పాత్రను ఆయన వివరించారు.

జమ్మూ, కాశ్మీర్‌లో కాంగ్రెస్ సంస్థను విస్తరింపచేయడం విషయం ప్రస్తావిస్తూ ఈ విషయంలో కృషి చాలావరకు కొనసాగిందని, రాష్ట్రంలో కాంగ్రెసు విభాగాన్ని నెలకొల్పడంలో కొంతజాప్యం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెసుకు, జాతీయ మహాసభకు ఏవైనా భేదాలు ఉన్నా అవి కేవలం పేరులోనేగాని ధ్యేయంలోను, కార్యక్రమంలోను కాదన్నారు. అందువలన భారతదేశంలో కాశ్మీర్ అంతర్భాగమని విశ్వసించేవారంతా ఒక సంస్థలో పనిచేయాలన్నారు. కాంగ్రెసుతో జాతీయ మహాసభ విలీనం కావడం హర్షదాయకమన్నారు. కాంగ్రెసువారికిగల కర్తవ్యాన్ని ఆయన వివరించారు. భారత కమ్యూనిస్టులను తీవ్రంగా విమర్శించారు.

12 వేల మంది హాజరయిన ఈ సభలో ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెసుపార్టీ కృషి చేయగలదన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సైయద్ మీర్ ఖాసిం కూడా ప్రసంగించారు.

పరిపాలనా సామర్థ్యం

పెంపుదలకు ఆకస్మిక తనిఖీలు అవసరమని శ్రీ నందా సూచన

శ్రీనగర్, జూలై 2— పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి పర్యవేక్షణ ఆకస్మిక తనిఖీలు అవసరమని కేంద్ర హోం మంత్రి శ్రీ జి.ఎల్.నందా నేడు సూచించారు.

ఈ పద్ధతి ప్రస్తుతం ఆచరణలో లేదని అయితే దాన్ని పునరుద్ధరించవలసిన అవసరం కలదని ఆయన అన్నారు.

ఉత్తర ప్రాంతీయ మండలి రెండురోజుల సభ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వాలకు పరిపాలనా సంస్కరణలకు సిఫారసులు చేయడానికి స్థాయీ సంఘాన్ని ఏర్పాటుచేయాలని ఈ మండలి నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, డెవలప్‌మెంటు కమిషనర్లు ఉండే ఈ కమిటీ ఈ ప్రాంతంలో ప్రధాన సమస్యలను గురించి పరిశీలిస్తుంది.

పరిపాలనా సామర్థ్యాన్ని పెంచడం, ప్రజల సంతృప్తి కలుగచేయడం ఈ కమిటీ లక్ష్యం కావాలని శ్రీ నందా ఉద్ఘాటించారు.

పైకమును చూసి పరిష్కరించడంలో జాప్యాన్ని తొలగించడానికి తగుచర్యలను రూపొందించాలని, ప్రజల సాధక బాధకాలను పరిశీలించడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆయన పేర్కొన్నారు.

కొన్ని కఠినమైన కాలాలలో నమూనా సర్వేలు చేసి, వారి సమస్యలను కనుగొని అంతకు తగిన సంస్కరణలను సిఫారసు చేయాలని శ్రీ నందా సూచించారు.

రక్షణ అవసరాలకు అధికప్రాధాన్యమివ్వాలని ఈ మండలి అంగీకరించింది.

కలకత్తాలో కుంభవృష్టి

ట్రాములు, విమానాల రాకపోకలకు అంతరాయం

కలకత్తా, జూలై 2— నేటి ఉదయం నగరంలో కుండపోతగా వర్షం కురియడంతో నేటి సాయంత్రం వరకు పౌర జీవితం స్తంభించిపోయింది.

రోడ్లపై మోకాటిలోతు నీరు నిలిచి, ట్రామ్, బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. కొన్ని ప్రాంతాలు చెరువులుగా మారాయి, విమాన రాకపోకలకుకూడా అంతరాయం కలిగింది.

ఇక్కడ ఉదయం 5.15 నుంచి 8.00 గంటలకు పైగా దాదాపు ఎనిమిది అంగుళాల వర్షం కురిసినట్లు అలిపూర్ వాతావరణ పరిశోధన కార్యాలయంలో రికార్డు అయినది.

గత 24 గంటలలోను బంకోరా, బుర్ద్వాన్ మాల్డా, డార్జిలింగ్, బరంపూర్‌లలో కూడా కుండపోతగా వర్షం కురిసింది.

విద్యా సంఘం నివేదిక

హైదరాబాద్, జూలై 2— కేంద్ర ప్రభుత్వం నియమించిన విద్యా సంఘంవారు తమ నివేదికను వచ్చే సంవత్సరం మార్చి ఆఖరు నాటికి సమర్పించగలరని భావిస్తున్నారు.

ఈ విషయాన్ని సంఘం చైర్మన్ డాక్టర్ డి. ఎస్. కొఠారి నేడిక్కడ తెలియజేశారు.

కచ్ ఒప్పందంపట్ల శ్రీ జయప్రకాశ్ సంతృప్తి

కలకత్తా, జూలై 2— రాన్ ఆఫ్ కచ్‌పై ఇండియా, పాకిస్తాన్‌ల ఒప్పందం కుదుర్చుకొన్న తీరుపట్ల సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు సంతృప్తి వెలిబుచ్చారు.

గౌహతినుంచి ఢిల్లీకి వెడుతూ డమ్‌డమ్ విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ "ఈ ఒప్పందం ఈ దేశాల మధ్యగల మిగతా వివాదాల పరిష్కారానికి కూడా తోడ్పడగలదని నేను ఆశిస్తున్నాను" అని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

అయిదేళ్లలో హిమాలయ ప్రాంతాన్ని దర్యాప్తు జరపడానికి జర్మన్ పరిశోధన బృందం నిర్వహిస్తున్న కార్యక్రమం వచ్చే అక్టోబర్‌నాటికి పూర్తి అవుతుందని మద్రాసు [illegible]

వర్గీకృత ప్రకటన

కోర్టు నోటీసు

విజయవాడ సబు కోర్టులో

O. S. 42/59 E.P. 61/64

చవలవాడ పున్నయ్య - D. H. R.

And

మన్నెం సూర్యనారాయణరావు వగైరా - JDRS

యీ క్రింది ఆస్తిపేరు షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను పై కోర్టువారివల్ల ది. 5-7-66 న వేలం వేయబడును. కనుక వలయువారు పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు

కృష్ణా డి॥ నందిగామ తా॥ రి॥ నారి ములాకా చట్టన్నపేరం గ్రామంలోని 1 to 4 J. D. RS. కు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కిరాయితంటి యీ డిక్రీవాక్కింద వేలం కావలసిన స్థిరాస్తి వివరం.

(1) Rs. No. 35/1 లోని మెర్క భూమి య॥ 10.66 టు.

(full Extent) కిమ్మతు రూ. 2500/-.

(2) Rs. 45/2 లోని మెర్క భూమి య 2.34 టు.

(full Extent) కిమ్మతు రూ. 1170/-.

(3) Rs. 46/1 లోని మెర్క భూమి య 3.53 టు

(full Extent) కిమ్మతు రూ. 1170/-.

చిత్తగించవలెను.

పత్తిపాటి వెంకటసుబ్బారావుగారు,
D. H. R. అడ్వకేటు.

వింబుల్డన్ టెన్నిస్:

పురుషుల సింగిల్స్ చాంపియన్ షిప్ ఎమర్సన్ కైవసం

లండన్, జూలై 2— వింబుల్డన్ టెన్నిస్ చాంపియన్ షిప్ పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో రాయ్ ఎమర్సన్ గెలిచారు. ఆస్ట్రేలియాకు చెందిన ఎమర్సన్ ఈ చాంపియన్ షిప్‌ను గెలుచుకొనడం వరుసగా ఇది రెండవ సంవత్సరం. ఆయన మరొక ఆస్ట్రేలియన్ ఫ్రెడ్ స్టోలేను 6-2, 6-4, 6-4 తేడాతో ఓడించారు.

అమెరికా విదేశాంగ నీతిపై న్యూయార్క్ మేధావుల విమర్శ

పదవికి రాజీనామా చేయవలసిందిగా స్టీవెన్సన్‌కు విజ్ఞప్తి

న్యూయార్క్, జూలై 2— వియత్నాంలో యుద్ధాన్ని తీవ్రతరం చేయాలన్న అమెరికా విధానానికి, డొమినికన్ రిపబ్లిక్‌లో అమెరికా సైనిక జోక్యానికి నిరసనగా తన పదవికి రాజీనామా చేయవలసిందిగా సమితిలో అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్‌ను న్యూయార్క్ సాహిత్య, నాటక, శాస్త్రీయ సంస్థలకు చెందిన 180 మంది మేధావులు కోరారు.

180 మంది మేధావులు శ్రీ స్టీవెన్సన్‌కు వ్రాసిన లేఖలో ఇలా పేర్కొన్నారు:

మేము తోటి పౌరులుగా ఈ లేఖ వ్రాస్తున్నాము. వియత్నాంలోను, డొమినికన్ రిపబ్లిక్‌లోను మన ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను మేము ఆందోళనతో గమనించాము. ఈ చర్యల ద్వారా సమితి ప్రణాళికను, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను, మానవత్వానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలను మన ప్రభుత్వం ఉల్లంఘించినది.

"సమితిలో మన ప్రభుత్వం ప్రతినిధిగాను, గతంలో అమెరికన్ ఆదర్శాల సాధనకు ధైర్యంగా నిలబడిన వ్యక్తిగాను మిమ్మల్ని గురించి ఈ ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ అనుచిత విధానాలలో తమ పాత్ర ఏమిటో ఆలోచించవలసిందిగా కోరుతున్నాము. వియత్నాంలో యుద్ధాన్ని తీవ్రతరంచేయడం ద్వారా మాత్రమేగాక ఏకపక్షికంగా ఇతర దేశవ్యవహారాలలో సైనిక జోక్యం చేసుకొనడం ద్వారా మన ప్రభుత్వం సమితిని బలహీనపరచుచున్నది.

జర్నలిజం పునశ్చరణ తరగతులు

ఉస్మానియా విశ్వవిద్యాలయంవారి ముగింపు ఉత్సవంలో శ్రీ రాజన్ ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 3— ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖవారు ఎడిటింగ్, రిపోర్టింగ్‌లలో వారం రోజులపాటు నిర్వహించిన పునశ్చరణ తరగతులు నిన్నటితో ఇక్కడ ముగిశాయి.

మద్రాసు "మెయిల్" ఎడిటర్ శ్రీ వి. పి. వి. రాజన్ ముగింపు ఉపన్యాసం చేశారు.

దిన పత్రికల పత్రికా వ్యాసంగానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలపై ఉపన్యాసాలు, గోష్ఠులు మొదలైనవి ఏర్పాటు చేశారు. ఈ పునశ్చరణ తరగతులలో 50 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఈ కోర్సుకు హాజరయిన వారందరికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి సర్టిఫికెట్లు ఇచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ జర్నలిజం శాఖ పనిచేస్తున్నతీరుని, ఆ శాఖ అధిపతి శ్రీ ఎస్. ఎ. గోవిందరాజన్‌ను శ్రీ రాజన్ ప్రశంసించారు.

సాధారణంగా జన్మతహా జర్నలిస్టు కాకపోయినా వార్తాపత్రికా కార్యాలయంలో పని చేయడంవల్ల జర్నలిస్టుగా రూపొందుతారన్నారు.

విశ్వవిద్యాలయం శాఖలు యువకులను ఈ వృత్తికి పరిచయం మాత్రమే చేస్తాయని ఆ తర్వాత శ్రమించి పని చేయడంవలన నైపుణ్యం సంపాదించుకోగలుగుతారని ఆయన అన్నారు.

సమర్థతతో తమ విధులను నిర్వర్తించగల జర్నలిస్టు ఈనాడు దేశానికి కావాలని తాను భావిస్తున్నట్లుగా శ్రీ రాజన్ చెప్పారు. జర్నలిస్టు లక్షణాలను వివరిస్తూ అధ్యయనం, వర్ణనా సామర్థ్యం వంటివి వుండి అవసరమన్నారు.

రాజకీయ నాయకుల ఉపన్యాసాలను యథాతథంగా సుదీర్ఘంగా వార్తాపత్రికలలో ప్రచురించే తీరును ఆయన విమర్శించారు. భారత దేశానికి సంబంధించిన మంచి వార్తలకు ప్రాముఖ్యం ఇవ్వాలన్నారు.

పునశ్చరణ తరగతులను నిర్వహించడంలో సహకరించినవారికి, శ్రీ రాజన్‌కు శ్రీ గోవిందరాజన్ హృదయపూర్వక ధన్యవాదాలర్పించారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి రష్యా తోడ్పాటు

మాస్కోనుంచి వచ్చిన వెంటనే డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, జూలై 2— దేశంలో థర్మల్ విద్యుత్కేంద్రాల నమూనాలను రూపొందించడంలో సహాయపడడానికి త్వరలోనే సోవియట్ నిపుణుల బృందం భారత దేశానికి రాగలదని కేంద్ర విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

దేశంలో థర్మల్ కేంద్రాల నమూనాలను సిద్ధపరచే సంస్థను నెలకొల్పుతారని, ఈ రంగంలో రష్యన్ నిపుణుల అనుభవం మిక్కిలిగా ఉపకరించగలదని డాక్టర్ రావు చెప్పారు. ఆయన రష్యాలో పర్యటించి తిరిగి వచ్చారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో 600 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి పరికరాలను ఇస్తామని భారత దేశానికి రష్యా వాగ్దానం చేసిందని మంత్రి చెప్పారు.

విద్యుత్ ఉత్పత్తిని పెంపొందించుకోవడంలో భారతదేశానికి విరివిగా సహాయం చేయడానికి రష్యా సంసిద్ధంగా ఉన్నదని ఆయన పత్రికావిలేకరులకు చెప్పారు.

రష్యాలో భారీ తరహా ప్లాంటులను నెలకొల్పి ప్రజలకు చౌకధరలకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారన్నారు.

భారతదేశంలో కూడా విద్యుచ్ఛక్తి అభివృద్ధి కంట్రోలు విషయాలలో కేంద్రం ప్రముఖపాత్ర నిర్వహించాలన్నారు.

సగటు ఓల్టేజీ శక్తిని 220నుంచి 500లకు పెంపొందించుకోవాలన్నారు.

పూరీలోని ప్రసిద్ధ జగన్నాథ దేవాలయ నిర్వహణ విధానంలో కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టే విషయమై ఒరిస్సా ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది.

"ఇండియా, పాకిస్తాన్‌ల మిత్రులకు హర్షకారణం"

కచ్‌లో యుద్ధవిరమణ ఒప్పందంపై బ్రిటిష్ కామన్వెల్త్ కార్యదర్శి ప్రకటన

లండన్, జూలై 3— రాన్ ఆఫ్ కచ్‌పై ఇండియా పాకిస్తాన్‌ల ఒప్పందం ఉభయ దేశాల మిత్రులకు, శ్రేయోభిలాషులకు అత్యంత సంతృప్తికరమైనదిగా వుండాలని బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఆర్థర్ బాటమ్లే పేర్కొన్నారు.

కామన్వెల్తు పత్రికా విలేకరుల సంఘం ఆయన గౌరవార్థం యిచ్చిన విందు సందర్భంలో శ్రీ బాటమ్లే మాట్లాడుతూ, సంప్రతింపులను నిగ్రహంతో దీర్ఘకాలంపాటు నిర్వహించిన వారికేగాక, కామన్వెల్తు సంబంధాలు గణనీయమైనపాత్ర నిర్వహించడం దృష్ట్యా ప్రశంసార్హమని అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య మరింతగా సత్సంబంధాలు ఏర్పాటుకు ఇది ఒక ముందడుగని భావించవచ్చునని ఆయన అన్నారు.

ఇతర భేదాల పరిష్కారానికి కూడా ఈ రెండు దేశాలు కృషిచేయగలవని ఆశిస్తున్నామని అన్నారు.

కచ్ సమస్యపై ఒప్పందం కుదరకపోయిన పక్షంలో అది పెద్ద యుద్ధంగా పరిణమించి వుండేదని ఆయన అన్నారు. కామన్వెల్తు ప్రధానుల సభవల్ల ఉభయదేశాల అభిప్రాయాలను మరింతగా నిర్మొహమాటంగా బ్రిటిష్ మధ్యవర్తులు తెలుసుకొనడానికి అవకాశం లభించినదని శ్రీ బాటమ్లే అన్నారు.

రొడీషియా సమస్యను గురించి ఆయన ప్రస్తావించి, ఇప్పుడు లండన్, శాలిస్‌బరీల మధ్య జరుగుతున్న సంప్రతింపులను నిరవధికంగా కొనసాగించడం సాధ్యపడదని అన్నారు.

దక్షిణ అరేబియాలో బ్రిటన్ 25 వేల సైన్యాన్ని వుంచినదని అదేవిధంగా రొడీషి

(మిగతా 2 వ పేజీలో)

రష్యాచే మరొక రోదసీ నౌక ప్రయోగం

మాస్కో, జూలై 2— సోవియట్ యూనియన్ వరుసగా ప్రయోగిస్తున్న "కాస్మాస్" వరుసలో భాగంగా నేడు కొత్తరోదసీ నౌకను ప్రయోగించింది. దీని పేరు "కాస్మాస్ 70" అని సోవియట్ వార్తాసంస్థ టాస్ తెలియజేసింది.

ఈ ఉపగ్రహంలో రేడియో ట్రాన్స్‌మిటర్ శాస్త్రీయ పరికరాలు కలవని ఆ వార్తా సంస్థ వివరించింది.

ఈ శాస్త్రీయ పరికరాల ద్వారా అంతరిక్షానికి సంబంధించిన సమాచారాన్ని భూమిపైకి పంపడానికి ఏర్పాట్లు చేశారు. నౌకలోని పరికరాలు మామూలుగా పనిచేస్తున్నవని టాస్ తెలియజేసింది.

డాక్టర్ జయంతి ధర్మతేజ రేడియో ప్రసంగం

హైదరాబాద్, జూలై 3— హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంనుంచి డాక్టర్ జయంతి ధర్మతేజ రేపు రాత్రి 8 గంటలకు "విద్యుచ్ఛక్తి అభివృద్ధి-ఆంధ్రదేశంలో పారిశ్రామికీకరణ" అన్న అంశంపై ఆంగ్లంలో ప్రసంగిస్తారు.

ఐదవ ఉక్కు ఫ్యాక్టరీ

(1 వ పేజీ తరువాయి)

వ్యయం వెదుగుతుందని ఈ నిపుణులు సూచించారు.

విశాఖపట్నంలోగల అనువైన వనరులు

ఉక్కు ఫ్యాక్టరీస్థాపనకు విశాఖపట్నమే అన్నింటిలోకి తగినదని సిఫారసు చేయడానికి ఈ నిపుణుల బృందం మరికొన్ని కారణాలను పేర్కొన్నది: గత 15 సంవత్సరాలుగా ప్రపంచ మంతటా సముద్రతీర ప్రాంతాలలోనే ఉక్కు ఫ్యాక్టరీల స్థాపన జరుగుతున్నదని బెల్జియం, ఫ్రాన్స్, ఇటలీ, జపాన్, బ్రిటన్, అమెరికా దేశాలను ఉదాహరణగా పేర్కొన్నది. ఆ దేశాలలో ఉక్కు పరిశ్రమలను సముద్రతీర ప్రాంతాలలో నెలకొల్పారని వారు పేర్కొన్నారు.

సముద్రతీరంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన వస్యమైనదంటూ వారు ఈ దిగువ పేర్కొన్న కారణాలను సూచించారు.

1. ఇతర ఉక్కు ఫ్యాక్టరీల అభివృద్ధి అయినప్పుడు సముద్ర ప్రాంతంలో వున్న ఈ ఫ్యాక్టరీ అవసరమయితే విదేశాలనుంచి దిగుమతి చేసుకొనే కోక్ బొగ్గుపై పూర్తిగా గాని, కొంతవరకుగాని ఆధారపడవచ్చు. దేశంలో బొగ్గుకు నానాటికి గిరాకి హెచ్చే అవకాశం వున్న కారణంగా విదేశాల నుంచి దిగుమతి కాగల బొగ్గుపై ఆధారపడి, దేశంలోని బొగ్గు గనులపై వత్తిడి తగ్గించవచ్చు.

2. ఉక్కు ఫ్యాక్టరీకి అవసరమైనపుడు విదేశాలనుంచి ముడి వస్తువులను దిగుమతి చేసుకొనడం ఎలాగూ తప్పదు కాబట్టి ఈ దిగుమతులకు సముద్రతీర ప్రాంతానికి హెచ్చు అవకాశాలు వుంటాయి.

3. ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే ఉక్కు, ఇనుము కడ్డీలు, తదితర వస్తువులను సులభంగాను, తక్కువ ఖర్చుతోను విదేశాలకు ఎగుమతి చేయవచ్చు. దీనివల్ల విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా పొదుపుచేయడానికి అవకాశం వుంటుంది.

4. ఇండియా సముద్రతీర ప్రాంతాలలోని ప్రధానమైన మార్కెటింగ్ కేంద్రాలకు లాభసాటిగా ఫ్యాక్టరీలో తయారయ్యే వస్తువులను సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేయవచ్చు.

5. విదేశాల నుంచి వచ్చే భారీ యంత్ర సామగ్రి రవాణాలో జాప్యాన్ని నివారించడం ద్వారా సముద్రతీర ప్రాంతాలలో ఉక్కు ఫ్యాక్టరీలను సకాలంలో నిర్మించవచ్చు. ఇంతేగాక యంత్రసామగ్రి రవాణా ఖర్చులు కూడా కలిసి రావచ్చు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 3— అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు విశాఖపట్నం ప్రాంతం అత్యంత అనువైనదని ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం సిఫారసు చేసిందనే వార్త పట్ల ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి హర్షం ప్రకటించారు.

ఈవార్తను ముఖ్యమంత్రికి తెలియజేయగా ఆయన "ఇది చాలా మంచివార్త. న్యాయమైన వాదన జయించినది. నేనెంతో సంతోషిస్తున్నాను" అని అన్నారు. ముఖ్యమంత్రి పట్టరాని సంతోషంతో వున్నట్లు కన్పించారు. అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని స్థాపించడం ద్వారా అసమానతను పాక్షికంగానైనా తొలగించడం సాధ్యపడగలదని, వెనుకబడిన ఆంధ్రలో పారిశ్రామికాభివృద్ధికి దోహదకరం కాగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరచారు.

ముఖ్యమంత్రి, ప్రధానికి, కేంద్ర ఉక్కు శాఖమంత్రి శ్రీ సంజీవరెడ్డికి, కేంద్ర ప్రభుత్వానికి ఆంగ్లో అమెరికన్ బృందం నివేదికను ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

విశాఖపట్నంవద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం కృషికి నిర్ద్వంద్వంగా దోహదం చేసిన ఆంధ్ర ప్రజలకు, శాసనసభ్యులకు, పత్రికలకు, అధికారులకు ఆయన కృతజ్ఞత తెలిపారు.

సముచిత నిర్ణయం

ఆంధ్రలో అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు ఆందోళన ఉద్యమానికి అధ్యక్షత వహించిన శ్రీ తెన్నేటి విశ్వనాథం విశాఖపట్నం వద్ద అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయంలో ఆంగ్లో అమెరికన్ బృందం సముచిత నిర్ణయం గైకొనడం పట్ల హర్షం ప్రకటించారు.

"విశాఖపట్నం వద్ద స్థాపించడం జరుగుతుందని నేను ఊహించాను. విశాఖపట్నం సమీపంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించగలరని శ్రీ సి. సుబ్రహ్మణ్యం 1963 లో స్పష్టమైన ప్రకటన చేశారు. అప్పుడు మనకు ఉక్కు ఫ్యాక్టరీ లభిస్తుందని పూర్తి విశ్వాసంతో వున్నాము. అయితే దాని తర్వాత అనవసరంగా ఆటంకాలను ఎవరుకల్పించారు. అది కూడా ఇప్పుడు తొలగిపోయినది'' అని శ్రీ విశ్వనాథం అన్నారు.

నివేదికను ప్రజల అభ్యర్థన మేరకు కేంద్రం ప్రకటించినందుకు ఆయన హర్షం ప్రకటించారు.

ఆభాణకం

(4 వ పేజీ తరువాయి)

సూర్యోపాస్తి నెరపడానికి పలావతి బాణుడు నియోగింపబడ్డాడు. అతడన్యాపదేశంగా—

"సుధీనా: పరాధీనోంపి విజృంభసే
మందేహ: సందేహ మావద్యతే."

అని శ్లేషించి భాషించినాడు. సుధీనా పరాధీనముగా నున్నాను. విజృంభించుచున్నావు. మందేహుడు సంశయస్థితిని పొందుతున్నాడు సుధీకిది అవమానమైనది. వెంటనే భోజుని వంక జూస్తూ

సుధివ స్త్వం కలాహీనామ్
సునోధీయం మర్త్యానామ్,
సుధీనో స్సోవ్యమర్త్యానామ్
సుధీరాహం మనస్వినామ్

నీవు (భోజుడు) కళల నెరిగిన వారికి పతువు, ఈతడు (బాణుడు) కల్హారావు వారికి పతుడు. అతడు (సూర్యుడు) దేవతలకు పతుడు. నేను, మనస్సుగలవారికి పతుగాలను", అని సమాధాన మిచ్చి ఇంకను ఆవేశం పట్టలేక తిరిగి "బాణ: కాణో భవతు" బాణుడొంటి (కన్ను) గలవాడగుగాక! అటూ పరమంచి వెడలిపోయింది. భోజరాజాదుల మొగాలు తెల్లబడ్డాయి.

తదాదిగా బాణుడు: కుభిక్షుడై నానాటికి కృంగికృశించి సాగిస్తున్న కాదంబరీ కావ్యరచన పూర్తికాకుండా కొన్నాళ్లు మూసెనట.

కువిందుని కోర్కె ప్రకారం సుధీర. అనందమతి, గ్రామ గ్రామమున. లోఙ్క వకస్తిని బటు పట ప్రదర్శనలు జరిపేవారు. ఇతఃపూర్వ మీరూపకమయిన ప్రదర్శనలు లేని కారణంచేత ఈ నూత్న పద్ధతి ప్రజలను ఆకర్షించి, ఆదరాభిమానాలు లభించి, బహుళ ప్రచారంలోకి వచ్చింది, నేటి తోలుబొమ్మలాటలకు ఇది బీజావాపన మంటూరు విజ్ఞులు.

ఈ అభాణకం కాళిదాసు యొక్క మహాత్వాన్ని ధారా నగరంలో వలుమార్లు ప్రదర్శింపబడింది. ఈ రచనాపథాపం మనస్సునకు [illegible] భోజ కాళిదాసు కూడా దృశ్యరూపాన కావ్యంలన్ని రచించి అటుతోనే రంగస్థలానికి ఎక్కించారు. ప్రత్యేకంగా రాజస్థానాలలో తాను కూడా ఒక పాత్రధారియై భోజప్రశస్తిని, కావ్యంతలమును ఆడుతూ నాటకకళకు వన్నె తెచ్చినాడని ప్రతీతివున్నది.

ఇక్కడొక సందేహం - కావ్యంతలముతో పాటు అభాణకమెందు కీనాడు కనబడదం టారా? అది కాలమూర్తి ప్రభావం. అడగక్కడ అడగండి. ఇట్టి మహోన్నత చరిత్రల నెన్నింటిని తన పొట్టను పెట్టుకొన్నాడో తెలుసునా?

భద్రాచలం రోడ్డు వంతెన

జులై 13 వ తేదీన రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, జూలై 3— భద్రాచలంలో రోడ్డు వంతెనను ఈ నెల 13 వ తేదీన రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేస్తారని తెలుస్తున్నది.

60 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఈ రోడ్డు వంతెన ఈ నెల 13 వ తేదీ ఉదయం 9-30 గంటలకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం జరుపుతారు. తరువాత ఆయన దేవాలయాన్ని సందర్శిస్తారు. ఆయనకు సర్వ లాంఛనాలతో దేవాలయాధికారులు స్వాగతమిస్తారు.

దేవాలయ ముఖ మంటపానికి రాష్ట్రపతి శంకుస్థాపన జరుపుతారు. అరోజే బయలుదేరి కొత్తగూడెం వెడుతూ కిన్నెరసాని ప్రాజెక్టును, కొత్తగూడెం థర్మల్ స్టేషన్‌ను రాష్ట్రపతి పరిశీలిస్తారు.

రాష్ట్రపతిని కొత్తగూడెం రైల్వేస్టేషన్ నుంచి భద్రాచలం తీసుకువెళ్ళడానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. కిన్నెరసాని నదిని దాటడానికి వీలులేని పరిస్థితివస్తే రాష్ట్రపతిని హెలికాప్టర్ మీద భద్రాచలం తీసుకువెళతారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ పరిషత్ చైర్మన్ శ్రీ జలగం కొండలరావు, జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎక్కినేని వరదయ్య, శాసనసభ్యులు శ్రీ జలగం వెంగళరావు తదితరులు భద్రాచలంలో హెలికాప్టర్ దిగడానికి అనువైన స్థలంతో సహా అన్నిఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

పత్రికా రచయితగా శ్రీ ప్రకాశంపంతులు

రాజమండ్రి సభలో శ్రీ క్రొవ్విడి లింగరాజు వివరణ

రాజమండ్రి, జూలై 3— ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గొప్ప జర్నలిస్ట్ అని, ప్రజలకు సందేశమివ్వడానికి పత్రిక ముఖ్యసాధనమని నమ్మినవాడని స్వాతంత్ర్యోద్యమంలో ఈ సాధనాన్ని ధైర్యదీక్షతో ప్రకాశం స్వీకరించారని, అధికార్ల నిరంకుశత్వాన్ని లెక్కచేయక ధైర్యంగా ఉన్నదున్నట్లు ప్రజలకు తమ పత్రిక ద్వారా విషయాలు తెలియజేసేవారని శ్రీ క్రొవ్విడి లింగరాజు మొన్న సాయంత్రం "ఆంధ్రకేసరి యువజన సమితి"వారు నిర్వహిస్తున్న ప్రకాశంగారిని గురించిన ఉపన్యాసాలను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

సభకు డాక్టర్. కొంకొండ శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీహరి పర్వోత్తమ స్వాగత వచనాలతో ప్రారంభమైన సభ శ్రీ మూర్తి వందన సమర్పణతో ముగిసినది. శ్రీ ఎన్. రామారావు ముఖ్యవక్తను పుష్పమాలాలంకృతుని జేశారు.

ఆరవ తేదీన ప్రధాని శాస్త్రి హైదరాబాద్ రాక

రాష్ట్రపతితో చర్చలకై

హైదరాబాద్, జూలై 2— రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకొనడానికి ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఆరవ తేదీ ఉదయం ప్రత్యేక విమానంలో ఇక్కడకు రానున్నట్లు నేడిక్కడ అధికారవర్గాలకు తెలియవచ్చింది.

శ్రీ శాస్త్రి విదేశయాత్రనుంచి తిరిగి వచ్చినతర్వాత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకొనడం ఇదే ప్రథమంకాగలదు.

ప్రస్తుతం దక్షిణాదిలో పర్యటిస్తున్న రాష్ట్రపతి జూలై 4 వ తేదీన హైదరాబాద్‌కు తిరిగి రావలసి వుంది.

కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికూడా ప్రధాని విమానంలోనే ఇక్కడకు రాగలరని అనుకొంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ చతుర్థ ప్రణాళిక ముసాయిదా

రాష్ట్ర ప్రభుత్వంలో అశోక మెహతా చర్చలు సమాప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 3— రాష్ట్ర చతుర్థ ప్రణాళిక ముసాయిదాపై ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా నేటి సాయంత్రం సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితోను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇతర ప్రతినిధులతోను తుది చర్చలు జరిపారు.

ఈ చర్చలలో ఆర్థిక మంత్రి, పబ్లిక్ వర్క్సు మంత్రి, ప్రభుత్వ కార్యదర్శి తదితర ఉద్యోగస్థులు పాల్గొన్నారు.

ఆ తర్వాత ముఖ్యమంత్రి పత్రికలవారితో మాట్లాడుతూ వ్యవసాయ, విద్యుచ్ఛక్తి తదితర పథకాల అమలుకు అవసరమైన యంత్ర సామగ్రి కొనుగోలుకు విదేశ ద్రవ్యమారకం విషయంలో ఎదుర్కొంటున్న చిక్కులను గురించి ఆ సమావేశంలో వివరించడం జరిగినదని తెలియజేశారు.

రాష్ట్రంలో నాలుగు రోజుల పర్యటన ముగించుకొని శ్రీ మెహతా నేటి రాత్రి బొంబాయి వెళ్లారు.

ఆయన విశాఖపట్నం, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను సందర్శించి నగరంలో పెక్కు సమావేశాలలో ప్రసంగించారు.

శ్రీ కోనసీమ సహకార మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్ల బోర్డు రద్దు

అమలాపురం, జూలై 3— సహకార సంఘాల ప్రాంతీయ జాయింట్ రిజిస్ట్రార్ మొన్నటినుంచి శ్రీ కోనసీమ కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్ల బోర్డును రద్దు చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. సహకార సంఘాల సబ్ రిజిస్ట్రార్ శ్రీ ఎన్. బాలకృష్ణ ఈ సొసైటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.



...ధ్ర బి. ఎస్‌సి. పరీక్షా ఫలితా...

(8 పేజీ తరువాయి)

ఎం. ఎస్‌సి. (ప్రీవియస్)

బ్రాంచి II కెమిస్ట్రీ

ఆర్గానిక్ : 505 12 16 17

...వైతాలు - 501 02 03 05 నుంచి 3 15 17 18 20 నుంచి 26 28

బ్రాంచి IV - జూఆలజీ

జర్మన్ : 543 45 నుంచి 52

ప్యాసైనవారు : 542 నుంచి 52

ఎం. ఏ. (ఆంత్రపాలజీ)

న్యూ రెగ్యులేషన్స్-ప్రీవియస్

ప్యాసైనవారు : 1264 65 66 71

ఓల్డు రెగ్యులేషన్స్

ఈ దిగువ నెంబరుతో హాజరయిన ఒకే అభ్యర్థి తప్పినారు : 1272

ఫైనల్

సెకండ్ క్లాస్ : 1453 నుంచి 57 59 60 66.

ఈ దిగువ నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు ప్రీవియస్ పరీక్ష ప్యాసైన తరువాతనే ప్రకటిస్తారు : 1458 62 63 64 65.

బి. ఎస్‌సి. (ఆనర్స్)-పార్టు II

బ్రాంచి II కెమిస్ట్రీ (మెయిన్)

సెకండ్ క్లాస్ : 402 03 13 17 19 21.

థర్డ్ క్లాస్ : 406 08 10 14 18 20.

బి. ఎస్‌సి. డిగ్రీకి అర్హులైన అభ్యర్థి : 412.

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తరువాత ప్రకటిస్తారు : 415

బ్రాంచి IV- జూఆలజీ

ఫస్టుక్లాసు : 439 43 49.

సెకండ్ క్లాస్ : 442 44 నుంచి 48 50 53

థర్డుక్లాస్ : 441 మాత్రమే.

బ్రాంచి V- జియాలజీ

ఫస్టుక్లాసు : 456 59 60 61 72 76.

సెకండ్ క్లాసు 455 63 65 66 68 69 70 71 73 74 75.

థర్డుక్లాసు 457 77.

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు. 458.

ఎం. ఏ. (ఫైనల్)

బ్రాంచి IV - ఎకనమిక్స్

ఫస్టుక్లాస్ : 1372 80 83 85 86 91

సెకండు క్లాస్ : 1384 65 66 68 69 70 71 75 74 76 77 78 79 81 82 84 87 88 89 92 94 95 96 97 98.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

తిరుపతి, జూలై 3— 1965 ఏప్రిల్-జూన్ మాసాలలో జరిగిన కింది పరీక్షలలో దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనా రని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

మెట్రిక్యులేషన్

ఏ గ్రేడ్: 75 మాత్రమే.

బి గ్రేడ్: 17 18 21 26 44 55-ఏ 56 59 85 90 130 48 50 56 62 92 240 43.

సి గ్రేడ్ : 1 9 24 28 34 41 43 47 49 53 69 66 80 87 88 100 20 34 200 01 05 08 53.

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు : 108-ఏ.

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని నిలిపివేశారు : 37.

ప్రాచ్యభాషా పరీక్షలు

విద్వాన్ (సంస్కృతం-తెలుగు) ప్రిలిమినరీ :

థర్డుక్లాస్ : 16 17 18 19 20 21 22 56 57 58 59 60 61 62 64 65 66 67 68

విద్వాన్ (తెలుగు-సంస్కృతం) ప్రిలిమినరీ

సెకండ్ క్లాస్ : 35 మాత్రమే.

థర్డుక్లాస్ : 27 29 30 32 34 39 44 75 76 77 78 79 81 82 84 85 86 88 89 93 94 95 96 97 99 100 03 08 09 10 11 13 18 19 22 29 31 32 34 39 41 43 44 46 47 48 51 53 57 58.

విద్వాన్ (సంస్కృతం-తెలుగు) ఫైనల్

ఫస్టుక్లాసు : 165 మాత్రమే.

సెకండ్ క్లాస్ : 167 మాత్రమే.

థర్డుక్లాస్ : 46 47 166.

విద్వాన్ (తెలుగు-సంస్కృతం) ఫైనల్

సెకండ్ క్లాస్ : 51 173 78 80

థర్డ్ క్లాస్ : 50 52 53 170 71 72 74 75 76 77 79 81 82 83 84 88 89 92 93.

విద్వాన్ (హిందీ-సంస్కృతం) ఫైనల్

సెకండ్ క్లాస్ : 196 మాత్రమే.

ఫస్ట్ ఎం. బి. బి. ఎస్.

పార్ట్ III (న్యూ రెగ్యులేషన్స్)

పార్టు II (ఓల్డు రెగ్యులేషన్స్)

సెకండ్ క్లాస్ : 86 87 97 98 99 100 01 02 05 10 14 16 18 19 20 21 22 26 27 28 33 34 36 38 39 41 42 43 45 46 49 50 53 54 55 56 86 87 88 90 91 92 95 96 98ఏ 99 200 04 05 10 12 13

అనాటమీ : 90 109 11 27-ఏ 29 30 57 59 60 61 62 63 64 65 67 97 203 06 14 15 16 17 18 19 20 21 22

ఫిజియాలజీ : 123 24 31 40 45-ఏ 47 52 68 69 70 71 72 72-ఏ 73 74 75 76 77 78 79 81 82 83 84 93 201 08 23 24 25 27 28 29 30

ఎం. ఏ.

బ్రాంచి I : ఫిలాసఫీ-పార్ట్ I ప్రీవియస్: 1 మాత్రమే

బ్రాంచి V (బి) సంస్కృతం : పార్టు I ప్రీవియస్ : 76 మాత్రమే

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు : 77

బ్రాంచి V (సి) తెలుగు పార్ట్ I - ప్రీవియస్ : 79 80 81 82 83 86 90

బ్రాంచి V (సి) తెలుగు పార్టు II-ఫైనల్ :

ఫస్టుక్లాస్ : 166 67 68

సెకండ్ క్లాస్ : 164 65 69 70

బ్రాంచి V (డి) హిందీ-పార్టు II - ఫైనల్ :

ఫస్టుక్లాసు : 175 179

సెకండ్ క్లాస్ : 171 72 73 74 76 77 78 80 81 82 83 84 86

ప్యాసైనవారు (క్లాసు లేకుండా) 187 మాత్రమే

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తరువాత ప్రకటిస్తారు : 185

75 నెంబరుతో మెట్రిక్యులేషన్ పరీక్షకు హాజరైన అభ్యర్థి శ్రీ ఎన్. వెంకటరావు జాతీయ విద్యార్థి వేతనాల పథకం కింద అవార్డు ఇవ్వడానికి ఎన్నుకొనబడ్డారు.

పశ్చిమ గోదావరి జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ : నెం. W. G. 212, ఏలూరు.

ఈ క్రింది ప్రమాణములోగల ఇనుము మరియు ఉక్కు సామగ్రి రెడీ స్టాకులమండి అమ్మకమునకు వెంటనే లభించును.

బండిపట్టాలు (1) 2" × 5/8 × 18'
(2) 2" × 5/8 × 16'

ఎం. ఎస్. స్క్వేర్స్ 2" × 2" × 18'

అక్టొగార్స్ 11/8 × 28'; 16', 12'

తంతి : FEDERATION
ఫోన్ : 138

ఎల్. సత్యనారాయణ బి ఏ., డిప్యూటీ రిజిస్ట్రార్/బిజినెస్ మేనేజర్.

NVKR

గుంటూరులో ఆర్ట్‌గ్యాలరీ

ఏర్పరచతగునని కలెక్టర్ సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, జూలై 3—గత నెల 30 వ తేదీ ఉదయం స్థానిక ఏకా దండయ్య పంతులు హాల్‌లో ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమి ఆధ్వర్యాన చిత్రకళా ప్రదర్శనం ప్రారంభమైనది. జిల్లా కలెక్టర్ శ్రీవి. శ్రీనివాసాచారి ప్రారంభోత్సవం చేస్తూ గుంటూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ లలితకళా అకాడమి శాఖ ఏర్పాటు చేయవలెననీ, రాజమండ్రిలోవలె ఆర్టుగ్యాలరీని నిర్మించవలెననీ సూచించారు. సభకు శ్రీ అమంచర్ల గోపాలరావు అధ్యక్షత వహిస్తూ ఆధునిక చిత్రకళను గురించి విపులంగా మాట్లాడారు. తొలుత లలిత కళా అకాడమీ తరపున శ్రీ మధుసూదనరావు పత్రికలను అహ్వానిస్తూ నివేదిక చదివారు.

మైసూరులో బస్సుల జాతీయకరణ

చతుర్థ ప్రణాళికలో పూర్తి కాగలదని బళ్ళారిలో మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బళ్ళారి, జూలై 3—మైసూరురాష్ట్ర రవాణాశాఖమంత్రి శ్రీదేవరాజ్‌అరస్ మొన్నరాష్ట్ర రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బళ్ళారి డివిజనల్ ఆఫీసులకు ప్రారంభోత్సవం గావిస్తూ బళ్ళారి జిల్లాలో 99 మార్గాలను జాతీయం చేయడం జరిగినదని, ఆ మార్గాల నుంచి 120 బస్సులు ప్రయాణం చేస్తాయని చెప్పారు.

చతుర్థ ప్రణాళికాకాలానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను బస్సు మార్గాలను జాతీయం చేయడం జరుగుతుందని, బళ్ళారి హాస్పేట పట్టణాలలో సిటీబస్సులనుకూడా జాతీయం చేసే ఆలోచన కలదని వెల్లడించారు.

లోకసభ సభ్యులు శ్రీ టి. సుబ్రహ్మణ్యం, శ్రీ నాగన్‌గౌడ్, శాసన సభ్యులు అల్లం కరిబసప్ప, మునిసిపల్ చైర్మన్ శ్రీ జి. సీతారాము రెడ్డి ఇతర అధికార, అనధికార ప్రముఖులు పెక్కురు ఉత్సవానికి హాజరయ్యారు.

ఆయిల్‌మిల్ మేనే... నెలల శిక్ష

ఒంగోలులో కల్తీనేరానికి జరిమానా విధింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, జూలై 2— ఇక్కడి ఒక అయిల్‌మిల్ మేనేజర్ మునగా చెన్నయ్యకు ఆహార కల్తీనిరోధక చట్టం కింద [illegible] నేరం చేసినందుకు అడిషనల్ ముస్సఫ్ మేజిస్ట్రేట్ శ్రీ భీమశంకరం మూడు మాసాల కఠినశిక్ష, రెండు వేల రూపాయల జరిమానా విధించారు. భాగస్తులైన వి.గేనల ఆదినారాయణ, శీకొల్లి నరసింహస్వామికి 300 అయిదు వందల జరిమానా విధిస్తూ మొన్న తీర్పు చెప్పారు.

నేరస్తులకు చెందిన ఎనిమిది పీపాల వేరుశనగ నూనెనుంచి ఒక శాంపిల్, ఆరు పీపాల నుంచి ఒక శాంపిల్ పంపగా నిపుణుని విశ్లేషణ ఒకదానిలో 460, మరొకదానిలో 100% అదనపు కొవ్వు వున్నట్లు పేర్కొన్నది. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. రాధాకృష్ణమూర్తి ఈ కే[illegible]

చెన్నయ్య [illegible] పిండిలో జబాపిసిడి కలిపిన నేరానికి [illegible] వందల రూపాయల జరిమానా విధించారు.

భూసార రక్షణ పథకాలు

—వ్యవసాయశాఖాధికారి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 3—

భూసార రక్షణ విషయమై వచ్చే అయిదు సంవత్సరాలలో విస్తరణ, శిక్షణ చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు వ్యవసాయ శాఖ అధికారి చెప్పారు.

భూసార రక్షణ విషయమై చేయవలసి వున్న దానితో పోల్చిచూస్తే మొదటి రెండు ప్రణాళికలలోను మూడవప్రణాళికలో మొదటి రెండు సంవత్సరాలలోను చేసింది చాలా తక్కువనే వాస్తవాన్ని ప్రణాళికా శాఖ, వ్యవసాయ శాఖ గుర్తించాయి. రు. 3 కోట్ల 67 లక్షల ఖర్చుతో అయిదు లక్షల ఎకరాలలో భూసారాన్ని రక్షించడానికి, 2,300 మందికి శిక్షణ ఇవ్వడానికి కార్యక్రమాన్ని రూపొందించారు

భూసారరక్షణ విషయమై లక్ష్యసాధనలో రైతుల అజ్ఞానం పెద్ద అవరోధంగా వున్నదన్నారు.

భూసార రక్షణ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సహాయం చేస్తున్నది. రైతులకు 25 శాతం సబ్సిడీ ఇస్తున్నది.

భూసార రక్షణ కార్యక్రమాన్ని [illegible] రైతులందరికి 25 శాతం సబ్సిడి ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు వేరుగా వున్న చట్టాలను కలిపి ఒక సమగ్ర శాసనాన్ని రూపొందించవలసిన అవసరమున్నది. భూసార రక్షణ కార్యక్రమాన్ని అమలు జరపడానికి అవసరమైన నిబంధనలను ఈ శాసనంలో పొందుపరచడం జరగవచ్చు

శ్రీ రఘురామయ్య

బాగా కోలుకున్నట్టు వార్త

న్యూఢిల్లీ, జూలై 3 — గత 20 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇప్పుడు కోలుకుంటున్నారు. ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఆయనను నిన్న సందర్శించారు [illegible] పార్లమెంట్ సభ్యులు ఆయనను సందర్శించారు.

జులైలో కర్నూలు జిల్లా 750 టన్నుల బియ్యం

పశ్చిమ గోదావరి జిల్లా నుంచి కేటాయింపు

("ఆంధ్ర జ్యోతి" విలేకరి)

కర్నూలు, జూలై 3 — కర్నూలు జిల్లాకు పశ్చిమ గోదావరి జిల్లానుంచి 750 టన్నుల బియ్యం ఈ మాసానికి ప్రభుత్వం కేటాయించినదని, సహకార సంఘాల ద్వారా బియ్యం సరఫరా అవుతుందని జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో తెలియజేశారు.

కర్నూలు జిల్లాలోని గ్రామోద్యోగులు రాజీనామాలు రెవిన్యూ మంత్రికి పంపినట్లు రాజీనామాలు చేసినవారిలో గ్రామాధికారులు 489 మంది కరణాలు 507 మంది గ్రామ తలారులు 1558 మంది వున్నారని, అయితే 37 మంది గ్రామాధికారులు; 45 మంది కరణాలు; 13 మంది గ్రామ తలారులు తమ రాజీనామాలను ఉపసంహరించుకొన్నారని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

శ్రీశైలం ఇరిగేషన్ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ [illegible] తెలియజేశారు. జిల్లా [illegible] లో పడుతున్నాయని ఆయన తన [illegible] వెల్లడించారు.

ధరవరలు

విజయవాడ జూలై 3—

బులియన్ మార్కెట్

వెండి 1 కి॥ గ్రా	293.00
,, 10 గ్రా॥	3.00

బియ్యం ధరలు

నాజర్లు (కిచిడి) 100 కి॥ గ్రా॥	74.08
అక్కుళ్లు	63.00

అపరాలు

కందులు 100 కి॥ గ్రా॥	69.00
మినుములు	62.00
పెసలు	81.00
శనగలు	108.69
వేరుశనగకాయ	83.76
వేరుశనగ పప్పు	122.25
వేరుశనగ నూనె	243.90

ధాన్యం ధరలు

అక్కుళ్లు 75 కి॥ గ్రా॥	29.25
నంబర్లు (కిచిడి)	34.50

[illegible] జిల్లా [illegible] వేదూరి [illegible] గోవర్ధనం అధ్యక్షతన [illegible] వివాసాచారి ప్రారంభోత్సవం జరుపుతారు.